RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



14 ఫిబ్రవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:218

# గచ్చిబౌలిలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్ భవనాన్ని ప్రారంభించిన రేవంత్ రెడ్డి

## భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి






**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ గచ్చిబౌలిలో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన కొత్త క్యాంపస్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో నిర్మించిన ఈ భవనంలో 2,500 మంది ఉద్యోగులు పనిచేయడానికి వీలుంది.

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి ముఖ్యమంత్రి కొత్త భవనం ప్రారంభించగా, ఇదే సందర్భంగా మైక్రోసాఫ్ట్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏఐ సిటీలో మైక్రోసాఫ్ట్ సరికొత్త ఏఐ సెంటర్ ను ఏర్పాటు చేస్తుంది. అలాగే, ఏఐ రంగంలో కొత్తగా రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్టు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది.

హైదరాబాద్ ఏవన్ సీటీ లో ఏఐ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో శిక్షణను అందించేందుకు మూడు కొత్త కార్యక్రమాలను మైక్రోసాఫ్ట్ చేపడుతుంది.

అడ్వాంటేజ్ తెలంగాణ కార్యక్రమం కింద రాష్ట్రంలోని 500 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ కోర్సును పరిచయం చేసేందుకు మైక్రోసాఫ్ట్ ఏఐ ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తుంది. దీని ద్వారా దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు శిక్షణనిస్తుంది.

ఏఐ - ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను మెరుగుపరిచే శిక్షణనిస్తుంది.

ఏఐ - సీఓఈ ని ఏర్పాటు చేసి ఏఐ -గవర్న్ ఇనిషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఏఐ , సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన రంగాలలో శిక్షణ ఇస్తుంది.

అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ ఏ1 డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది.

భవిష్యత్తు అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వైపు పయనిస్తున్న సందర్భంలో హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కొత్త ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేయడం అందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. ఈ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించడమే కాకుండా మరింత సాధికారత కల్పిస్తుందని చెప్పారు.

మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల గత జనవరిలో హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి జరిపిన చర్చల ఫలితంగా తాజా ఎంఓయూ కుదిరింది. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీ మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి, ఏఐ ద్వారా సేవలను విస్తృతం చేయడంలో మైక్రోసాఫ్ట్ పనిచేస్తుంది.

"మైక్రోసాఫ్ట్‌కు నాయకత్వానికి అభినందనలు. హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌కు మధ్య విడదీయలేని సుదీర్ఘ అనుబంధం ఉంది. హైదరాబాద్‌లో కొత్త ఫెసిలిటీని ప్రారంభించడం మనందరికీ గర్వకారణం. హైదరాబాద్‌తో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది.

హైదరాబాద్ నేడు ప్రపంచంలోనే టెక్నాలజీ పవర్ హౌస్‌గా, సరికొత్త ఆవిష్కరణలకు, ప్రపంచ ప్రతిభను ఆకర్షించే నగరంగా మారింది. మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యంతో భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుంది. తెలంగాణపై నమ్మకం ఉంచిన మైక్రోసాఫ్ట్ నాయకత్వానికి ధన్యవాదాలు. మైక్రోసాఫ్ట్ నిబద్ధత తెలంగాణ రైజింగ్ విజన్‌కు తోడవుతుంది" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తో పాటు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ , మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ కుమార్ ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## వంశీ అరెస్ట్... హైడ్రామా

విజయవాడ, ఫిబ్రవరి 13 మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్ లో అరెస్టు చేసి.. విజయవాడకు తరలించారు. అయితే ఆయనను కోర్టులో ప్రవేశ పెడితే స్టేషన్ బెయిల్ వస్తుందేమో అని కొంత మంది టీడీపీ కార్యకరలే సోషల్ మీడియాలో సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే గతంలో పలువురు వైసీపీ నేతల్ని సీరియస్ కేసుల్లో అరెస్టు చేసినా స్టేషన్ బెయిల్ వచ్చేలా చేశారు. చంద్రగిరి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై హత్యాయత్నం కేసు ఉన్నా సరే ఆయనను బెంగళూరు ఎయిర్ పోర్టు నుంచి తీసుకు వచ్చి మరీ తిరుపతి కోర్టులో హాజరు పరిచి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేశారు.అందుకే ఇప్పుడు వల్లభనేని వంశీకీ స్టేషన్ బెయిల్ వస్తుందన్న సందేహం ఎక్కువ మందిలో ఉంది. కానీ పోలీసులు నమోదు చేసిన కేసులు తీవ్రమైనవే. వంశీపై ఃఔూ సెక్షన్ 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు కూడా పెట్టారు. ఈ కేసులను న్యాయమూర్తి పరిగణనలోకి తీసుకుంటే ఆయనకు స్టేషన్ బెయిల్ రాదు. జైలుకు వెళ్లాల్సి ఉంటుంది.

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గన్నవరం టీడీపీ కార్యాలయంపై మూకదాడి జరిగింది. ఆ దాడిలో పలువురుకు గాయాలయ్యాయి. టీడీపీ ఆఫీసును తగులబెట్టారు. ఈ దాడిపై పార్టీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే తనను సాక్షిగా పిలిచి ఫిర్యాదుగా పోలీసులు మార్చారని ఆయన రివర్స్ అయ్యారు. ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో ఆయన హాజరై ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు.ఆ సమయంలో కోర్టు ఆవరణలో వంశీ కూడా కారులో ఉన్నారన్న ప్రచారం జరిగింది. కోర్టులో అఫివిడవిట్ సమర్పించిన అనంతరం కోర్టు నుంచి నేరుగా వెళ్లి వంశీని సత్యవర్ధన్ కలిశారు. ఆ తర్వాత సత్యవర్ధన్ ను వంశీ విశాఖకు పంపించారని పోలీసులు చెబుతున్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి, బెదిరించారని ఆయన బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విత్ డ్రా చేసుకోవాలని తనను కిడ్నాప్ చేసి బెదిరించారని ఆయన ఎక్కడ ఉన్నారో కనిపెట్టిన పోలీసులకు సత్యవర్ధన్ తెలిపారు.

మరో వైపు వల్లభనేని వంశీ అరెస్ట్ కారణంగా కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు కీలక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ తోపాటు పోలీస్ యాక్ట్ ? 30 అమలులో ఉన్న నేపథ్యంలో నిరసనలు, ర్యాలీలు పూర్తిగా నిషేధం అన్నారు. పోలీసుల నిషేదాజ్ఞలను అతిక్రమించి వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



# కులగణన లో తెలంగాణ రోల్ మోడల్ గా దేశ మొత్తం ప్రభావితం చేస్తాం

### కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,ఇతర ముఖ్య నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** దేశంలోనే అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకత్వం వహించే విధంగా రోల్ మోడల్ గా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉఉఉద్యోగి ని పంపి ఒక కోటి 15 లక్షల కుటుంబాలకు కోటి 12 లక్షల కుటుంబాల్లో సమాచారం స్వచ్ఛందంగా ఇచ్చారు

150 కుటుంబాలకు ఒక గ్రూపింగ్ గా చేయడం జరిగింది

పదిమంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడిని పెట్టి మండల స్థాయి రాష్ట్రస్థాయి లో ఈ ప్రక్రియ కొనసాగింది

చాలా పకడ్బందీగా ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అటు సిఎస్ ఇతర ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తూ ఈ ప్రక్రియనంత సజావుగా, ట్రాన్స్పరెంట్ గా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది

దాదాపు 3.1 శాతం లో కొంత మంది తమ సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్త చేయడం జరిగింది

వారి కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

ఫిబ్రవరి 16 నుండి 28వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంకా సమాచారం ఇవ్వని 3.1 శాతం ప్రజలు దీనిని ఉపయోగించుకోవాలి

కొంతమంది బిఆర్ఎస్ నేతలు రీ సర్వే జరుగుతుంది అంటున్నారు

ఇది రీ సర్వే కాదు ఎవరైతే సర్వేలో మిస్సయ్యారు సర్వేలో సమాచారం ఇవ్వలేఢో వారు సమాచారం ఇవ్వడానికి మరొక అవకాశం ఇవ్వడం జరిగింది

మార్చ్ మొదటి వారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి... క్యాబినెట్ సమావేశం తర్వాత ప్రత్యేక శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది

42 శాతం స్థానిక సంస్థల్లో, విద్యా, ఉపాధి అవకాశాల్లో బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని సంకల్పంతో చట్టబద్ధత తెచ్చే కార్యాచరణ తీసుకున్నాం..

దీనికి అందరూ సహకరించాలి

ఏదైనా కార్యక్రమంలో పాల్గొంటే మాట్లాడడానికి హక్కు ఉంటుంది

బిఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం ఎవరు కూడా ఈ సర్వేలో పాల్గొనకుండా దానిని విమర్శలకు పరిమితం చేస్తున్నారు..

వారి మానసిక స్థితి బలహీన వర్గాలను ఏ విధంగా అణిచివేయాలని స్పష్టంగా కనిపిస్తుంది

మీకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పుడు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోండి

ప్రజలందరికీ మీ పార్టీ తరపున విజ్ఞప్తి చేయండి

ఎక్కడెక్కడ మిస్సయ్యారో ప్రజలందరికీ మీ పార్టీ తరపున సర్వేలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయండి

గత సర్వేలో మిస్ అయిన వారు మీ సమాచారాన్ని ఇవ్వండి

తెలంగాణ జనాభా లెక్కల్లో పౌర సభ్యుల్లో సభ్యులుగా ఉండి అవకాశాన్ని కోల్పోకుండా ఉండండి

బీజేపీ ఇది వ్యాపారస్తుల పార్టీ

వారికి కుల గణన జరగడం ఇష్టం లేదు

వారికి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు

వారికి జనాభా కి అనుగుణంగా ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేదు

అందుకే వాళ్ళు వాళ్ళ ప్రభుత్వం పక్షాన సుప్రీంకోర్టులో అపిడవిట్ దాఖలు చేశారు

మేము దానికి వ్యతిరేకం ఇది అసాధ్యమని

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రక్రియ దేశవ్యాప్తంగా ప్రకంపనలు కలిగించి మా నాయకుడు రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో బడ్జెట్ సమావేశంలో దీనిని ఆమోదింప చేసుకొని కాంగ్రెస్ కు ఉన్న 100 మంది పార్లమెంట్ సభ్యులతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ప్రధానమంత్రి కేంద్ర మంత్రులతో

మిగతా 2లో

ప్రజాబలం

14 ఫిబ్రవరి 2025 శుక్రవారం

# ఆప్ భవిష్యత్ కార్యాచరణ భేటీ!

ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం కూలిపోవడంతో ఆ పార్టీ అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం పంజాబ్‌లో ప్రభుత్వ మనుగడపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓటమినుండి కోలుకోకముందే హడావుడిగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీలో పంజాబ్ పార్టీ ఎంఎల్ఎల సమావేశం ఏర్పాటు చేయడం గమనిస్తే ఆయనలో కంగారు కనిపిస్తుంది. ఈ సందర్భంగా పలు ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి. బిజెపి సైతం తమ తర్వాతి లక్ష్యం పశ్చిమ బెంగాల్, పంజాబ్ అని చెప్పడం గమనార్హం. పశ్చిమ బెంగాల్‌లో అయితే వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు జరగవలసి ఉండడంతో ఆ రాష్ట్రంపై దృష్టి సారించడాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ మరో రెండేళ్ల పదవీకాలం ఉన్న పంజాబ్ ప్రభుత్వంపై దృష్టి సారించడం అంటే ప్రభుత్వాన్ని అస్థిరం కావించే ప్రయత్నం చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ సందర్భంగా పంజాబ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు ప్రతాప్ సింగ్ బజ్వా చేస్తున్న ప్రకటనలు గందరగోళం కలిగిస్తున్నాయి. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బిజెపికి తదుపరి 'ఏక్‌నాథ్ షిండే' అని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రి ద్వారానే ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తారా? అనే అనుమానం కలుగుతుంది. మరోవంక, ఆయనే 30 మంది ఆప్ ఎంఎల్ఎలు కాంగ్రెస్ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నారని అంటూ కలకలం రేపారు. అయితే, ఆయన ప్రకటనలను మాన్ ఖండించారు అనుకోండి. ఇట్లా ఉండగా, మాన్‌ను ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించేందుకు స్వయంగా కేజ్రీవాల్ నిర్ణయించుకున్నారని అంటూ ఢిల్లీలో ఎంఎల్ఎ గా ఎన్నికైన బిజెపి నేత మంజీందర్ సింగ్ సిర్సా ఆరోపణలు చేశారు. తానే పంజాబ్ ముఖ్యమంత్రి కావాలని కేజ్రీవాల్ చూస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఏదేమైనా ఢిల్లీ ప్రభుత్వం కోల్పోవడంతో కేజ్రీవాల్ ఇక ఎక్కువగా పంజాబ్ ప్రభుత్వంపై దృష్టి సారిస్తారన్నది మాత్రం యదార్థం.

దానితో అక్కడి ప్రభుత్వం ఆయన కనుసన్నలలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఆప్ రాజకీయ కార్యకలాపాలకు అవసరమైన వనరులను సమకూర్చాల్సిన బాధ్యత కూడా మొత్తంగా పంజాబ్ ఆప్‌పై పడుతుంది. పైగా, పుష్కర కాలంగా ఆప్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన 'ఢిల్లీ మోడల్' తాజా ఎన్నికల్లో విఫలమైంది. ఆ పేరుతో ఓట్లు రాబట్టడం ఇంకేమాత్రం సాధ్యం కాదని వెల్లడైంది. పంజాబ్‌లో సైతం 'ఢిల్లీ మోడల్' పేరుతో అధికారంలోకి వచ్చారు. అందుకనే పంజాబ్‌లో తమ ఎత్తుగడలను మార్చుకొనని పక్షంలో 2027లో జరిగే ఎన్నికలలో నెగ్గుకు రావడం సాధ్యం కాదు. దానితో ప్రభుత్వ ప్రాధాన్యతలను పూర్తిగా మార్చుకోవలసి ఉంది. అయితే మహారాష్ట్రలో మాదిరిగా మరో ఏక్‌నాథ్ షిండే ద్వారా పంజాబ్ లో ప్రభుత్వం ఏర్పాటు చేయడం బిజెపికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే ఇక్కడ బిజెపికి ఇద్దరు మాత్రమే ఎంఎల్ఎలు ఉన్నారు. ఒక్క ఎంపి కూడా లేరు. మహారాష్ట్రలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేక పోయినా వరుసగా మూడు ఎన్నికలలో అతిపెద్ద పార్టీగా ఏర్పడింది. దానితో అక్కడ రాజకీయంగా ఆధిపత్యంలో ఉండగలిగింది. పైగా, ఆప్ తర్వాత అన్ని వర్గాలలో చెప్పుకోదగిన బలం ఉన్న పార్టీ కాంగ్రెస్ అయినప్పటికీ ఆ పార్టీలో వర్గాలకు అంతులేదు. ఒక నాయకుడంటే మరో నాయకుడికి పడదు. కొత్తగా ఆప్ నాయకులను చేర్చుకొంటే మరో కుంపటి ఏర్పాటు చేసుకున్నట్లు కాగలదు. అయితే, అరుణాచల్‌ప్రదేశ్ మోడల్‌లో పంజాబ్ ప్రభుత్వంపై బిజెపి కన్నేసే అవకాశం లేకపోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. 2014 అరుణాచల్‌ప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించింది. రెండేళ్ల తర్వాత సిఎం నబమ్ తుకి తప్ప మిగతా కాంగ్రెస్ ఎంఎల్ఎలందరూ పార్టీ నుంచి విడిపోయి పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్‌లో చేరారు. ఈ ఎంఎల్ఎలలో ఎక్కువ మంది కొన్ని నెలల తర్వాత బిజెపిలో విలీనం అయ్యారు. ఆ విధంగా బిజెపి ప్రభుత్వం ఏర్పడింది. కెప్టెన్ అమరీందర్ సింగ్ పంజాబ్ లోక్ కాంగ్రెస్ పార్టీతో బిజెపి ఇప్పటికే విలీనమై అటువంటి ఓ ప్రయత్నం చేసింది. అయినా ప్రయోజనం లేకపోయింది. 2022లో పంజాబ్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆప్ ఇప్పటివరకు చీలికల నుండి సురక్షితంగా ఉంది. వ్యక్తిగత ఎంఎల్ఎలు కూడా పెద్దగా ఫిరాయింపులకు పాల్పడిన దాఖలాలు లేవు. ఢిల్లీలో కూడా, 2025 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొంతమంది నాయకులు బిజెపిలో చేరడం తప్ప, ఆప్ పెద్దగా చీలికలకు గురికాలేదు. 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో తిరిగి అధికారంలోకి వచ్చిన బిజెపి ఇప్పుడు ఆప్‌ను బలహీనపరచగలననే ధీమాతో ఉన్నట్లు కనిపిస్తున్నది. మరిన్ని అవినీతి కేసులతో ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేసేందుకు సిద్ధమవుతున్నాయి. అదే విధంగా పంజాబ్‌లో ఆప్‌లో చీలికలు తీసుకువచ్చే ప్రయత్నం చేయవచ్చనే ఊహాగానాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అందుకే మన్ ఏక్‌నాథ్ షిండేగా మారవచ్చని బజ్వా ఆరోపించారు.

బిజెపి కూడా పంజాబ్‌లో తాను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేకపోతున్నానని గ్రహించింది. సుదీర్ఘకాలం అకాలీదళ్‌తో పొత్తు ఏర్పర్చుకున్నప్పటికీ పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లను మించి గ్రామీణ ప్రాంతాలలోకి చొచ్చుకువెళ్లలేకపోయింది. కాబట్టి రాష్ట్రంలో బలం పెంచుకునేందుకు ఇప్పుడు బిజెపికి ఏకైక మార్గం రాష్ట్రంలోని ఇతర 3 పార్టీలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ (ఆప్, కాంగ్రెస్, ఎస్ఎడి) పార్టీలలో చీలికలు తీసుకు రావడమే. అయితే, 2020- 21 రైతుల నిరసన సమయంలో మాదిరిగా ఇప్పుడు పంజాబ్‌లో బిజెపి పట్ల ప్రతికూలత అంత తీవ్రంగా ఉండకపోవచ్చు గాని, చెప్పుకోదగినంతగా ఉంది. ముఖ్యంగా గ్రామీణ సిక్కు జనాభాలో ప్రతికూలత ఎక్కువగా ఉంది. అందువల్ల, ఎవరైనా బిజెపితో చేతులు కలపడానికి ఆప్ లేదా కాంగ్రెస్ లేదా ఎస్ఎడిలను విభజించినట్లయితే, కనీసం గ్రామీణ ఓటర్లలో రాజకీయంగా నష్టం వాటిల్లుతుంది. ఉదాహరణకు, పంజాబ్‌లో లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన అభ్యర్థి రవ్‌నీత్ బిట్టు లూథియానాలోని గ్రామీణ ప్రాంతాలలో దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సిక్కు ఓటర్లలో బిజెపి పట్ల నెలకొన్న ప్రతికూలత సైతం పంజాబ్‌లో ఆ పార్టీ విస్తరణకు అడ్డంకిగా నెలకొంది.

ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి సిక్కు అభ్యర్థులు చాలా మంది గెలిచారు. రాజౌరి గార్డెన్ నుండి మంజిందర్ సింగ్ సిర్సా, గాంధీనగర్ నుండి అరవిందర్ సింగ్ లవ్లీ, జంగ్పురా నుండి తర్విందర్ మార్వా వంటి వారు గెలుపొందగారు. ఆప్ సిక్కు అభ్యర్థులలో తిలక్ నగర్ నుండి జ్నల్ సింగ్, చాందిని చౌక్ నుండి పునర్దీప్ సింగ్ సాహ్నీ గెలుపొందారు. ఆప్ నుండి సురీందర్ పాల్ సింగ్ బిట్టూ, జితేందర్ సింగ్ షుంటి వరుసగా తిమార్పూర్, షాదరాలో బిజెపి చేతిలో తృటిలో ఓడిపోయారు. అయితే, సిక్కులలో బిజెపి ఇప్పటికీ గణనీయమైన తేడాతో వెనుకబడి ఉండవచ్చని సర్వేలు సూచిస్తున్నాయి. యాక్సిస్ మైఇండియా ఎగ్జిట్ పోల్ ప్రకారం 69 శాతం సిక్కులు ఆప్‌కు ఓటు వేయగా, 24 శాతం మంది బిజెపికి ఓటు వేశారు. సివోటర్ సర్వే ప్రకారం 49 శాతం సిక్కులు ఆప్‌కు ఓటు వేయగా, బిజెపికి 34 శాతం మంది ఓటు వేశారు. సిర్సా, లవ్లీ, మార్వా వంటి బలమైన సిక్కు అభ్యర్థులు ఉన్న ప్రదేశాలలో ఆ వర్గం బిజెపికి మద్దతు ఇచ్చి ఉండవచ్చు, అయితే ఇతర చాలా స్థానాల్లో ఆప్ మొదటి ప్రాధాన్యతను పొందింది. ఢిల్లీ సిక్కులు పంజాబ్‌లోని వారి కంటే భిన్నమైన ఓటింగ్ సరళిని కలిగి ఉన్నప్పటికీ, జాతీయ రాజధానిలో సిక్కులలో ఆప్ ఇప్పటికీ నంబర్ వన్ ఎంపికగా ఉందన్నది వాస్తవం. రెండు సర్వేల ప్రకారం కాంగ్రెస్‌కు మద్దతు 5 శాతం కంటే తక్కువకు తగ్గింది. ఈ వాస్తవాలు పంజాబ్ లో ఆప్‌కు బలమైన ప్రాతిపదిక ఏర్పాటుకు దారితీస్తుంది.

మరోవంక, అకాలీదళ్ తీవ్రమైన నాయకత్వ సంక్షోభంలో మునిగిపోవడం సైతం ఆ పార్టీకి కలిసి వస్తుంది. మరోవంక, కేజ్రీవాల్, ముఖ్యమంత్రి మాన్‌ల మధ్య ఎన్నడూ ఎటువంటి విభేదాలు తలెత్తిన సందర్భాలు లేవు. కేజ్రీవాల్‌కు నమ్మినబంటుగా వ్యవహరిస్తున్నారు. పైగా, ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వం లేకపోవడంతో మొత్తం ఆప్ పంజాబ్ ప్రభుత్వంపై ఆధారపడాల్సి ఉంటుంది. దానితో ఆప్‌లో మాన్ ప్రాధాన్యత మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇటువంటి సమయంలో ఆ ప్రభుత్వాన్ని అస్థిర పరచేందుకు ఆప్ నుండి ప్రయత్నాలు జరిగే అవకాశాలు తక్కువ.

# కులగణన లో తెలంగాణ రోల్ మోడల్ గా దేశ మొత్తం ప్రభావితం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

సహా అన్ని రాజకీయ పార్టీలను కలిసి తమిళనాడులో మాదిరి 69 శాతం రిజర్వేషన్లు ఎలా ఉపయోగిస్తున్నారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రిజర్వేషన్ల పెంపు బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది

రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా శాసనసభలో సభ అభిప్రాయంతో పాటు తీర్మానాన్ని ప్రవేశపెడతాం

స్థానిక సంస్థలు ఎన్నికలు వాయిదా పడడం వల్ల కేంద్రం నుండి నిధులు రావో ఆ నిధులను కూడా తెలంగాణ ప్రభుత్వం భరించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు కలగాకుండా చూడాలని ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది

స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కేంద్రం నుండి వచ్చే నిధులు తెచ్చుకోవాలని తపన

మరోవైపు కులగనన జరిగిన తర్వాత బీసీ సంఘాల నాయకులను ప్రభుత్వం తరఫున పిలిచి చర్చించాం

వాళ్ళ అభిప్రాయాలు తీసుకున్నాం..

వారు స్పష్టంగా వారి అభిప్రాయాలు చెప్పారు

కుల సర్వేలో మిస్సయిన వారికి అవకాశం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు

కుల సంఘాలు బీసీ సంఘాలు మేధావులు రిటైర్డ్ ఐఏఎస్ ప్రొఫెసర్లు విజ్ఞప్తి చేస్తున్న ఈరోజు చారిత్రాత్మక నిర్ణయం జరిగింది

ఏం నిర్ణయం అమలు అయ్యేదాకా మీరంతా వెంట ఉండి అన్ని రాజకీయ పార్టీల దగ్గర ఉండి ఈ కార్యక్రమం సజావుగా అమలు వెంట ఉండాలని అయ్యేలా కోరుతున్న

సర్వేలో పాల్గొనేవారు అందరూ సర్వేలో పాల్గొనే విధంగా బీసీ సంఘాలు ప్రేరేపితం చేసే విధంగా చర్యలు ఉండాలి

బీజేపీ బిఆర్ఎస్ బలహీన వర్గాలపైన చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లు చేసి చట్టబద్ధత చేసి కేంద్రానికి పంపిస్తాం

మీరు మీ పారదర్శకత నిరూపించుకోండి

తెలంగాణలో 56% బీసీలు ఉన్నారు 46% రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తాం

దానిని అడ్డుకోవడానికి లెక్కలు తప్పని బలహీన వర్గాలను అవమానించే విధంగా మాట్లాడుతున్నారు

కులగణన లో తెలంగాణ రోల్ మోడల్ గా దేశ మొత్తం ప్రభావితం చేస్తాం

మౌనంగా ఉండి బీసీల ఆగ్రహానికి లోను కాకుండా ఉండాలని కోరుతున్నా

కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత పెద్ద నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, సీనియర్ నాయకులు కేశవ రావు , సహచర మంత్రులు మా అందరికి స్ఫూర్తి ప్రదాత రాహుల్ గాంధీ గారు, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపదాస్ మున్షి గారు అందరూ కలిసి గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు

రాష్ట్ర మంత్రిగా చరిత్రలో ఒక సామాజిక మార్పుకు నాంది కలిగే నిర్ణయం లో భాగస్వామ్యం అయ్యను

ఎవరితో వారంతా న్యాయం జరిగే విధంగా మా రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు న్యాయం జరగబోతుంది

ప్రజలంతా సహకరించాలి వాస్తవానికి దగ్గరగా చెప్పే ప్రయత్నం చేయండి

గొప్ప చారిత్రాత్మక నిర్ణయం హృదయపూర్వకంగా స్వాగతిస్తూ ఇందుకు సంబంధించి నగర ప్రాంత ప్రజలు సహకరించలేధో వారంతా స్వచ్ఛందంగా తెలంగాణ జనాభాలో మీ లెక్క ఉండాలంటే సమాచారం ఉండాలంటే మీరు అందులో భాగస్వామ్యం కావాలని కోరుతున్నా

16 నుండి 28 మధ్య జరిగే ఈ ప్రక్రియలో పాల్గొనాలి గతంలో కూడా గ్రామీణ ప్రాంతాల్లో దూదేకులా లాంటి ముస్లింలకు సంబంధించిన కులాలు బీసీల్లో ఉండేవి మనం కొత్తగా తెచ్చినవి కాదు బీసీ జనాభా 56% వచ్చింది మేం 46% రిజర్వేషన్లు ఇస్తాం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే విధంగా కేంద్రంలో మీ ప్రయత్నాన్ని కొనసాగించండి

బెషాజలలు విమర్శలు లేవు, మేం దినం మాకు ఇష్టం వచ్చినట్టు చేస్తామని అనడం లేదు అందరిని పిలిచి మాట్లాడుతున్నాం

1931లో స్వతంత్రం రాకముందు కుల సర్వే జరిగింది

మళ్లీ ఇప్పుడు మాత్రమే జరిగింది

# కాంగ్రెస్ అంటేనే మోసం..దగా ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలుచేసారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించారు. పింక్ బుక్ లో అన్ని రాసుకుంటున్నాం. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తాం. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు... మీ లెక్కలు తీస్తామని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. రైతు డిక్లరేషన్ పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారు. పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారు... కానీ తెలంగాణ రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం. కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్ల పారాయి.. నిధులు పారాయి. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001 లో ఆఘమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని అన్నారు.

తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు పనులను చేయించారు. 95 పూర్తయిన సమ్మక్క సారక్క బ్యారేజీ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిది. స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు. అవకాశవాదం కోసం కడియం శ్రీ హరి పార్టీ మారారు. కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకముంది. ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తుంది. రూ 2500 ఇవ్వకుండా, స్కూటీలు ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను వేధిస్తోంది. కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ లు మాయమయ్యాయి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదు. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందే. ఆడబిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వం. విదేశీ విద్యా స్కాలర్ షిప్ నిధులు కూడా విడుదల చేయని దౌర్భాగ్య పరిస్థితి వుందని అన్నారు.

ఫీజు రియింబర్స్ మెంట్ చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రైతు భరోసా పేరిట రైతులను మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. రుణమాఫీ అందరికీ కాలేదు.. కానీ పూర్తయిందని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం. సంక్రాంతి నుంచి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదు. కాంగ్రెస్ అబద్దాలను ప్రజల్లో ఎండగడుతాం. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ

# ప్రారంభం అయిన తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర

## వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామిణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



మేడారంతాడ్వాయి మండలం లోని మేడారం లో ఈ రోజు మొదలైన ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం వన దేవతలను దర్శించుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామిణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ఈ సందర్భంగా వన దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించిన సీతక్క గారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ

ఈ రోజు నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మేడారంలో నిరంతర నాణ్యమైన వైద్య సేవలు వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ, అని వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రంచేయించాలని తెలిపారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని, దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. వనదేవతలను దర్శించుకుని సురక్షితంగా ఎవరి ఇండ్లకు వారు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ అత్రం సుగుణ , కాంగ్రెస్ పార్టీ ములుగుబ్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మైనర్ బాలిక మృతి

## సీసీ ఫూటేజ్ విడుదల చేసిన పోలీసులు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేట్ మెట్రో సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి సీసీటీవీ వీడియోలను విడుదల చేశారు పోలీసులు. మమత బైక్ పై వెళ్తుండగా లారీ ఢీకొనడంతోనే మృతి చెందిందని కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. మమత ఉద్యోగం చేస్తున్న కార్యాలయానికి సంబంధించిన యజమాని మైనర్ బాలికలకు మద్యం అలవాటు చేసి కార్లలో తిప్పుతున్న వీడియోలు వైరల్ గా మారడంతో దీనిపైన పోలీసులు స్పందించారు. వాటి పైన కూడా సమగ్ర విచారణ జరిపించి నిర్ధారణ అయితే ఓనర్ పైన చర్యలు చేపడతామని ఏసిపి తెలియజేశారు. మమత మృతి పైన తమకు అనుమానాలు ఉన్నాయని ఇప్పటికే తల్లి ఆరోపించింది. ఈ ఘటన పైన బీజేపీ, జనసేన పార్టీ నేతలు కుటుంబాన్ని పరామర్శించి సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు సైతం డిమాండ్ చేశారు.

# మంచు మోహన్ బాబుకు ముందస్తు బెయిల్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 మంచు ఫ్యామిలీలో జరిగిన వివాదాలను కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాపై దాడి చేసిన కేసులో మంచు మోహన్ బాబుకు ఊరట లభించింది. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత డిసెంబర్‌లో ఆయన నివాసం వద్ద వివాదం చెలరేగింది. చిన్న కుమారుడు మంచు మనోజ్ ఇంట్లోకి వెళ్లేందుకు యత్నించారు. గేట్లు తోసుకొని లోనికి చొచ్చుకెళ్లారు. ఆయనతోపాటు మీడియా ప్రతినిధులు కూడా వెళ్లారు. మీడియా ప్రతినిధులు వెళ్తున్న టైంలోనే అటు నుంచి మోహన్ బాబు రావడం చూశారు. ఆయన వద్దకు చేరుకున్న ఓ మీడియా ప్రతినిధి వివాదంపై ప్రశ్నలు అడగడం ప్రారంభించారు. దీంతో తీవ్ర ఆగ్రహం ఊగిపోయిన మోహన్ బాబు మైకు లాక్కొని దాడి చేశారు. బూతులతో విరుచుకుపడ్డారు. మోహన్ బాబు చేసిన దాడిలో గాయపడిన ఆ మీడియా ప్రతినిధి కేసు పెట్టారు. విధుల్లో ఉన్న తనపై చేయి చేసుకొని గాయపరిచారని హత్యాయత్నం కింద కేసు పెట్టారు. ఈ కేసులో పలు మార్లు నోటీసులు జారీ చేసిన పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నారు. తెలంగాణ హైకోర్టులో బెయిల్ కోసం ప్రయత్నించి విఫలమైన మోహన్ బాబు సుప్రీంకోర్టు ఆశ్రయించారు. చివరకు అక్కడ ముందస్తి బెయిల్ లభించింది. దాడి చేసిన మోహన్ బాబు మాత్రం తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. చివరకు మీడియాపై ఎందుకు దాడి చేయాల్సి వచ్చిందో కూడా వివరణ ఇస్తూ లెటర్స్, వీడియోలు, ఆడియో విడుదల చేశారు. వివాదం మరింత ముదిరిపోవడంతో మోహన్‌బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అయితే ఒక రోజు సడెన్‌గా తాను చేసిన దాడిలో గాయపడిన మీడియా ప్రతినిధిని ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రిలో రిపోర్టర్‌ను పరామర్శించిన మోహన్ బాబు తాను చేసిన దానికి చింతిస్తున్నట్టు చెప్పారు. ఏ సహాయం కావాలన్నా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. రిపోర్టర్ ఫ్యామిలీతో కూడా మాట్లాడారు. జరిగిన దానికి క్షమాపణలు చెప్పారు. కుటుంబంలో జరిగిన వివాదంతోనే ఇలాంటివి జరిగాయని గ్రహించిన పోలీసులు మంచు ఫ్యామిలీకి వార్నింగ్ ఇచ్చారు. రిపీట్ అయితే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముచ్చింతల్ ఆధ్యాత్మిక పరిమళాలు

ముచ్చింతల్ లో పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి చొరవతో 216 అడుగుల ఎత్తయిన రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగి మూడేళ్లు పూర్తయింది. ఈ విగ్రహాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ 5 ఫిబ్రవరి 2022న వసంత పంచమి పర్వదినం సందర్భంగా ఆవిష్కరించి జాతికి అంకితం ఇచ్చారు. 2025 వసంత పంచమితో విగ్రహావిష్కరణ మూడేళ్లు పూర్తి చేసుకుంది. రాజా ఆదరణ పొంది ప్రాబల్యాన్ని సంతరించుకున్న జైన, – బౌద్ధ, శైవ మతాలు స్థానిక ఆచార వ్యవహారాలలో కలసి, అనేకానేక శాఖలుగా విభజితాలై, వేర్వేరు సిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ తమ శాఖలు – గొప్ప వని నొక్కి చెబుతూ, మూల ఉపనిషత్తుల సారాన్ని ప్రజలకు చేరువ చేయజాలని సమయాన, విశిష్టాద్వైతాన్ని ప్రతిపాదించి ఉద్ధరించారు శ్రీ రామానుజా చార్యులు. త్రిమతాచార్యులలో, ద్వితీయులైనా, కర్తవ్య నిర్వహణలో అద్వితీయులు. అసమాన ధైర్యాన్ని ప్రదర్శించి, – సాటిలేని భక్తి తత్పరునిగా తత్వవేత్తగా, ఆస్తిక హేతువాదిగా, పరమ యోగిగా, నాటికి ప్రబల ప్రచారంలో ఉన్న సంప్రదాయాలన్నీ, దేవుడిని కొలవడానికి భిన్న మార్గాలే కాని, వైదిక మతానికి బదులుగా పాటించాల్సినవి కానే కాదని నొక్కి చెప్పిన ధీశాలి ఆయన. రామానుజులు జన్మించే నాటికి చోళులు, శైవ మతానుయాయులు అయినప్పటికీ, వైదిక మతాలను వ్యతిరేకించ లేదు. చాళుక్యులు శైవ మతస్తులు అయి ఉండి, తర్వాత జైన మతాన్ని ఆలపించారు. హొయసల రాజులు, జైన, వీరశైవ మతాలను ఆదరించారు. మౌర్యుల కాలానికి బౌద్ధం క్షీణ దశకు చేరుకుంది. మద్రాసుకు 30 మైళ్ళ దూరాన గల, శ్రీపెరుంబుదూరులో, హరిత గోత్రోద్భవులు, ఆపస్తంభ సూత్ర, యజుర్వేద శాఖాధ్యాయులు, శ్రీమాన్ అసూరి సర్వక్రతు కేశవ సోమయాజి దీక్షితార్, కాంతిమతి దంపతులకు కలియుగ సంవత్సరం 4118 క్రీస్తు శకం 1017 వైశాఖ శుక్ల పక్ష షష్టి గురువారం జనన మొందారు రామానుజులు. రామానుజులు ఆనాటి ఆచార వ్యవహారాలు, చాందసంగా మారి, సామాజిక ప్రగతికి అడ్డు రాకముందే, గుర్తించి వాటిని, మానదమో, మార్చడమో చేయాలని కర్తవ్య నిర్దేశం చేశారు. గురువు చెప్పేదంతా గుడ్డిగా నమ్మక తర్కానికి గురిచేసి, తప్పో, ఒప్పో నిర్ణయించు కోవడం పాపం కాదని, హితవు పలికారు. సమాజ శ్రేయస్సు కన్నా, వ్యక్తిగత శ్రేయస్సు ముఖ్యం కాదని రామానుజులు నొక్కి చెప్పారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లో 45 ఎకరాల విస్తీర్ణంలో పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి సత్ సంకల్పంతో దివ్య క్షేత్ర పనులు 2016లో ప్రారంభ మయ్యాయి. 45 ఎకరాల విస్తీర్ణంలో రూ.1000 కోట్లతో పనులు జరిగాయి. పల్లవ, చోళ, చాళుక్య, కాకతీయ, విజయనగర నిర్మాణ శైలులను కలగలిపి వివిధ 2700 మంది శిల్పుల భాగస్వామ్యంతో నిర్మాణాలు చేపట్టగా, ప్రధానంగా.. సమతామూర్తి 216 అడుగుల, 1800 కిలోల బరువు గల మహా పంచలోహ విగ్రహాన్ని 1600 భాగాలుగా తొమ్మిది నెలల కఠోర శ్రమ తో చైనాలో తయారు చేయించారు. మన దేశానికి తెచ్చాక చైనాకు చెందిన 60 మంది నిపుణులు విగ్రహ రూపునిచ్చారు. వెయ్యేళ్ల పాటు చెక్కుచెదరకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. సమతామూర్తి మహా విగ్రహం చుట్టూ శ్రీవైష్ణవంలో దివ్యదేశాలుగా భావించే 108 పుణ్య క్షేత్రాలు, గర్భాలయాల ఆకృతిలో 108 ఆలయాలను నిర్మించారు. వీటిని అనుసంధానిస్తూ మధ్యలో 468 స్తంభాలతో భారీ దివ్యదేశ మండపాన్ని నిర్మించారు. సమతామూర్తి విగ్రహ దిగువ న భద్రవేదిక 54 అడుగులు, పద్మ పీఠం 27 అడుగులు, శ్రీరామాను జాచార్యుల విగ్రహం 108 అడుగులు, స్వామి చేతిలోని త్రిదండం 27 అడుగుల ఎత్తు ఉన్నాయి. మహా విగ్రహం కింద విశాలంగా ఉన్న గర్భగుడిలో 120 కిలోల బంగారు విగ్రహ రూపంలో రామానుజులు నిత్య పూజా. మూర్తిగా దర్శనం ఇస్తారు. అలా వెయ్యేళ్ల క్రితం భారతావనిలో నడయాడిన సమతా మూర్తి జగద్గురు శ్రీరామాను జాచార్యులు భక్తులకు నిత్య దర్శనం ఇస్తున్నారు. ముచ్చింతల్‌లో గల త్రిదండి చినజీయర్ స్వామి చొరవతో 216 అడుగుల ఎత్తయిన రామానుజాచార్యుల విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగి రెండేళ్లు పూర్తయింది. 2022 ఫిబ్రవరి 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన చేతుల మీదుగా ఈ సమతా మూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించారు. వసంత పంచమితో మూడవ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. గత మూడేళ్లుగా అనుదినం దేశ విదేశాల నుండి పర్యాటకులు, సందర్శకులు, యాత్రికులు, భక్తులు నానాటికీ పెరిగిపోతూ, కొత్త అనుభూతులను వెంట తీసుకెళ్ళు తున్నారు.

# 'ప్రేమ'కు పట్టంకట్టిన ప్రేమాభిమాని

ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన "వాలంటైన్స్ వారోత్సవాలు" ప్రతి ఏట ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన "వాలంటైన్స్ దినం" లేదా "ప్రేమికుల దినం"గా కూడా పెద్ద ఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. "ప్రేమ", "ఆప్యాయత"లే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి "ప్రేమ"ను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న "ఆప్యాయత"ను రుచి చూస్తుంది. అమ్మానాన్నలతో ప్రారంభమైన "ప్రేమానురాగాలు", అనంత "ఆప్యాయత"లు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన "ప్రేమలు" చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటి వరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగుల సింగడిలను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది.

రోమన్ కాథలిక్ చర్చ్‌కు చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడాని తన ప్రాణాలను సహితం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలనుధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్ల చేసుకోవడాన్ని నిషేధించారు నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్–2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సేయింట్ వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సేయింట్ వాలంటీన్‌కు క్రీ. శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సేయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సేయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున "వాలంటీన్స్ లేదా ప్రేమికుల దినం" నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. భారతీయ సంస్కృతిలో ఇలాంటి పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ. పాశ్చాత్య దేశాల యువతలో తల్లితండ్రులకు తెలియకుండా ఇలాంటి ప్రేమలు వ్యక్తం చేసుకోవడం ప్రేమికులకు సర్వసాధారణం. కొన్ని సందర్భాల్లో యువ ప్రేమికుల జంట కొంత సమయం ఉభయుల అంగీకారంతో తర్వాత విడిపోవడం కూడా సులభంగా జరుగుతుంది. సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీయువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడు ముళ్లు పడిన అనంతరం మాత్రమే ఆలింగనాలు, ముద్దుల వర్షాలు లాంటి శారీరక స్పర్శలకు అనుమతి ఇవ్వబడుతుంది. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, ఆలింగన ముద్దుల హద్దులు దాటడం, అన్ని రకాల శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం. తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కాని ప్రేమ వివాహాలు కాని ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామ ఆకర్షణకు, అంతరంగిక ప్రేమకు తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మూడు రోజుల్లో విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం.

## టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ

విశాఖపట్టణం, ఫిబ్రవరి 13ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటకరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా టూరిజం ప్రాజెక్టులను త్వరితగతిన వేగంగా పూర్తి చేయడానికి అడుగులు వేస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అనుమతులు శరవేగంగా రావడానికి అవసరమైన ప్రతిపాదనలకు ఓకే చెప్పనుంది. దీంతో ఏపీలోని పలు టూరిజం ప్రాజెక్టులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ స్వదేశీ దర్శన్ క్రింద అభివృద్ధి చేయనున్న నాగార్జున సాగర్, అహోబిలం, సూర్యలంక ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన ఆమోదించాలని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ అభ్యర్థనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. మరో వారం, పది రోజుల్లో సంబంధిత ప్రక్రియ చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినందుకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖకు మంత్రి కందుల దుర్గేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ , కేంద్ర ప్రభుత్వ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. ప్రధానంగా విశాఖపట్టణం జిల్లా సింహాచలం ఆలయ అభివృద్ధి పనులు అరవై శాతం పూర్తయ్యాయని, కాకినాడ జిల్లా అన్నవరం దేవాలయ అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారుఇవన్నీ పూర్తయితే పర్యాటక రంగం పూర్తిగా అభివృద్ధి చెందడంతో పాటు రాష్టానికి కూడా అదనంగా ఆదాయం రానుంది. గత ప్రభుత్వం లెక్కకు మించిన అప్పులు చేయడంతో దానిని పూడ్చుకునేందుకు ప్రతి శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అందులో ఏపీలో టూరిజానికి ప్రత్యేకత ఉంది. దేవాలయాలతో పాటు విశాలమైన సముద్ర తీర ప్రాంతం కూడా ఉండటం, బీచ్ లతో పాటు కోనసీమ అందాలు వంటి వాటితో పాటు అరకు వంటి వాటిని హైలెట్ చేయగలిగితే ఎక్కువ మంది పర్యాటకులు వచ్చే అవకాశముంది. ఏపీకి టూరిజం నుంచి అత్యధిక ఆదాయం రాబట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయడంలో భాగంగా ప్రతి చిన్న విషయాన్ని కూడా పరిశీలిస్తుంది. వాటిని గ్రౌండ్ చేయడానికి సిద్ధమవుతుంది. అక్కడ పర్యాటకులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు రవాణా, వసతి వంటి సౌకర్యాలపై దృష్టి పెట్టింది.

## చంద్రబాబు ఫోన్ లిఫ్ట్ చేయని జనసేనాని

విజయవాడ, ఫిబ్రవరి 13, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి వార్తల్లోకి ఎక్కారు. ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ కు కూడా దూరంగా ఉన్నారు. కనీసం ముఖ్యమంత్రికి సమాచారం ఇవ్వకుండా పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం దక్షిణ భారత దేశంలోని తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు మూడు రోజుల పర్యటనకు వెళ్లడమూ రాజకీయంగా చర్చనీయాంశమైంది. అయితే పవన్ కల్యాణ్ గత కొద్ది రోజుల నుంచి ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన పాల్గొనడం లేదు. అయితే ఆయనకు జ్వరంతో పాటు తీవ్రమైన నడుంనొప్పి ఉందని, వైద్యుల సూచనల మేరకు ఆయన హైదరాబాద్ లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు.స్పాండిలైటిస్ తో బాధపడుతూ, జ్వరం బారిన పడిన పవన్ కల్యాణ్ కొద్దిగా తేరుకున్న వెంటనే సనాతన ధర్మయాత్ర పేరిట దేవాలయాల సందర్శనకు వెళ్లారంటే ఎవరూ నమ్మడం లేదు. ఈ నెల 6వ తేదీన పవన్ కల్యాణ్ మంత్రి వర్గ సమావేశానికి హాజరు కాలేదు. అలాగే నిన్న కార్యదర్శులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశాలకు కూడా దూరంగానే ఉన్నారు. తన శాఖలకు సంబంధించిన విషయాలను కూడా గత కొద్ది రోజుల నుంచి పట్టించుకోవడం లేదు. వాటిన్నింటినీ పక్కన పెడితే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫోన్ చేసినప్పుడు ఆయన లిఫ్ట్ చేయకపోవడం కూడా రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. ఇది కేవలం నలత వల్ల ఫోన్ లిఫ్ట్ చేయలేదా? లేక కలత చెందారా? అన్నది జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్ తో మాట్లాడేందుకు నాదెండ్ల మనోహర్ చేత ప్రయత్నించినప్పటికీ అది కూడా సాధ్యపడలేదు. నాదెండ్ల మనోహర్ ఫోన్ కు కూడా ఆయన స్పందించలేదు. ఏదో తేడా కొట్టినట్లుందని, ఏపీ రాజకీయాల్లో ఏదో కాలిన కమురు వాసన వస్తుందని కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. మూడు రోజుల పాటు ఏకబిగిన తమిళనాడు, కేరళలో పర్యటించడం అంటే మామూలు విషయం కాదు. అన్ని దేవాలయాలకు వెళ్లాలంటే కేవలం విమానాల నుంచి మాత్రమే కాకుండా కొన్ని కిలోమీటర్లు రహదారిపైన కూడా పర్యటించాల్సి ఉంది. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, ఆనంద్ సాయిలు మాత్రమే ఉన్నారు. మరొక వైపు కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి పవన్ కల్యాణ్ ప్రధాన కారణం. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కు మంచి ప్రయారిటీ ఇస్తున్నారు. అయితే కొన్ని విషయాల్లో పవన్ కు చికాకు తెప్పిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. షాడో సీఎంలుగా తయారయి కొన్ని ఫైళ్లను కొందరు నడిపించడాన్ని పవన్ కల్యాణ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇతర శాఖల మంత్రుల విషయంలో జోక్యం చేసుకోవడమే కాకుండా అధికారులు కూడా కొందరి మాటే వినడం, జనసేన నేతలను పట్టించుకోకపోవడం కూడా ఆయన కలత చెందడానికి కారణంగా తెలుస్తుంది. అందువల్లనే ఆయన జర్క్ ఇవ్వడానకే పవన్ కల్యాణ్ ఈ రకమైన వైఖరిని అవలంబిస్తున్నారా? లేక నిజంగానే సనాతన ధర్మయాత్రలో ఉన్నప్పుడు ఎవరితో మాట్లాడుకూడదని భావించారా? అన్నది తెలియాల్సి ఉంది. మొత్తం మీద ఏపీ కూటమి ప్రభుత్వంలో ఏదో జరుగుతుందన్న వార్తలు మాత్రం జోరుగా వస్తున్నాయి.

## బెజవాడ మెట్రో అడుగులు

విజయవాడ, ఫిబ్రవరి 13 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుపై మరో ముందడుగు పడింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్‌పై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. గతంలో మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూమిని సేకరించేందుకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేసినా అప్పట్లో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్అధికారులు మరోసారి భూసేకరణ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో దాదాపు 90 ఎకరాల భూమి అవసరమని కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంబందించి ప్రతిపాదనలను అధికారులు తాజాగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. తొలి దశలో భాగంగా గన్నవరం నుంచి పీఎన్ బీఎస్, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు.మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి ఎక్కడెక్కడ ఎంత భూమి అవసరమనే ప్రతిపాదనలను మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు సిద్ధం చేశారు. ప్రాజెక్టులో భాగంగా అధికారులు రెండు కారిడార్లలో 34 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. గతంలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ రిలీజ్ చేసి టెండర్లు పిలిచారు. అయితే, కొన్ని కారణాల వల్ల ప్రక్రియ ముందుగు వెళ్లలేదు. అందుకే అప్పుడు భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి అధికారులు భూసేకరణ ప్రక్రియ మొదలుపెట్టారు. రెండు జిల్లాల పరిధిలో మొత్తం 90 ఎకరాల భూమి అవసరం కాగా.. విజయవాడలో 30 ఎకరాలు, మిగిలిన భూమిని కృష్ణా జిల్లా నుంచి సేకరించనున్నారు. నిడమనూర్ లో కోచ్ డిపో ఏర్పాటుకు తొలి ప్రణాళికను కేసరపల్లికి మార్చారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ ఫేజ్–1 గన్నవరం, పెనమలూరు నుంచి పీఎన్ బీఎస్ కారిడార్ల నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందుకు అవసరమైన భూమికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాఅల కలెక్టర్లు, మెట్రో రైలు అధికారులతో త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.ప్రాజెక్టులో భాగంగా మొదటి కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద ప్రారంభమై విజయవాడ రైల్వే స్టేషన్ ను కలుపుతూ ఏలూరు రోడ్డు మీదుగా రామవరప్పాడు వద్ద నేషనల్ హైవేకి చేరుకుని.. గన్నవరం వరకే కొనసాగనుంది. 12.5 కిలో మీటర్లు ఉండే రెండో కారిడార్ పీఎన్ బీఎస్ వద్ద స్టార్ట్ అయ్యి బందరు రోడ్డు, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, కన్నూర్, పోరంకి మీదుగా విక్టోరియా మ్యూజియం, ఇందిరా గాంధీ స్టేడియం, కృష్ణానగర్, తదితర ముఖ్యమైన ప్రదేశాలను కవర్ చేస్తూ పెనమలూరు వరకు కొనసాగనుంది.ముందు ప్రభుత్వం నాలుగు కారిడార్ లు నిర్మించాలని లక్ష్యం పెట్టుకున్నా.. ప్రస్తుతం రెండు కారిడార్ల పైనే దృష్టి పెట్టింది. విజయవాడలోని పీఎన్ బీఎస్ లో రెండు కారిడార్లు అనుసంధానం అయ్యేలా చేసేందుకు సిద్ధం చేసిన ప్రతిపాదనల ప్రకారం అధికారులు భూసేకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

## ఎమ్మెల్యేలు, ఎంపీలతో పవన్ సమావేశం...

విజయవాడ, ఫిబ్రవరి 13,జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇరవై మూడో తేదీన పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. ఇరవై నాలుగో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాన్ని పవన్ సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ఎమ్మెల్యేల సమావేశం కూడా జరిగే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్.. అనారోగ్యంతో ఇటీవలి కాలంలో అధికార కార్యక్రమాల్లో లేరు. ఆయన నాలుగు రోజుల పాటు పుణ్యక్షేత్రాల పర్యటనకు కేరళ, తమిళనాడు వెళ్లారు. అక్కడి పర్యటన పూర్తయిన తర్వాత స్పాండిలైటిస్ కు కేరళ వైద్యం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆయన అక్కడి వైద్యం గురించి ఆరా తీశారు. ఇటీవలి కాలంలో పవన్ కల్యాణ్ పంథా కాస్త భిన్నంగా మారుతోందని జనసేన వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున చేరేందుకు నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.కానీ కూటమిలో ఏకాభిప్రాయం రావడం లేదు. వైసీపీని బలహీనం చేసేందుకు నేతల్ని చేర్చుకున్నా.. వారిలో చాలా మంది కేసుల భయంతో వస్తారని.. కేసుల మాఫీ కోసం వస్తారన్న అభిప్రాయం ఉంది. అదే సమయంలో కూటమి పార్టీ ల క్యాడర్ కూడా వైసీపీ హయాంలో హంగామా చేసిన వారిని చేర్చుకోవద్దని సోషల్ మీడియాలో బహిరంగంగా చెబుతున్నారు. చేరికల అంశంపైనా ఎమ్మెల్యేలు , ఎంపీలతో పవన్ మాట్లాడే అవకాశం ఉంది. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర కూడా అధికార పక్షమే పోషించాల్సి ఉంది. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్షంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే విషయంలో మాత్రం ఏమరుపాటుగా ఉండాల్సిన అవసరం లేదన్న సంకేతాలను పవన్ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. అసెంబ్లీకి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం లేదు. అయినప్పటికీ సభను మూడు వారాలకుపైగా నిర్వహించనున్నారు. ఈ సమావేశాలకుజగన్తో పాటు ఎమ్మెల్యేలు రాకపోతే.. కనీసం లీవ్ లెటర్ పంపక పోతే అనర్హతా వేటు వేసే అంశాన్ని స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ పరిశీలించే అవకాశం ఉంది. దీనిపై పార్టీ స్టాండ్ కూడా పవన్ అడిగి తెలుసుకునే అవకాశం ఉంది.

ఎమ్మెల్యేల పనితీరుపైనా పవన్ ఈ సందర్భంగా అడిగి తెలుసుకునే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు, నిధుల సమస్యలు, కూటమి పార్టీలతో సమన్వయం వంటి అంశాలపై విపులంగా పార్టీ నేతలతో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశంలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించే అవకాశం ఉంది.

# రజనీ ఫ్రస్టేషన్ పీక్స్...

గుంటూరు, ఫిబ్రవరి 13, మాజీ మంత్రి విడదల రజినీ విపరీతమైన ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నారు. జగన్ కేబినెట్‌లో మినిస్టర్‌గా ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ పరుష పదజాలం వాడని ఆమె ఇటీవల సవాళ్లు విసురుతూ.. తన రాజకీయ గురువు ప్రత్తిపాటి పుల్లారావుని టార్గెట్ చేస్తుండటం అభద్రతాభావంతోనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. వైసీపీ హయాంలో పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఆమె ఓటమి తర్వాత పార్టీ మారడానికి ప్రయత్నించారన్న ప్రచారం జరిగింది. అయితే అది సాధ్యపడక పోవడంతో ఇప్పుడు కేసుల భయంతో సవాళ్ల పర్వానికి తెర లేపుతున్నారంటున్నారు. అసలు ఆమెలోని కొత్త కోణంపై జరుగుతున్న చర్చేంటి.తనపై కేసు నమోదు అవ్వగానే మాజీ మంత్రి విడదల రజినీ వాయిస్ సడన్‌గా మారిపోయింది.

మునుపెన్నడూ లేని విధంగా తెగ ఆవేశపడిపోతున్నారామె.. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి టీడీపీ టికెట్ ఆశించిన ఆమె.. అది దక్కక పోవడంతో వైసీపీ బాట పట్టారు. అప్పటికే చిలకలూరిపేటలో టీడీపీ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు చక్రం తిప్పుతున్నారు. రజినీని టీడీపీలోకి తీసుకొచ్చి ప్రోత్సహించింది ఆయనే.. అలాంటి రాజకీయ గురువుపై తిరుగుబాటు చేసిన రజినీ వైసీపీ నుంచి పోటీ చేసి ప్రత్తిపాటి పుల్లారావు లాంటి దిగ్గజాన్ని ఓడించడం అప్పట్లో పెద్ద సంచలనం రేపింది..మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచిన రజినీకి మంత్రివర్గ విస్తరణలో జగన్ కేబినెట్ బెర్త్ ఇచ్చారు. మంత్రిగా పని చేసినప్పుడు కూడా రజినీ ఏనాడు ప్రత్యర్థులపై పరుష పదజాలంతో విరుచుకు పడలేదు. అయితే ఆమె తన పీఏ, కుటుంబ సభ్యులతో కలిసి అవినీతికి పాల్పడి పెద్దఎత్తున కూడపెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికల్లో ఓటమి తర్వాత వివిధ ఆరోపణలకు సంబంధించి ఆమె నగదు తిరిగి చెల్లించి సెటిల్‌మెంట్లు చేసుకున్నారంట. ఆ క్రమంలో చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో రజినిపై.. ఇటీవల ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. టీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 2019 లో సీఐగా ఉన్న సూర్యనారాయణతో పాటు, రజిని పీఏలు నాగఫణీంద్ర, రామకృష్ణపై కూడా కేసు నమోదు చేశారు.తనపై కేసుల నమోదు కావడానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కారణమని భావిస్తున్న రజినీ.. ఓ రేంజ్‌లో చెలరేగి పోయారు. టైమ్ వచ్చినప్పుడు అందరి లెక్కలూ తేలుస్తానని ఆమె అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధిష్టానం ఆదేశాల మేరకు తాను? చిలకలూరిపేట వదలి వెళ్లానని.. అంతే తప్ప.. నియోజకవర్గాన్ని వీడే ప్రసక్తే లేదన్నారు మాజీమంత్రి. 30 ఏళ్ల పాటు తాను అక్కడే ఉంటానంటూ ఘాటుగానే స్పందించారు. అందరికీ ఫ్యామిలీలు ఉన్నాయనే విషయాన్ని పుల్లారావు గుర్తు పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు రజినీ.

రాజకీయాల నుంచి రిటైర్ అయిపోయినా.. వారిని వదలనంటూ వార్నింగ్ కూడా ఇచ్చేశారు. దానిపై ప్రత్తిపాటి కూడా ధీటుగానే స్పందించారరజినీ ఆ స్థాయిలో సవాలు విసరడం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌గా మారింది. మునుపెన్నడూ లేని విధంగా రజినీ అలా చెలరేగిపోవడంపై వైసీపీ నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారంట.. గత ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం కాకుండా.. రజినీని గుంటూరు నుంచిపోటీ చేయించారు జగన్. అభ్యర్థుల అందరిపైనా సర్వేలు చేయించిన వైసీపీ అధినేత.. రాష్ట్రవ్యాప్తంగా పలువురి స్థానాలను మార్చేశారు. రజినీ చిలకలూరిపేటలో గెలవడం అసాధ్యమని సర్వేల్లో తేలడంతో ఆమెను గంటూరు వెస్ట్‌కి మార్చినా ఆమె గట్టెక్క లకపోయారు.రజిని మంత్రిగా ఉన్న టైమ్‌లో మైనింగ్, ఇసుక తరలింపులో దందాలు నడిచారన్న ఆరోపణలున్నాయ. తన పీఏల సాయంతో క్రషర్ యాజమానులను బెదిరించారని.. పెట్రోలు బంకులను కూడా ఆమె లాక్కున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. దాంతో పాటు నాడు తెలుగుదేశం నేతలపై కేసులు పెట్టించారని.. తద్వారా ఎంతోమంది కార్యకర్తలు కూడా ఇబ్బంది పడ్డారని.. టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. చాలామందిపై కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో రజినీపైనా కేసు పెట్టడంతో ఆమె తీవ్ర ఆగ్రహానికి గురయ్యారనే టాక్ నడుస్తోంది. 30ఏళ్లు చిలకలూరిపేటలోనే రాజకీయం చేస్తానని.. ప్రత్తిపాటి పుల్లారావు ఎక్కడున్నా వదిలేది లేదంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. రజినీ ఆ స్థాయిలో ఫైర్ అవ్వడానికి భవిష్యత్తు ఆగమ్య గోచరంగా మారడమే కారణమంటున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కొంత కాలం సైలెంట్‌గా ఉన్న విడదల రజినీ.. రాజకీయ అండ కోసం జనసేనలో చేరడానికి ప్రయత్నించారంట. ప్రస్తుతం జనసేనలో ఉన్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా జనసేనలోకి వెళ్లడానికి ట్రై చేశారన్న ప్రచారం జరిగింది అయితే ఆమెపై ఉన్న అవినీతి ఆరోపణలతో జనసేన నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదంట.. కూటమి పార్టీల్లో చేరే అవకాశం ఎలాగూ లేక పోవడంతో.. ఆమె వైసీపీలోనే భవిష్యత్తు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.రజినీ కోరికను మన్నించి జగన్ ఆమెను తిరిగి చిలకలూరిపేట ఇన్చార్జ్‌గా ప్రయటించడంతో.. ఆమె అక్కడ తన పునాదులు బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. తనపై కేసు నమోదవ్వడంతో ఉలిక్కిపడిన ఆమె.. తనలోని మరో కోణం చూపిస్తున్నారు. తన రాజకీయ గురువు ప్రత్తిపాటిపై రజినీ ఆ స్థాయిలో ధ్వజమెత్తడం ఇదే తొలిసారి.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆమె ఎవరినీ దూషించడం కాని, సవాళ్లు విసరడం కాని చేసిన దాఖలాలు లేవు.. వైసీపీ అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినా ఆమె ప్రత్తిపాటి పుల్లారావుపై గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో వార్నింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఆమె బరస్ట్ అవ్వడానికి కేసుల భయమే కారణమంటున్నారు. మరి చూడాలి ముమ్ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో?

# రంగంలోకి దిగిన ర్యాపిడ్ టీమ్స్...
## కిలో మీటర్ పరిధిలో రెడ్ జోన్?.

ఏలూరు, ఫిబ్రవరి 13,రాష్ట్రంలో ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద ఎత్తున కోళ్ల మరణాలు సంభవిస్తోన్నాయి. తొలుత నాటుకోళ్లు, ఆ తరువాత పందెం కోళ్లకు వ్యాపించిన ఈ వైరస్? చివరికి కోళ్ల ఫామ్‌లనే చుట్టేసి విలయతాండవం చేస్తోంది.ఉభయగోదావరి జిల్లాల్లో ఇప్పటి వరకు దాదాపు 30 లక్షల కోళ్లు మృతి చెందాయి. దీంతో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఈనెల 6, 7 తేదీల్లో ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు 60కు పైగా శాంపిల్స్‌ను సేకరించాయి. వాటిని విజయవాడలోని రాష్ట్ర పశువ్యాది నిర్ధారణతో పాటు భోపాల్‌లోని హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ (ఎన్ఐహెచ్ఎస్ఏడీ)కి పంపాయి. దీంతో కొన్ని శాంపిల్స్ లో బర్డ్‌ఫ్లూ పాజిటివ్ వచ్చింది. ఆ శాంపిల్స్ తీసుకున్న ప్రాంతాలను గుర్తించి? అక్కడ వ్యాప్తి నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టారుబర్డ్ ఫ్లూ రోజురోజూకు విజృంభిస్తోంది. లక్షల్లో కోళ్లు మృతి చెందాయి. కోళ్ల ఫామ్‌ల వద్ద గుట్టలు, గుట్టలు కోళ్లు బర్డ్ ఫ్లూ (ఏవీయన్ ఇన్ఫ్లుఎంజా)తో మృతి చెందుతున్నాయి. దీంతో అధికారులు కొవిడ్ నాటి చర్యలకు ఉపక్రమిస్తున్నారు. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ కొన్ని కిలో మీటర్ల దూరం వరకు అధికారులు ఆంక్షలు విధించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కొన్ని రోజులు పాటు చికిన్ తినొద్దని తెలిపారు. ప్రజలు నిర్లక్ష్యంగా ఉండొద్దని కోరారు.తూర్పుగోదావరి జిల్లాల్లో పెరవలి మండలం కానూరు గ్రామ పౌల్ట్రీలో బర్డ్ ఫ్లూ శాంపిల్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో కానూరుకు పది కిలో మీటర్ల పరిధిలో ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కానూరుకు కిలో మీటర్ పరిధిలో రెడ్ జోన్, పది కిలో మీటర్ల పరిధిలో సర్వైలెన్స్ జోన్ ఏర్పాటు చేశారు. ఏవీయన్ ఇన్ఫ్లుఎంజా నివారణ, నియంత్రణకు కార్యాచరణ చేపట్టారు. కానూరుకు పది కిలో మీటర్ల పరిధిలో ప్రజలు కొన్ని రోజుల పాటు చికెన్ తినొద్దని సూచించారు. అలాగే కోళ్లు ఎక్కడ చనిపోతున్నా పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టరేట్‌లోనే 9542908035 మొబైల్ నెంబర్‌తో కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారుపశ్చిమగోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్‌కి కిలో మీటర్ దూరం వరకు అధికారులు ఆంక్షలు విధించారు. తణుకు మండలం వేల్పూరు కృష్ణానందం కోళ్ల ఫామ్ నుండి తీసుకున్న నమూనాలను పరీక్షంగా బర్డ్ ఫ్లూ వైరస్ నిర్ధారణ అయింది. దీంతో వేల్పూరు కృష్ణానందం కోళ్ల ఫామ్ నుండి కిలో మీటర్ ప్రాంతాన్ని ఇన్ఫెక్షన్ జోన్‌గా ప్రకటించారు. ఇన్ఫెక్షన్ జోన్‌లోని కోళ్ల ఫారాలను మూడు నెలల పాటు మూసివేతకు ఆదేశాలు జారీ చేశారు.ఇన్ఫెక్షన్ జోన్ నుంచి 1 నుంచి 10 కిలో మీటర్ల వరకు ఆ ప్రాంతాన్ని అలర్ట్ జోన్‌గా ప్రకటించారు. కోళ్ల ఫామ్‌కు పది కిలో మీటర్ల పరిధిలో లోపల, వెలుపల కోళ్లు, గుడ్లు రవాణా నిషేధం విధించారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఆ పరిధిలో అన్ని చికెన్, ఎగ్స్ దుకాణాల మూసివేతకు ఆదేశాలు జారీ చేశారు. చనిపోయిన కోళ్ల తొలగింపు కార్యకలాపాలలో పాల్గొనేందుకు 20 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు.మరోవైపు ఈ వైరస్ విజృంభించడంతో కోళ్ల ఫామ్ యజమానులు తీవ్రంగా నష్టపోయారు. ఒకపక్క కోళ్ల అమ్మకాలు నిలిపివేయడంతో పాటు కోళ్లు, గుడ్లు రవాణా నిషేధంతో రెండు రకాలుగా నష్టపోతున్నామని కోళ్ల ఫాం యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైరస్ వల్ల చికెన్ ధరలు భారీగా తగ్గాయని, అమ్మకాలు భారీగా పడిపోయాయని పేర్కొంటున్నారు. దీనివల్ల కూడా తాము తీవ్రంగా నష్టపోతున్నామని? కోట్లల్లో నష్టం వాటిల్లిందని చెబుతున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

# రెండు వారాలు ,2.64లక్షల లావాదేవీలు,54.73లక్షలు వసూళ్లు

విజయవాడ, ఫిబ్రవరి 13,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర వాట్సాప్ సేవలు రికార్డు సమయంలో లక్షల లావాదేవీలు నమోదయ్యాయి. జనవరి 30న ఏపీ ప్రభుత్వం వాట్సాప్ మనమిత్ర సేవల్ని ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వంతో గత ఏడాది అక్టోబర్‌లోనే మెటా ఒప్పందం చేసుకుంది. వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవల్ని మనమిత్ర ద్వారా నేరుగా వాట్సాప్‌లోనే అందిస్తోంది. ఇందుకోసం ఏపీలో ప్రత్యేక సర్వర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చెప్పారు.వాట్సాప్ మనమిత్ర సేవల్ని ప్రారంభించిన రెండు వారాల్లోనే 2.64లక్షల లావాదేవీలు జరిగినట్టు ఆర్టీజీఎస్ సీఈఓ కార్యదర్శుల సమావేశంలో వెల్లడించారు. ఈ లావాదేవీల ద్వారా రూ.54.73లక్షలు వసూలైనట్టు చెప్పారు. భవిష్యత్తుల్లో ఈ లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరుగుతాయి. ఏపీలో ఉన్న ఐదు కోట్ల కుటుంబాల ప్రతి సేవను వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. తద్వారా మెటాకు నిత్యం లక్షల సంఖ్యలో లావాదేవీలు జరిగే అవకాశం లభిస్తుంది. మెటా ట్రాన్సక్షన్ ట్రాఫిక్, పేమెంట్ గేట్‌వే చెల్లింపులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లావాదేవీల ద్వారా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లబించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చు.రాబోయే రోజుల్లో ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అవసరం లేకుండా, ప్రభుత్వ సేవలన్నీ కూడా వాట్సాప్‌లోనే అందుబాటులో ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అధికారులకు సూచించారు. ఈ దిశగా అన్ని శాఖలు తమ బ్యాక్ ఎండ్ మెకానిజం సమర్థవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. మంత్రులు, కార్యదర్శుల సదస్సులో వాట్సాప్ గవర్నెన్స్‌పై ఇచ్చిన ప్రజెంటేషన్‌పైన సీఎం మాట్లాడుతూ అధికారులకు పలు మార్గదర్శకాలు చేశారు.వాట్సాప్ గవర్నెన్స్‌లో ప్రస్తుతం ఇస్తున్న సేవల సంఖ్య పెంచాలన్నారు. ప్రస్తుతం 161 సేవలిస్తున్నామని, రాబోయే 45 రోజుల్లో 500 సేవలు కల్పించే అవకాశాన్ని పరిశీలించాలని, అలాగే రాబోయే మూడు లేదా ఆరు నెలల్లో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సేవలు కూడా వాట్సాప్‌లోనే ప్రజలు పొందేలా యంత్రాంగం సన్నదం కావాలన్నారు.ప్రజలు తమకు ప్రభుత్వం నుంచి ఏ పని కావాలన్నా కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగే పద్దతికి స్వప్తి పలికి, అసలు వాళ్లు ఏ కార్యాలయానికి రావాల్సిన అవసరమే లేకుండా కేవలం వాళ్ల చేతిలోని సెల్‌ఫోన్ ద్వారానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కావాల్సిన సేవలు పొందేలా చేయడమే తమ ఆశయమన్నారు. దీనికి అనుగుణంగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు జీపీఎస్ ట్రాకింగ్ కూడా తమ వాట్సాప్‌లోనే చూసుకునే సదుపాయం కల్పించాలన్నారు.వాట్సాప్ గవర్నెన్స్‌లోకి టీటీడీ సేవలను కూడా తీసుకువస్తామని చంద్రబాబు చెప్పారు. ఇవే కాకుండా అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రైల్వే టికెట్లు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులు పొందే సదుపాయం కల్పిస్తామన్నారు. సినిమా టికెట్లు కూడా వాట్సాప్ ద్వారా పొందే సదుపాయం కల్పించే అంశం కూడా పరిశీలించాలన్నారు. కేవలం ఇవే కాకుండా ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయాన్ని కూడా ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే సేకరించాలన్నారు.వాట్సాప్ గవర్నెన్స్‌ను మనం విస్తృతంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో కొంతమంది కావాలని విమర్శలు చేసేవారుంటారని, ఎక్కడా ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి శాఖ కూడా సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఐటీ శాఖ దీనిపైన ప్రత్యేకంగా పనిచేయాలన్నారు. వాట్సాప్‌లో క్యూ ఆర్ కోడ్, లేదా పౌరుల ఆధార్ అథంటికేషన్ కోరే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తోంది. ఫిబ్రవరి 4వ తేదీ నుంచి కేవలం వారం రోజుల్లోపే 2,64,555 లావాదేవీలు జరిగాయి. ఇందులో 41 శాతం (1,10,761) ఆర్థిక లావాదేవీలు, 43.1 శాతం (1,14,119) సమాచారం కొరకు ఉపయోగించారు. ఈ వారం రోజుల్లోనే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ విభాగాలు, ఆయా సంస్థలు రూ.54.73 లక్షలు వసూలు అయ్యాయి.అత్యధికంగా విద్యాశాఖలో 82,938 లావాదేవీలు జరిగాయి. వాట్సాప్‌లో 85 శాతం ట్రాన్సాక్షన్స్ విజయవంతంగా పూర్తి అయ్యాయి. 35 శాతం సర్వర్ స్పీడు సమస్య కారణంగా విఫలమయ్యాయని ఆయా శాఖలు తమ సర్వర్ స్పీడు పెంచుకోవాలని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ కోరారు.వాట్సాప్ ద్వారా అందిస్తున్న పౌర సేవల రూపంలో లక్షల సంఖ్యలో లావాదేవీలు నమోదు అవుతున్నాయి. వివిధ రకాల పౌరసేవలకు సంబంధించిన నగదు చెల్లింపులు కూడా అయా సంస్థల పేమెంట్ గేట్‌వేల నుంచి జరుగుతాయి. ప్రస్తుతం మన మిత్ర సేవల్ని వాట్సాప్ మాతృ సంస్థ మెటా ద్వారా జరుగుతాయి. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పేమెంట్ గేట్‌వేల రూపంలో నిర్వహణ ఛార్జీలు, కన్వేయన్స్ ఫీజులు, నగదు నిల్వలతో పాటు పేమెంట్స్‌రూపంలో ట్రాన్సక్షన్స్ భవిష్యత్తులో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఏపీలో అందిస్తున్న సేవలు పూర్తి ఉచితమని మెటా ప్రకటించింది. పౌర సేవల కోసం నగదు చెల్లింపులు విషయంలో వసూలు చేసే ఫీజులు, ఛార్జీలపై స్పష్టత రావాల్సి ఉంది.

# మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్...
## జీసీసీ పాలసీ 4.0 కోసం కసరత్తు

కాకినాడ, ఫిబ్రవరి 13, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్క్ ఫ్రం హోమ్ జాబ్‌ను ప్రోత్సహిస్తోంది. ముఖ్యంగా మహిళలకు ఇంటి నుంచి పని చేయడం సౌలభ్యంగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంట్లో నుంచి పని చేయడం వల్ల శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశం ఉంటుందని ట్విట్టర్ వేదికగా సీఎం వ్యాఖ్యానించారు.రాష్ట్రంలోని మహిళల కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. అంతర్జాతీయ సైన్స్ లో మహిళలు, బాలికల దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకీ అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ఇంటి నుండి పని చేసే సంస్కృతి పెరిగిందన్నారు. సైన్స్ రంగంలో విజయం సాధిస్తున్న మహిళలను సీఎం ప్రశంసించారు. ప్రభుత్వం ఇంటి నుంచి పని చేయడాన్ని పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ లాంటి రంగాలలో మహిళలకు సమాన అవకాశాలు అందించడానికి ఏపీ సర్కార్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కరోనా మహమ్మారి అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రాముఖ్యత అందిరకీ తెలిసిందని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన అవకాశాలు సృష్టించడానికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.వర్క కల్చర్‌లోకి మహిళలను భారీగా తీసుకొచ్చేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భారీ ఎత్తున వర్క్‌ఫ్ర హోమ్ కల్చర్ డెవలప్ చేయడానికి చర్యలు చేపట్టబోతున్నట్టు పేర్కొన్నారు. కరోనా తర్వాత పని విధానంలో చాలా మార్పు వచ్చిందని అన్నారు. పనితనాన్ని సులభంగా తెలియజేసేందుకు అవసరైన సాంకేతికత కూడా అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. వర్క్ ఫ్రమ్‌హోంకు ప్రాధాన్యత కూడా పెరిగిందని వెల్లడించారు. రిమోట్ వర్క్, కోవర్కింగ్ స్పేస్‌లు, నైబర్‌హుడ్ వర్క్‌స్పేస్‌లు వంటి భావనలు విస్తృతమవుతున్నాయని తెలిపారు. అవి వ్యాపారాలను, ఉద్యోగాలను సులభతరం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సౌలభ్యం కోసం వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని ప్రారంభించడానికి పెద్ద ఎత్తున్న తమ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రిమోట్ వర్కింగ్, కో- వర్కింగ్ స్పేస్, ఎక్కడి నుంచి అయినా వర్క్ చేసుకునే సౌలభ్యం ఉంటుందని అన్నారు. ఇవి కంపెనీలకు, ఉద్యోగులకు, వ్యాపార వేత్తలకు మంచి ఫలితాలు అందజేస్తాయని ఆయన తెలిపారు. మెరుగైన పని చేయడంతో పాటు వర్క్ లో మంచి ఔట్ పుట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.. కాబట్టి వర్క్ ఫ్ర హోమ్ ఉద్యోగాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యం అత్యవసర సర్వీసులైన రెవెన్యూ , పోలీసు, హాస్పిటల్, టీచర్లు విభాగాలు తప్పించి మిగిలిన విభాగాల్లో ఆఫీసుకు వచ్చే అవసరం ఉండదు. ఇలాంటి ఉద్యోగాలకు ఇంటి నుంచే పని కల్పించే యోచనలో ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. మహిళలు ఆఫీస్ లో ఉద్యోగం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో అలసిపోతున్నారు.

ఈ రెండింటిని బ్యాలెన్స్ చేయడానికి వర్క్ ఫ్రమ్ హోం ఆప్షన్ కరెక్ట్ గా ఉంటుందని సీఎం అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో మహిళ ఉద్యోగుల పాలిట ఇది అర్థవంతమైన మార్పుకు ఇది శ్రీకారం చుట్టబోతుందని సీఎం తెలిపారు. ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ 4.0 ఒక గేమ్ ఛేంజింగ్ పాలసీ అని చెప్పారు. ఏపీలో ప్రతి నగరం, పట్టణం, మండలంలో సాఫ్ట్ వేర్ ఆఫీసులు పెట్టడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం చేయడం ల్ల మహిళలకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

## రేషన్ కార్డుల కోసం పడిగాపులు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,** తెలంగాణలో రేషన్ కార్డుల కోసం జనం క్యూ కడుతున్నారు. మీ సేవ కేంద్రాల వద్దకు జనం బారులు తీరారు. గంటల తరబడి నిలబడి మరీ తమకు రేషన్ కార్డులు కావాలంటూ దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామసభలు జరిపినా అందులో కొందరికే రేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నా వారి దరఖాస్తులు ఏమయిపోయాయో? కూడా తెలియదు. మరోసారి మీ సేవా కేంద్రాల నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో ఒక్కసారిగా జనం పోటెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుంచి కొత్త దరఖాస్తుల కోసం లక్షలాది మంది ఎదురు చూపులు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రకంగా దరఖాస్తులను కోరలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది తర్వాత రేషన్ కార్డులదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో తమకు తెలుపు రంగు రేషన్ కార్డులు కావాలంటూ ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. తెలుపు రంగు రేషన్ కార్డులుంటే ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలన్నీ దక్కుతాయన్న భావనతో పాటు తమకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినా పైసా ఖర్చు లేకుండా ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం అందుతుందని భావించి రేషన్ కార్డుల కోసం ఎగబడుతున్నారు.ఇక విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్ వంటి పథకం కూడా అందాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం. అలాగే ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా ఈ కార్డు ముఖ్యం కావడంతో జనం దాని కోసం క్యూ కట్టారు. . మీ సేవా కేంద్రాలన్నీ హైదరాబాద్ లో కిటకిటలాడిపోతున్నాయి. మీ సేవా కేంద్రాల్లో వచ్చే వారిలో 90 శాతం రేషన్ కార్డుల కోసమే వస్తున్నారని చెబుతున్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించడంతో పాటు మార్చి నెల చివర వరకూ డెడ్ లైన్ విధించడంతో ఒక్కసారిగా జనం కార్డులు కావాలంటూ దరఖాస్తు చేసుకుంటున్నారు.

## వల్లభనేని వంశీ అరెస్ట్.

విజయవాడ, ఫిబ్రవరి 13, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఆయన్ని అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. వంశీపై ఃబొ సెక్షన్ 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు పోలీసులు. అలాగే వంశీపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు.. కిడ్నాప్, హత్యాయత్నం, బెదిరింపు కేసులు కూడా పెట్టారు. అటు వంశీ ఇంటికి నోటీసులు అంటించారు. ఇదిలా ఉంటే.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో కొద్దిరోజుల కిందట ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది.గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్.. కేసు వెనక్కు తీసుకుంటున్నట్లు అఫిడవిట్ దాఖలు చేశారు. సత్యవర్ధన్ హఠాత్తుగా పిటిషన్ విత్‌డ్రా చేసుకోవడం ఇప్పటికే సంచలనమైంది. ఈ కేసులో ఇవాళ కోర్టులో విచారణ జరగబోతోంది. ఇదిలా ఉంటే.. ఇటు హైదరాబాద్‌లో వంశీని అదుపులోకి తీసుకోవడం సంచలనంగా మారింది. ఇవాళ వంశీని అరెస్టు చేసింది వేరే కేసులో అనే తెలుస్తోంది.

# నేరరాజకీయాలపై సుప్రీం కొరడా...

ఈ దేశంలో ఎవరికీ లేనన్ని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకు ఉన్నాయి. చట్టాలు చేసే వారిగా చట్టసభ ప్రతినిధులుగా వారిదే ఫైనల్. చేసిందే చట్టం, చెప్పిందే వేదం అన్నట్లుగా ఉంది. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా దోషిగా తేలి ఆరేళ్ల పాటు పోటీకి అనర్హత వేటు తర్వాత తిరిగి మళ్లీ పోటీ చేసే అవకాశం దక్కుతోంది. ఇది ఎలా సాధ్యం? చట్టాలు ఉల్లంఘించిన వారికి మళ్లీ చట్టాలు చేసే పవిత్రమైన బాధ్యత ఎలా అప్పగిస్తారు? చట్టాలు చేసే వాళ్లు ఎంత పవిత్రంగా ఉండాలి? ఇదీ సుప్రీం కోర్టు ఆందోళన.ఎన్నికల్లో పోటీ చేయాలంటే ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగానికి రాజీనామా చేసి నామినేషన్ వేయాల్సిందే. ఇలా సవాలక్ష రూల్స్ ఉంటాయి. అదే ప్రజాప్రతినిధి విషయమే తీసుకుంటే ఎమ్మెల్యేగా ఉంటే ఆ పదవికి రాజీనామా చేయకుండానే ఎంపీకి పోటీ చేయొచ్చు. ఇలా వీరికి సవాలక్ష వెసులుబాట్లు ఉంటాయి. ఒకరికి అలా.. ఒకరికి ఇలా.. ఎందుకిలా? రూల్స్ అన్నీ ఇతరులకే. కానీ చట్టసభలకు పోటీ చేసే వారికి మాత్రం ఇవేవీ లేవు. ఒకవేళ తప్పు చేసి కోర్టుల్లో దోషిగా తేలినా సరే ఆరేళ్ల బ్యాన్ ఉంటుంది.ఆ తర్వాత షరా మామూలే. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చి పోటీ చేయొచ్చు. మళ్లీ చట్టాలు చేసే చట్టసభల్లో అడుగు పెట్టొచ్చు. ఇదీ ఇప్పటి వరకు ఉన్న లెక్క. మరి రాబోయే రోజుల్లో పరిస్థితి మారుతుందా? లేటెస్ట్ గా సుప్రీం కోర్టు ముందుకొచ్చిన మ్యాటర్ కీలకంగా మారింది. అత్యున్నత న్యాయస్థానం చేసిన కీలక వ్యాఖ్యలు కూడా అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేసింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. ఈ సందర్భంగా జరిగిన ఎంక్వైరీలో కీలక వాద ప్రతివాదాలు జరిగాయి. ఒక కొత్త చర్చకు తెరలేచింది.నేరాలు చేసి, దోషులుగా తేలిన వారు ఆరేళ్ల నిషేధం తర్వాత పవిత్రంగా అయిపోతారా? అన్న చర్చ తెరపైకి వచ్చింది. చట్టాలు చేసి అవే చట్టాలను ఉల్లంఘించిన వారు మళ్లీ పోటీ చేసేందుకు ఎలా అనుమతిస్తారన్నది సుప్రీం కోర్టు ప్రశ్న. ఇది జనం ప్రశ్న కూడా. సమాజంలో ఎవరికీ లేని వెసులుబాట్లు ప్రజాప్రతినిధులకే ఎందుకు అన్నది స్ట్రెయిట్ పాయింట్.అసలు మీ అభిప్రాయం చెప్పండి అని సుప్రీం కోర్టు అటు కేంద్రాన్ని, ఇటు ఎన్నికల సంఘానికి సూచించింది. 3 వారాల్లోగా సమాధానం కోరింది. ఒకవేళ కేంద్రం, ఈసీ జవాబు చెప్పకపోయినా ఈ ఇష్యూను ముందుకు తీసుకెళ్తామని ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. తదుపరి విచారణను మార్చి 4 కి కోర్టు వాయిదా వేసింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి దోషిగా తేలితే, అతడు జీవితాంతం సర్వీసుకు దూరంగా ఉంటాడు. మరి దోషిగా తేలిన వ్యక్తి పార్లమెంటుకు ఎలా తిరిగి రాగలడు? చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాలను ఎలా తయారు చేయగలరు అని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది వాలిడ్ పాయింట్. దీనిపై ఆలోచన చేయాల్సింది కేంద్రం, ఎన్నికల సంఘమే.

ప్రజాప్రతినిధులపై చాలా కేసులు ఉంటాయి. అందులో తీవ్రమైనవి కూడా ఉంటాయి. అలాంటి వాటి విచారణ అయితే నత్తనడకన సాగుతున్నాయి. వీటిపైనా సుప్రీం ఆందోళన వ్యక్తం చేసింది. ఏళ్లకేళ్లు ఈ విచారణలు ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాల్లో విచారణ పదే పదే వాయిదా పడుతుందని, అందుకు కారణాలను కూడా చెప్పలేని పరిస్థితి ఉందని అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులు ఇంకా ఏర్పాటు చేయని రాష్ట్రాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అంతే కాదు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని రాజకీయ పార్టీల్లో కీలక పదవుల్లో ఉండకుండా ఎన్నికల సంఘం ఒక నిబంధనను చేయలేదా అని హన్సారియా కోర్టుకు సూచించారు.అటు న్యాయవాది బీజేపీ నేత అశ్విని ఉపాధ్యాయ్ 2016లో నేరచరిత్ర ఉన్న వారు పోటీ చేసే విషయంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిలో 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్ల రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేశారు. పొలిటికల్ పార్టీలు క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలను గుర్తించి వారినే ఎందుకు పోటీకి దింపలేకపోతున్నాయన్న పాయింట్ ను వివరిస్తున్నారు. దోషులుగా తేలిన పొలిటీషియన్స్ ను పోటీ నుంచి లైఫ్ టైమ్ బ్యాన్ చేయాలని, వారిపై వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని ఉపాధ్యాయ్ తరపు లాయర్ సుప్రీం దృష్టికి తీసుకొచ్చారు.ఒకవైపు సుప్రీం కోర్టు వ్యాఖ్యలు, ఇంకోవైపు పిటిషన్ల సంగతి ఒకలా ఉంటే.. రాజకీయ వర్గాల వాదన మరోలా ఉంటోంది. కొన్ని సందర్భాల్లో ప్రత్యర్థిని అణగదొక్కేందుకు కక్షపూరితంగా కేసులు పెడితే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నారు. అలాంటి సందర్భాల్లో పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉంటుందంటున్నారు. అటు క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వారు ఎన్నికల్లో పోటీ చేయడం లేదా రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంపై లైఫ్ టైమ్ బ్యాన్ విధించాలనే ఆలోచనను 2020 డిసెంబర్‌లో సుప్రీంకోర్టులో న్యాయ మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తిరస్కరించింది.అత్యాచారం, హత్య వంటి తీవ్ర నేరాల్లో దోషులుగా తేలిన 46 నుంచి 48 శాతం మంది 2-3 ఏళ్ల శిక్ష అనంతరం ఎంపీ/ఎమ్మెల్యేగా ఎన్నికై తిరిగి చట్టసభలకు వస్తున్నారని.. ఇది ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 8, 9 సెక్షన్లకు సవాల్‌గా పరిణమించిందని పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వికాస్ సింగ్ అంటున్నారు. అన్ని పార్టీలూ నేరచరితులను పార్లమెంటుకు పంపుతూనే ఉన్నాయంటున్నారు. శిక్ష పడ్డవారు పార్టీ పదవుల్లో ఉండరాదంటూ ఈసీ స్పెషల్ గా గైడ్ లైన్స్ జారీ చేయవచ్చన్నారు అమికల్ క్యూరీ. దీనిపై జస్టిస్ మన్మోహన్ స్పందిస్తూ.. శిక్షపడిన వారు పార్టీ పదవుల్లో ఉండొద్దని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తోనో పార్టీని నిర్వహిస్తారని చెప్పడం ఇక్కడ వ్యవస్థల్లో ఏం జరుగుతుందన్నది తేలుతున్న విషయం.ప్రజాప్రతినిధులప్రజా ప్రతినిధులపై కేసులను వేగంగా పరిష్కరించే విషయాన్ని హైకోర్టులే పర్యవేక్షించాలని 2023లో నాటి సీజేఐ జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం నిర్ణయించింది. ఆ కారణంతో ఆ అంశాన్ని తమ ద్విసభ్య బెంచ్ రీ-ఓపెన్ చేయడం సరైంది కాదని, దీన్ని విస్తృత ధర్మాసనానికి అప్పజెప్పాల్సిందిగా సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నాకు నివేదించాలని సుప్రీం న్యాయమూర్తులు నిర్ణయించారు. నిజానికి ప్రజాప్రతినిధులపై ఉన్న కేసుల విచారణ పెండింగ్ లో పడడానికి చాలా కారణాలుంటున్నాయి.లోక్‌సభకు తాజాగా ఎన్నికైన 543 మందిలో 46 శాతం అంటే 251 మంది నేరచరితులు ఉన్నారని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫామ్స్ ఒఆఖీ రిపోర్ట్ ఇచ్చింది. ఈ 251 మందిలో 27 మంది ఆల్రెడీ దోషులుగా తేలారు. నేర చరితులు ఇంత భారీ సంఖ్యలో లోక్ సభకు ఎన్నికవడం ఇదే మొదటిసారి అని ఏడీఆర్ చెబుతోంది. అందుకే ఈ సబ్జెక్ట్ హాట్ టాపిక్ గా మారుతోంది. 2014 ఎన్నికల్లో 34 శాతం అంటే 185 మంది, 2009లో 30 శాతం అంటే 162 మంది, 2004లో 23 శాతం అంటే 125 మంది క్రిమినల్ కేసులున్న వారు లోక్‌సభకు ఎన్నికైనట్లు ఏడీఆర్ ఇప్పటికే రిపోర్ట్స్ ఇచ్చింది. సో ఒక ఫ్రేమ్ వర్క్ రావాల్సిన అవసరమైతే కనిపిస్తోంది. మిగితా పనులు వేరు.. చట్టాలు చేసే చట్టసభలు వేరు. అక్కడ చట్టాలను ఉల్లంఘించే వారు ఉంటే సమస్యలు పెరుగుతాయన్నది ప్రజాస్వామిక వాదుల ఆందోళన. మరి ఈ విషయంలో కేంద్రం, ఎన్నికల సంఘం, అత్యున్నత న్యాయస్థానం ఎలా ముందుకు వెళ్తాయి.. విచారణ ఎలాంటి మలుపులు తిరుగుతుంది.. పోటీ చేసే విషయంలో ఎలాంటి కొత్త రూల్స్ వస్తాయన్నది తేలాల్సి ఉంది.

# కారు పార్టీ ఎందుకిలా

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,**తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల వేడి మొదలైంది. ఉత్తర తెలంగాణ పరిధిలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను జాతీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి? దూకుడుగా ప్రచారాన్ని నిర్వహిస్తోంది. మరోవైపు బీజేపీ సైతం అంజిరెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది.ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అందరికంటే ముందే బీజేపీ అభ్యర్థిని ప్రకటించి? ప్రచారాన్ని కూడా షురూ చేసింది. ఈ ఎన్నికల్లో తమదే విజయమని చెబుతోంది. అయితే కాంగ్రెస్ నుంచి ఒక్కరిద్దరూ టికెట్ కోసం ప్రయత్నించినప్పటికీ?. చివరగా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ నుంచి అధికారిక ప్రకటన రావటంతో నరేందర్ రెడ్డి? ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విజయం సాధించి? కాంగ్రెస్ పార్టీకి గిఫ్ట్ ఇస్తానని చెబుతున్నారు. పార్టీ అధినాయకత్వం కూడా? గ్రాడ్యుయేట్ స్థానాన్ని గెలుచుకుని సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని పావులు కదుపుతోంది.ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోగా? ప్రతిపక్ష స్థానంలో ఉన్న బీఆర్ఎస్ మాత్రం దూరంగా ఉంటోంది. ఇప్పుడిదే రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయంలో బీఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ?. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రశ్నలు కూడా సంధిస్తున్నాయి.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. గ్రాడ్యుయేట్లు ఓటు వేసే ఈ ఎన్నికల్లో? బీఆర్ఎస్ దూరంగా ఉండటంపై అనేక విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత జరిగిన నల్గొండ- ఖమ్మం- వరంగల్ గ్రాడ్యుయేట్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పోటీ చేసింది. రాకేశ్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి? భారీ స్థాయిలోనే ప్రచారం చేసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం సాధించారు. అధికారంలో ఉండగా జరిగిన? రంగారెడ్డి - మహబూబ్ నగర్ - హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎన్నికలోనూ బీఆర్ఎస్ పోటీ చేసి విజయం కూడా సాధించింది.నాటి ఉద్యమ కాలం నుంచి నేటి వరకు కూడా ఉత్తర తెలంగాణపై బీఆర్ఎస్ ఎప్పుడూ ఫోకస్ చేస్తూనే ఉంటుంది. ఇక్కడ జరిగిన అనేక ఎన్నికల్లోనూ తిరుగులేని ఆధిపత్యాన్ని కూడా ప్రదర్శిస్తూ వచ్చింది. అలాంటి బీఆర్ఎస్?. ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండటంపై అనేక భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని బీఆర్ఎస్ బలంగా చెబుతోంది.

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులనే కాదు? ప్రతి ఒక్కరిని కూడా మోసం చేసిందని ఆరోపిస్తోంది. నియోజకవర్గాల్లో భారీ సభలను నిర్వహిస్తూ? ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. వచ్చేది తమ ప్రభుత్వమేనంటూ ధీమాను కూడా వ్యక్తం చేస్తోంది.

ప్రభుత్వ తీరుపై దూకుడుగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్?. కీలకమైన పట్టభద్రుల ఎన్నికల విషయంలో మాత్రం వెనకడుగు వేయటం చర్చనీయాంశంగా మారింది. నిజంగానే ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంటే.. పోటీ చేసి గెలవొచ్చు కదా అంటూ బీఆర్ఎస్ కు కాంగ్రెస్ నేతలు సవాల్ విసురుతున్నారు.బీజేపీ అభ్యర్థి విజయం కోసమే బీఆర్ఎస్ పోటీ చేయటం లేదనే వాదనను కూడా హస్తం నేతలు వినిపిస్తున్నాయి. కట్ చేస్తే? కాంగ్రెస్ విజయం కోసం బీఆర్ఎస్ పోటీ చేయటం లేదంటూ బీజేపీ నేతలు కూడా కార్నర్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవున్నాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయటం లేదనే ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.

ఈ ఎన్నికల్లో పోటీపై బీఆర్ఎస్ వాదన మరోలా ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చెందటంతో ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరితోనూ లోపాయికారీ ఒప్పందం లేదని చెబుతోంది. ఆ పార్టీ మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ?. తాము ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొనలేదని?. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పోటీ చేయకపోవటం ఇది తొలిసారి కాదని? గతంలో కూడా పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.మొత్తంగా ఉత్తర తెలంగాణ వేదికగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయకపోవటం అనేక ప్రశ్నలు తలెత్తున్నాయి. వీటిని కారు పార్టీ నేతలు కొట్టిపారేస్తున్నప్పటికీ?. కాంగ్రెస్, బీజేపీ నుంచి మాత్రం ప్రశ్నలు ఆగేలా లేదు..!

# దోస్త్.. తరహాలో జోస్త్...

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13**,తెలంగాణలోని జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు జారీచేసింది. రాష్ట్రంలో వచ్చే విద్యాసంవత్సరానికి (2025-26) సంబంధించి అనుబంధ గుర్తింపు కోసం నోటిఫికేషన్ కూడా ఇవ్వనందున.. ఇప్పుడే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు చేపట్టవద్దని ప్రైవేట్ ఇంట్ కాలేజీలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.కళాశాలలకు అఫిలియేషన్ ఇచ్చిన తర్వాత గుర్తింపు పొందిన కాలేజీల వివరాలను అధికారిక వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచుతామని, ప్రవేశాల షెడ్యూల్ జారీచేసిన తర్వాత వాటిలో మాత్రమే చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు బోర్డు సూచించింది. కళాశాలలు పీఆర్వోలను నియమించుకొని ఇప్పుడే ప్రవేశాలు చేపట్టాయని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఇంటర్ బోర్డు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.కొత్త అకడమిక్ సెషన్‌కు ఇంటర్ బోర్డు ఇచ్చే షెడ్యూలు ప్రకారంగానే.. ప్రవేశాలు చేపట్టాలని, ఇందుకు విరుద్ధంగా ప్రవేశాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. బోర్డు అడ్మిషన్ల షెడ్యూల్ విడుదల చేయకముందే కాలేజీలు ముందస్తు అడ్మిషన్లు చేపట్టొద్దని జూనియర్ కాలేజీల యాజమన్యాలకు సూచించింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు కూడా ఇంటర్ బోర్డు సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ ' ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోతరగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్‌లైన్‌లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. జోస్ట్ విధానం అమల్లోకి వస్తే.. ప్రైవేట్ జూనియర్ కాలేజీల్లో ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఫీజుల సంగతి ఎలా అనేది ప్రస్తుతం సమస్యగా మారే అవకాశం ఉంది. అదేవిధంగా నియంత్రణ ఉండాల్సి ఉంటుంది. ప్రైవేట్ కాలేజీలో ఇంటర్‌తో పాటు ఎప్‌సెట్, జేఈఈ మెయిన్, నీట్ కోచింగ్‌లు అదనంగా ఇస్తుంటారు. వీటికి ఫీజులు కూడా విద్యార్థులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ ఫీజుల విధానంపై త్వరలోనే ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను మార్చి 5 నుంచి మార్చి 24 వరకు నిర్వహించనున్నారు. అయితే ప్రథమ సంవత్సరం ప్రధాన పరీక్షలు మార్చి 19తో ముగియనుండగా.. ఫస్టియర్ ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 24తో ముగుస్తున్నాయి. అదేవిధంగా మార్చి 6 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సెకండియర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగియనుండగా.. ఒకేషనల్, బ్రిడ్జి కోర్సు పరీక్షలు మార్చి 25తో ముగుస్తున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగనున్నాయి.

# ఆలయాల సందర్శన వెనుక....

తిరువనంతపురం, ఫిబ్రవరి 13, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలయాల సందర్శనను ప్రారంభించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రముఖ ఆలయాలను సందర్శించనున్నారు. అందులో భాగంగా ఈరోజు ఆయన కేరళ చేరుకున్నారు. మూడు రోజులపాటు కేరళ తో పాటు కర్ణాటకలో ప్రముఖ ఆలయాలను సందర్శిస్తారు పవన్. ఆయన వెంట కుమారుడు అకిరా నందన్ కూడా ఉన్నారు. ఈరోజు హైదరాబాద్ నుంచి బయలుదేరిన పవన్ కళ్యాణ్ కొచ్చి విమానాశ్రయంలో దిగారు. అక్కడ నుంచి నేరుగా అగస్త్య మహర్షి ఆలయం, ఆశ్రమాన్ని సందర్శించారు. మూడు రోజులపాటు పవన్ దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శన ఉంటుంది. అయితే పవన్ ఆలయ సందర్శన వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు ప్రచారం నడిచింది. సనాతన ధర్మ పరిరక్షణకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తోనే ఆయన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్రచారం నడిచింది.అయితే దక్షిణాది రాష్ట్రాల్లోభారతీయ జనతా పార్టీకి పట్టు చిక్కడం లేదు. కర్ణాటకలో అధికారాన్ని చేజార్చుకుంది ఆ పార్టీ. తెలంగాణలో బలం పెంచుకుంది. వచ్చే ఎన్నికల్లో అధికారం దిశగా అడుగులు వేస్తోంది. అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ విషయంలో ప్రత్యేక ఆలోచనతో ముందుకెళ్తోంది. పొత్తుల ద్వారా అక్కడ అధికారాన్ని చేజిక్కించుకుంది. అయితే కేరళ తో పాటు తమిళనాడులో అయితే కనీస ప్రభావం చూపలేకపోతోంది భారతీయ జనతా పార్టీ. అందుకే అక్కడ హిందుత్వ వాదాన్ని తెరపైకి తేవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఆలయాల సందర్శన పేరుతో వ్యూహం రూపొందించినట్లు ప్రచారం నడుస్తోంది. అరెస్టులను స్వాగతించిన పవన్ తిరుమలలో వివాదం నేపథ్యంలో పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. హిందూ ధర్మ పరిరక్షణకు ఒక బలమైన వ్యవస్థ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అటు తరువాత ఏపీలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ సమావేశం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామిజీలు వచ్చారు. వారు కూడా హిందూ మత పరిరక్షణ గురించి మాట్లాడారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావాల్సిందేనని తేల్చి చెప్పారు. పవన్ ఎలాంటి డిమాండ్లు చేశారో.. వారు కూడా అటువంటి డిమాండ్లు చేశారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ దక్షిణ భారతదేశంలో ఆలయాల సందర్శనకు దిగడం వెనుక సైతం ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆలయాల సందర్శన సందర్భంగా పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. తన ఆలయాల సందర్శనతో పాటు తిరుమల లడ్డు వివాదంపై కూడా మాట్లాడారు. వెంకటేశ్వర స్వామికి కోట్లాదిమంది భక్తులు ఉన్నారని.. వారి మనోభావాలు దెబ్బతీయకుండా ఉండాలన్నదే తన అభిమతం అన్నారు. తిరుమల లడ్డులో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరమన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకూడదు అన్నదే తన బలమైన ఆకాంక్షగా చెప్పుకొచ్చారు. లడ్డు కల్తీ కి సంబంధించి కేసులో అరెస్టులు జరగడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఆలయాల సందర్శన తన వ్యక్తిగత పర్యటనగా అభివర్ణించారు. రాజకీయాలకు దీంతో సంబంధం లేదని తేల్చి చెప్పారు. కేవలం మొక్కు చెల్లించుకునేందుకు మాత్రమే తాను ఆలయాల సందర్శనకు వచ్చినట్లు స్పష్టత ఇచ్చారు పవన్ కళ్యాణ్.

## కుంభమేళకు హెలికాప్టర్ సేవలు

లక్నో, ఫిబ్రవరి 13, (న్యూస్ పల్స్) మహాకుంభమేళా ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు కోట్ల సంఖ్యలో వెళ్తున్నారు. ఇప్పటికే దాదాపు 42 కోట్ల మంది కుంభమేళాలో పాల్గొని.. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. అయితే.. దేశవిదేశాల నుంచి భక్తులు కుంభమేళాలో పాల్గొనేందుకు వస్తుండటంతో.. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లే దారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల అయితే.. వంద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందుకు వెళ్లే పరిస్థితి లేదని.. దాదాపు 300 కిలో మీటర్లు ట్రాఫిక్ జామ్ అవ్వడంతో.. చాలా మందిని వెనక్కి వెళ్లిపోవాల్సిందిగా భక్తులకు పోలీసులు సూచినలు చేస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంత భారీ ఎత్తున్న భక్తులు కుంభమేళా కోసం వెళ్తున్నారు.చాలా మంది మార్గమధ్యలోనే ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇరుక్కుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ప్రయాగ్‌రాజ్ ఏయిర్ పోర్టు నుంచి త్రివేణి సంగమం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ ఎకో టూరిజం డెవలప్‌మెంట్ బోర్డు, ఫ్లై ఓలా భాగస్వామ్యంతో ఈ హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. విమానం ద్వారా.. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే భక్తులు.. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా త్రివేణి సంగమానికి చేరుకోవడానికి వీలు లేకపోవడంతో హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. రోడ్డు మార్గంలో వెళ్తే.. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ కారణంగా గంటలకు గంటల సమయం పడుతోంది.ప్రయాగ్‌రాజ్ నుంచి నేరుగా త్రివేణి సంగమం వరకు ఏర్పాటు చేసిన ఈ హెలికాప్టర్ సేవలు మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం. ఎయిర్‌పోర్టులో దిగి 23.7 కిలో మీటర్ల దూరంలో ఉన్న త్రివేణి సంగమానికి హెలికాప్టర్‌లో డైరెక్టుగా వెళ్లాలంటే.. ఒక్కో ప్రయాణికుడు రూ.35 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులోనే హెలికాప్టర్ ఛార్జీ, బోట్ ట్రాన్స్‌పోర్ట్, ఇతర సేవలు కూడా ఇస్తారు. ఈ హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవాలంటే ముందుగానే ఫ్లై ఓలా వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ సేవలు అప్ అండ్ డౌన్ ఉంటాయి. రూ.35 వేలతో టిక్కెట్ బుక్ చేసుకుంటే.. ఎయిర్ పోర్ట్ నుంచి త్రివేణి సంగమానికి తీసుకెళ్లి.. పుణ్యస్నానాలు ఆచరించి, ఇతర కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత తిరిగి ఎయిర్ పోర్ట్‌కు తీసుకెళ్తారు.ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పలు ఘాట్లు ఉన్నప్పటికీ భక్తులు ఎక్కువగా త్రివేణి సంగమంలోనే పుణ్యస్నానాలు ఆచరించేందుకు మక్కువ చూపుతున్నారు. అందుకు కారణం ఏంటంటే.. మూడు నదులు(గంగా, యమునా, సరస్వతి) కలిసే ప్రదేశాన్నే త్రివేణి సంగమం అంటారు. హిందూ ధర్మ ఆచారం ప్రకారం సాగర మథనం జరిగిన సమయంలో ఇదే ప్రదేశంలో అమృతం వచ్చినట్లు భక్తులు విశ్వసిస్తారు. ఆ కారణంగానే ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు...

## తీరనున్న కమల్ కల...

చెన్నై, ఫిబ్రవరి 13, (న్యూస్ పల్స్) తమిళ సూపర్ స్టార్, విలక్షణ నటుడు కమల్ హాసన్ రాజ్యసభలోకి అడుగుపెట్టే సూచనలు కనిపిస్తున్నాయి. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పార్టీ కమల్‌ను రాజ్యసభకు నామినేట్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ ఏడాది జులైలో జరిగే రాజసభ్య ఎన్నికల్లో డీఎంకే తమ అభ్యర్థిగా కమల్‌ను ప్రతిపాదించే అవకాశం ఉంది. ఇప్పటికే తమిళనాడు మంత్రి పీకే సేకర్ బాబు కమల్ హాసన్‌తో ఆయన నివాసంలో బుధవారం భేటీ అయ్యారు. రాజ్యసభ అంశం గురించే వీరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాగా కమల్ హాసన్ మక్కల్ నిధి మయం(ఎంఎన్‌ఎం) పేరుతో రాజకీయ పార్టీ స్థాపించి.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఈ పొత్తులో భాగంగానే ఎంఎన్‌ఎంకు ఒక రాజ్యసభ సీటును కేటాయించనుంది డీఎంకే.ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే సమయంలో దేశ భవిష్యత్తు కోసం ఆలోచించి.. కూటమి కడుతున్నట్లు వెల్లడించారు. 2024 సమయంలో డీఎంకేకు మద్దతు ఇచ్చిన కారణంగా కమల్ హాసన్‌కు రాజ్యసభ సీటు ఇచ్చేందుకు గతంలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. జూన్‌లో మొత్తం ఆరు రాజ్యసభ సభ్యుల పదవీ కాలం ముగియనుంది. దీంతో జులైలో డీఎంకే తరఫున కమల్ హాసన్‌ను నామినేట్ చేయాలనే స్టాలిన్ ఆలోచనను మంత్రి సేకర్ బాబు, కమల్‌తో పంచుకున్నట్లు తెలుస్తోంది. మరి అన్ని అనుకున్నట్లు జరిగితే.. కమల్ హాసన్‌ను త్వరలోనే రాజ్యసభ ఎంపీగా చూడొచ్చు. కమల్ అభిమానులు కూడా ఆయనను ఎంపీగా చూడాలని ఆశపడుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. రాజకీయా పార్టీ పెట్టి 2021లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన కమల్ హాసన్ ఆయన పార్టీ పెద్దగా ప్రభావం చూపించలేదు. అలాగే అర్బన్ లోకల్ ఎలక్షన్స్ బరిలోకి దిగి 140 చోట్లా పోటీ చేస్తే.. ఒక్కచోట కూడా గెలుపొందలేదు. కానీ గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం డీఎంకేకు పూర్తి మద్దతు ఇచ్చిన కమల్.. ఆ పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. అనేక ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని దేశం కోసం డీఎంకేను గెలిపించాలని కోరారు. అప్పుడు కమల్ పడిన కష్టానికి ఇప్పుడు రాజ్యసభ సీటు ఇచ్చి గౌరవించాలని డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ భావిస్తున్నట్లు సమాచారం.

# బీసీ రిజర్వేషన్లు...

# తీర్మానం చేసి...కేంద్రంపై నెపం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామని కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. అయితే ఇటీవల అసెంబ్లీలో రేవంత్ ప్రసంగించినప్పుడు రాజ్యాంగసవరణ అని ప్రకటించారు. ఇది అందరికీ తెలిసిన విషయం. అలా తెలిసి కూడా బీసీ డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని ప్రకటించారు. అంటే చేసి చూపించాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి ఉంటే కులగణన చేపట్టి..యాభై శాతం రిజర్వేషన్ల పరిమితిని రాజ్యాంగంలో ఎత్తివేసి అమలు చేసేవారేమో కానీ ఇప్పుడైతే ఆ చాన్సు లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే ఆ వర్గం వారు తిరుగుబాటు చేసే ప్రమాదం ఉంది. అయితే తమ ప్రయత్నం తాము సిన్సియర్ గా చేస్తున్నామన్న భావన కల్పించేందుకు కులగణన చేపట్టారు. అలాగే బీసీ డెడికేటెడ్ కమిషన్ ను నియమించారు.కలగణన వివాదాస్పదంగా మారడంతో రీ సర్వేకు నిర్ణయం తీసుకున్నారు. పేర్లు నమోదు చేసుకోని మూడు శాతం మంది కోసం రీ సర్వే అని చెబుతున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో కులగణన నివేదికను ప్రవేశ పెట్టారు. రీ సర్వేతో వచ్చే సమస్యలను అధిగమించి కొత్తగా నివేదిక తయారు చేయాల్సి ఉంది. పదేళ్ల కిందట కేసీఆర్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో పోలిస్తే జనాభా తగ్గిపోయారని.. బీసీలను ఐదున్నర శాతం మేర తగ్గించారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. వీటన్నింటికీ చెక్ పెట్టేదుకు రీసర్వే నిర్వహిస్తున్నారు రీసర్వే కూడా పూర్తి అయిన తర్వాత అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ఆమోదించే అవకాశం ఉంది. అలా ఆమోదించిన వెంటనే రిజర్వేషన్లు వస్తాయా అంటే.. చాన్స్ లేదని చెప్పుకోవచ్చు. అలా కల్పిస్తే రిజర్వేషన్ల పరిమితి యాభై శాతం దాటిపోతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చెల్లవు. ఒక వేళ మొండిగా ఎన్నికల ప్రకటన ఇస్తే కోర్టు కేసుల్లో చిక్కుకుంటుందది. అసలు ఎన్నికలు జరగకుండా పోతాయి. అందుకే అసెంబ్లీలో నలభై రెండు శాతం రిజర్వేషన్ల తీర్మానం చేసి.. దాన్ని కేంద్రానికి పంపాలనుకంటున్నారు. ఆ తర్వాత జాతీయ నేతలందర్నీ కలిసి తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్లు 42 శాతం చేస్తున్నామని దానికి మద్దతు ఇవ్వాలి అడిగే అవకాశాలు ఉన్నాయి.అయితే కేంద్రం వద్ద ఇలాంటి తీర్మానాలు దాదాపుగా ప్రతి రాష్ట్రం నుంచి ఉన్నాయి. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో ఆయా తీర్మానాలను చేరిస్తే.. రిజర్వేషన్లు ఇవ్వొచ్చు. ఇలా చేయాలంటే రాజ్యాంగసవరణ చేయాలి. కేంద్రం అలాంటి ప్రయత్నం చేయదు. రాజకీయ అవసరాల కోసం పార్టీలు చేసే తీర్మానాలను పట్టించుకోవాల్సిన అవసరం ఉండదని అనుకుంటుంది. అందుకే కేటీఆర్ రేవంత్ ప్రభుత్వ తీరును తప్పు పట్టారు. కేంద్రంపై నెపం వేసి తప్పించుకుంటామంటే కుదరన్నారు. రిజర్వేషన్ల సంగతి తేలే అవకాశం లేదు. అందుకే ఓ వైపు ప్రయత్నాలు చేసి... రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు ఇద్దామని రేవంత్ రెడ్డి సవాల్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైతే స్థానిక ఎన్నికలను కులగణన రీ సర్వే కోసం ఆపుతున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన తర్వాత జాతీయ నేతల్ని కలిసి తమ ప్రయత్నాలు తాము చేశామని చెప్పుకుని స్థానిక ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది.

# కవిత ఒంటరి...



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,** ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో బీసీల్లో కాంగ్రెస్ పార్టీ మైలేజ్ వస్తుందని ఎమ్మెల్సీ కవిత ముందుగానే గ్రహించినట్లు ఉన్నారు. అందుకే కులగణనపై బీఆర్ఎస్ నుంచి ఎవరూ నోరు విప్పక ముందు నుంచే కవిత దానిపై స్పందిస్తున్నారు. కవిత యాక్షన్ ప్లాన్‌తో బీసీ ఓటు బ్యాంకు ఎక్కడ తనకు దూరమవుతుందో అన్న అనుమానంతో హడావిడిగా బీసీ ప్రజాప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తోంది పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వర్గంజ ఇప్పటికే బీసీ ఇష్యూతో ఎమ్మెల్సీ కవిత చాంపియన్‌గా అవతరించారని, సొంత పార్టీలోనే ఆమె పవర్ సెంటర్‌గా మారుతుండటం కేటీఆర్ వర్గానికి మింగుడు పడడంలేదని ఇంటర్నల్ టాక్. ఆ క్రమంలో ఆమెను ఒంటరిని చేయడానికి బీసీ అంశాన్ని ఎత్తుకుని ఆమెకు ఎజెండా లేకుండా చేయాలని కేటీఆర్ అండ్ కో భావిస్తున్నారంట.ఈ ఇష్యూతో అటు సీఎం రేవంత్ రెడ్డిని, ఇటు ఎమ్మెల్సీ కవితను ఎదుర్కోవచ్చని, ఇంకోవైపు బీసీల ఓటు బ్యాంకును ఆకర్షించవచ్చని కేటీఆర్ భావిస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఇంతకాలం బీసీ సంఘాలను పట్టించుకోని బీఆర్ఎస్.. ఇప్పుడు కులగణన అంశాన్ని టేకప్ చేసి తప్పులతడక అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తుంది. త్వరలో జిల్లాల స్థాయిలో బీసీ సభలను నిర్వహించాలని భావిస్తోంది. పూలే యునైటెడ్ ఫ్రంట్ పేరుతో గతేడాది జనవరి 30న ఒక సంస్థను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏడాది కాలంలో దాదాపు 80 బీసీ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కులాలవారీగా కూడా సంఘాల నేతలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇందిరా పార్కు దగ్గర నిర్వహించిన సభకు వివిధ కుల సంఘాల నుంచి మద్దతు లభించింది.పార్టీకంటే ముందే ఇష్యూను టేకప్ చేసిన కవిత ఈ అంశంలో పవర్ సెంటర్‌గా మారుతున్నారని కేటీఆర్ అనుమానిస్తున్నారంట. అందుకే ఆ అంశాన్ని టేకప్ చేసి కవితకు మాట్లాడే అవకాశం లేకుండా చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారంట. బీసీ ప్రజా ప్రతినిధులతో కేటీఆర్ నిర్వహిస్తున్న సమావేశాలకు ఆమెను ఆహ్వానించలేదు. త్వరలో బీసీ అంశంలో పార్టీ చేపట్టనున్న యాక్టివిటీని, జిల్లాల స్థాయిలో సభల నిర్వహణపై కేటీఆర్ రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారట.ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చినప్పటి నుంచి ఆమెను పార్టీ యాక్టివిటీస్‌లో అంతగా ఇన్వాల్ కానీయడం లేదని పార్టీలోని ఓ వర్గం చెబుతున్న మాట. పార్టీ సమావేశాలకు సైతం ఆమెను ఆహ్వానించడంలేదంట. ఒకవేళ పిలిచినా వేదికపై మాట్లాడేందుకు చాన్స్ ఇవ్వడంలేదంటున్నారు. కేటీఆర్ వ్యూహంలో భాగంగానే కులగణన విషయమై శాసనమండలిలో మాట్లాడేందుకు మధుసూదనాచారి, ఎల్ రమణ, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చారంట.అయితే బీసీ ఇష్యూలో పార్టీకంటే ముందుగానే కవిత చొరవ తీసుకుని డెడికేటెడ్ కమిషన్‌కు 33 పేజీల నోట్ ఇచ్చారని, సమస్యలను ప్రస్తావించారని ఆమె సన్నిహితులు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ఆమెకు కనీసం సమాచారం ఇవ్వకుండా, ఆహ్వానించకుండా బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులతో కేటీఆర్ సమావేశం అవుతుండటం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది.

# ఆ ప్రాంతాల్లో స్థలాలకు మంచి డిమాండ్

**నల్గోండప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,**తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి సర్కార్ పెద్దపీట వేస్తోన్న సంగతి తెలిసిందే. కేంద్రం సహకారంతో పలు జాతీయ రహదారుల విస్తరణకు చర్యలు తీసుకుంటుంది. తాజాగా రాష్ట్ర రహదారులపై కూడా ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో 4 లైన్ హైవేలు 1,151 కి.మీ., రెండు వరుసల (డబుల్ రోడ్లు) రహదారులు 12,836 కి.మీ., ఒక వరుస రహదారులు 16,013 కి.మీ. మేర అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కొత్తగా రెండు వరుసల రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం కొన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు 898 కిలోమీటర్ల మేర సింగిల్ రోడ్లు ఉండగా.. వాటిని డబుల్ రోడ్లుగా మార్చాలని రోడ్లు, భవనాల శాఖ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ఆవిర్భావం, కొత్త జిల్లాలు ఏర్పాటు తర్వాత జిల్లా, మండల కేంద్రాలకు మధ్య దూరం చాలా వరకు తగ్గింది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ రకాల పనులు, వ్యాపారాలు, విద్యార్థుల చదువుల నిమిత్తం జిల్లా కేంద్రాలకు మండల కేంద్రాలతో పాటు వాటి పరిధిలోని గ్రామాల నుంచి రాకపోకలు ఎక్కువయ్యాయి. ప్రధానంగా 10 వేల నుంచి 25 వేల వరకు జనాభా ఉన్న మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయి. అయితే చాలా మండలాల్లో సింగిల్ రోడ్లు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు నిర్మించాలని సర్కార్ భావిస్తోంది. వచ్చే నాలుగేళ్లలో వీటిని నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది.ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో 21.40 కి.మీ., ఆలేరులో 22.20 కి.మీ., భువనగిరిలో 20.90 కి.మీ. మేర నిర్మించనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని నారాయణఖేడ్‌లో 35.80 కి.మీ., దుబ్బాకలో 50.86 కి.మీ., నర్సాపూర్‌లో 39.00 కి.మీ. నిర్మించనున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని అచ్చంపేటలో 54.40 కి.మీ., గద్వాలలో 27.30 కి.మీ., అలంపూర్‌లో 36.80 కి.మీ. నిర్మించనున్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని వికారాబాద్‌లో 38 కి.మీ., పరిగిలో 22 కి.మీ మేర నిర్మించనున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డిలో 13.81 కి.మీ., కామారెడ్డిలో 6.76 కి.మీ. మేర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 88 కి.మీ., ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లిలో 52.73 కి.మీ., వేములవాడలో 44.80 కి.మీ., ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో 37.75 కి.మీ. మేర డబుల్ రోడ్లు నిర్మించనున్నారు కాగా, డబుల్ రోడ్ల నిర్మాణం పూర్తయితే.. ఆ ప్రాంతాల రూపురేఖలు మారిపోనున్నాయి. భూముల ధరలకు కూడా రెక్కలు రానున్నాయి.

## హాస్టల్ విద్యార్థి మృతి

**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో విషాదం జరిగింది. నేనావత్ దేవేందర్ (16) అనే పదవ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి చెందాడు. బుధవారం రాత్రి పడుకున్న విద్యార్థి తెల్లారైనా లేవకపోవడంతో హాస్టల్ సిబ్బంది పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొన్ని గంటల ముందే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. వసతి గృహంలో ఏదో జరిగిందని విద్యార్థి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మరోసారి మానవత్వం చాటిన మంత్రి కొలుసు పార్థసారధి..

నూజివీడు:ఫిబ్రవరి 13 రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చాట్రాయి మండలం పర్యటనకు రోడ్డు మార్గంలో వెళుతుండగా నూజివీడు పట్టణ ఎమ్, ఆర్, అప్పారావు కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో పడి ఉన్న రావిచర్ల గ్రామానికి చెందిన బి, చిన్నారావు ను పరామర్శించిచారు. మెరుగైన వైద్యం అందించి తన ద్విచక్ర వాహనాన్ని పూర్తిగా బాగుచేసి ఇంటికి పంపించాలని తెలుగుదేశం

# డంపింగ్ యార్డ్ వద్దంటూ ఆందోళన

**మెదక్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,** ప్యారానగర్ డంపింగ్ యార్డ్ ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకొని తీరుతామని గుమ్మడిదల రైతులు పోరుబాట పట్టారు. మండలంలోని, ప్యారానగర్ దగ్గరలో ఉన్న 152 ఎకరాల భూముల్లో డంపింగ్ యార్డ్ పెట్టాలని జిహెచ్ఎంసి నిర్ణయించడంతో, రైతులలో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.గుమ్మడిదలలోని అన్ని గ్రామాల్లో రైతులు మంచి కూరగాయలు పండిస్తుంటారు. ప్రతిరోజు ఈ మండలంలోని గ్రామాల నుండి సుమారుగా 20 టన్నుల కూరగాయలు బోయిన్పల్లి, కూకట్ పల్లి, షాపూర్ నగర్, మూసాపేట్ మార్కెట్ లకు వెళ్తుంటాయి. సుమారుగా 2 వేల లీటర్ల పాలు కూడా ఇక్కడి రైతులు ప్రతిరోజు ఉత్పత్తి చేస్తున్నారు.డంపింగ్ యార్డ్ చేపట్టడం వలన తమ ప్రాంతంలో గాలి, నీరు కాలుష్యం అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డ్ ని ఎలాగైనా అడ్డుకుంటామని మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహిళా రైతులు, యువ రైతులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారుడంపింగ్ యార్డ్ విషయంలో కల్పించుకోవాలని రైతులు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు పోస్ట్ కార్డ్స్ పంపాలని నిర్ణయించారు డంప్ యార్డ్ చేపట్టడం వలన, తమకు ఏ విధంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయో వివరిస్తూ, డంప్ యార్డ్ వేరే ప్రాంతాలకు తరలించాలని వారు ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రిని కోరనున్నారు. ఇక్కడి రైతులు, జిల్లాలోని కాంగ్రెస్ లీడర్ల సహాయంతో, ముఖ్యమంత్రిని స్వయంగా కలవటానికి కూడా తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇవేవి తమకు పట్టనట్టుగా, డంప్ యార్డ్ సైట్ కు రోడ్డు వేస్తున్నారు. జీహెచ్ ఎంసీ అధికారులు ఫారెస్ట్ ల్యాండ్ లో ఉన్న చెట్లు నరికి, డంప్ యార్డ్ కు రోడ్డు వేయటం గమనార్హం. తాము గ్రామాలకు రోడ్లు వేసుకోవటానికి అనుమతి ఇవ్వని అటవీ శాఖ అధికారులు, జీహెచ్ ఎంసీ చెట్లు కొట్టి రోడ్డు వేసుకోవడానికి ఎలా అనుమతి ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జీహెచ్ ఎంసీ చేస్తున్న పనులను రైతులు అడ్డుకోకుండా, అక్కడ పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి తమ పని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు.గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు ఐక్య కార్యాచరణ సమితి (జేఏసీ)ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ర్యాలీ. ప్యారానగర్ డంపింగ్ యార్డ్ కి వ్యతిరేక పోరాటం పేరుతో ర్యాలీ నిర్వహించిన గ్రామస్తులు ర్యాలీలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, గ్రామ యువకులు రైతులు. మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదలాతో మండల కేంద్రంలో వీధి వీదికి ర్యాలీ నిర్వహించారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల రైతులకు అటవీ లోని వన్యాప్రానులకు తీవ్ర నష్టం అంటూ నినాదాలు చేస్తున్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ నుండి ప్రజలను కాపాడాలని భవిష్యత్తు తరాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఏక వాక్య తీర్మానం పేరుతో డంపింగ్ యార్డ్ కి వ్యతిరేకంగా పోస్టల్ బాక్స్ ఏర్పాటు . డంపింగ్ యార్డ్ నిర్మూలించే వరకు ఉద్యమం ఆపమని తేల్చి చెబుతున్నారు.

# హైదరాబాద్ లో ఆఫీస్ స్పేస్ కు ఫుల్ డిమాండ్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13,** అంతర్జాతీయ సంస్థల నుంచి డిమాండ్ పెరుగుతుండడం, పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతున్న తరుణంలో హైదరాబాద్ లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ అంచనాలకు మించి పెరిగిపోతుందని.. రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సర్వీసెస్ సంస్థ ? సీబీఆర్ఈ వెల్లడించింది. ఈ సంస్థ హైదరబాద్ సాఫ్ట్వేర్ ఎంటర్ప్రైసెస్ అసోషియేషన్ సంయుక్తంగా విడుల చేసిన నివేదికలో.. దేశీయంగా మిగతా నగరాలతో పోల్చితే ఆఫీస్ స్పేస్ కు హైదరాబాద్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా మారిందని ఈ నివేదిక వెల్లడిస్తోంది. రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇలానే పెరుగుతూ.. 2030 నాటికి 20 కోట్ల చదరపు అడుగులకు చేరుకుంటోందని వెల్లడించింది. ప్రస్తుతం నగరంలో 1.37 కోట్ల చదరపు అడుగుల మేర ఆఫీస్ స్పేస్ వినియోగంలో ఉన్నట్లు తెలిపిన ఈ నివేదిక.. గత పదేళ్లతో పోల్చితే దాదాపు మూడు రెట్ల ఆఫీస్ స్పేస్ హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చినట్లు తెలిపిందిప్రస్తుతం దేశంలో ఐటీ సహ ఇతర విభాగాల్లో అనేక సంస్థలున్న బెంగళూరు, దిల్లీ, చెన్నై వంటి నగరాల కంటే హైదరాబాద్ వైపు ఇంటర్నేషనల్ సంస్థలు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు తెలిపిన సీబీఆర్ఈ నివేదిక.. ప్రధాన నగరాల్లో ఉన్న ఆఫీసు స్థలంలో హైదరాబాద్ వాటా 15%గా ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో 18శాతం గ్రీన్ సర్టిఫైడ్ ఆఫీస్ స్టాక్ గా పేర్కొంది. హైదరాబాద్ నగరంలో 2024లో 1.23 కోట్ల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ బుకింగ్ అయ్యింది. ఇందులో.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డాటా అనలటిక్స్ వంటి రంగాలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంట్ కు తీసుకున్నట్లు వెల్లడైంది. మొత్తంగా టెక్నాలజీ సంస్థల వాటానే 31% గా ఈ నివేదిక వెల్లడించింది. గతంలో ఐటీ రంగాలకు చెందిన సంస్థల నుంచి 30- 35 శాతం డిమాండ్ ఉంటుండేది. కానీ.. ఇప్పుడు ఇతర రంగాల నుంచి సైతం పోటీ ఎక్కువ అవుతుండడం, ఆయా రంగాల సంస్థలు ఎక్కువగా ఆఫీస్ స్పేస్ రెంటు కు తీసుకుంటుండడంతో ఐటీ సంస్థల వాటా తగ్గిపోతున్నట్లు నివేదిక తెలిపింది. మొత్తంగా హైదారాబాద్ నగరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మా, బయో టెక్నాలజీ, ఫైనాన్స్ రంగాల సంస్థలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టేందుకు, ఇక్కర అద్దెలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు ఎక్కువగా ఏర్పాటవుతున్నాయి. రెండేళ్ల కాలంలోనే ఈ సంస్థల ఆఫీస్ స్పేస్ వినియోగంలో 12శాతం వృద్ధి రేటు నమోదైంది. గతేడాది ఆఫీస్ స్పేస్ తీసుకున్న మొత్తం సంస్థల్లో బీసీసీల వాటానే 43% గా ఉండడం ఆశ్చర్యపరుస్తోంది. ఈ సంస్థల ఏర్పాటులో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ రెండో స్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. జీసీసీల్లో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా, హైదరాబాద్ నగరం రెండో స్థానంలో ఉంది. గత ఏడాదిలో 53 లక్షల చదరపు అడుగుల ఆఫీసు స్థలాన్ని జీసీసీలు అద్దెకు తీసుకున్నాయి.

రానున్న ఐదేళ్లల్లో హైదరాబాద్ ఆఫీస్ స్పేస్ గిరాకీ 1.5 రెట్లు పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేస్తోంది. ఈ స్థాయిలో ఆఫీస్ స్పేస్ పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రధాన కారణమని విశ్లేషించిన నివేదిక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చోరవతోనే ఇది సాధ్యపడుతోందని ప్రశంసించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధిపై నిరంతరం దృష్టి సారించడంతో పాటు, ఏఐ, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో పెరుగుతున్న పెట్టుబడులతో హైదరాబాద్ కు ఈ డిమాండ్ ఏర్పాటినట్లు తెలుపుతోంది. అలాగే.. ఇక్కడి బలమైన ఎ/ఎమా పర్యావరణ వ్యవస్థ, నైపుణ్యం కలిగిన యువత లభిస్తుండడంతో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ఏర్పాటు సాధ్యమవుతోందని తెలిపింది. పైగా నగరంలో తక్కువ ధరల్లోనే అద్భుతమైన స్పేస్ అందుబాటులోకి రావడంతో పాటు ఇక్కడి వసతులు, వనరులు పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా పనిచేస్తున్నట్లు నివేదిక తెలిపింది.

# తెలంగాణ చిన్నమ్మ.. సుష్మా స్వరాజ్

# -నేడు ఆమె జయంతి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కొండంత ధైర్యంగా నిలిచి తెలంగాణ గడ్డ పై బలిదానాలు వద్దు అంటూ తన స్వరాన్ని తెలంగాణ స్వరంగా పార్లమెంటులో వినిపించి రాష్ట్ర ఏర్పాటుకు ముఖ్యపాత్ర శ్రీమతి సుస్మస్వరాజ్ పోషించి తెలంగాణ చిన్నమ్మగా మారారు.

సుష్మా స్వరాజ్ ఫిబ్రవరి 14, 1952న హర్యానాలోని అంబాలా కంటోన్మెంట్‌లో పంజాబీ బ్రాహ్మణ కుటుంబంలో హర్దేవ్ శర్మ మరియు శ్రీమతి లక్ష్మీ దేవి దంపతులకు జన్మించారు.ఆమె తండ్రి ప్రముఖ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడు. ఆమె తల్లిదండ్రులు పాకిస్తాన్‌లోని లాహోర్‌లోని ధరంపుర ప్రాంతానికి చెందినవారు.ఆమె అంబాలా కంటోన్మెంట్‌లోని సనాతన ధర్మ కళాశాలలో విద్యనభ్యసించారు మరియు సంస్కృతం మరియు రాజకీయ శాస్త్రంలో మేజర్‌లతో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆమె చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించారు . హర్యానా భాషా విభాగం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో ఆమె వరుసగా మూడు సంవత్సరాలు ఉత్తమ హిందీ స్పీకర్ అవార్డును గెలుచుకుంది. సుష్మా స్వరాజ్ కఠినమైన శాఖాహారి.

భారతీయ జనతా పార్టీకి చెందిన మహిళా నాయకురాలు. కేంద్రమంత్రిగాను, ఢిల్లీ ముఖ్యమంత్రిగాను పనిచేసిన సుష్మాస్వరాజ్ వర్తమాన భారతదేశ మహిళా రాజకీయ నేతలలో ప్రముఖురాలు. 1970లో రాజకీయ రంగప్రవేశం చేసిన సుష్మా విద్యార్థి సంఘం నాయకురాలిగా ఉంటూ ఇందిరా గాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి 1977లో తొలిసారిగా హర్యానా రాష్ట్ర శాసనసభలో కాలుపెట్టారు. అదే సంవత్సరంలో కేంద్రంలో ఏర్పాటైన జనతా ప్రభుత్వంలో స్థానం సంపాదించారు. 1996, 98లలో వాజపేయి మంత్రివర్గంలలో కూడా ఈమెకు చోటు లభించింది. 1998లో ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2014 మే 26 నాడు నరేంద్రమోడి కేబినెట్‌లో కేంద్రమంత్రిగా నియమితులైనారు. సుష్మాస్వరాజ్ భర్త స్వరాజ్ కౌశల్ ప్రముఖ న్యాయవాది, మిజోరాం గవర్నరుగా పనిచేశారు.స్వరాజ్ ఆగస్టు 6, 2019 రాత్రి గుండెపోటుతో గుండెపోటుకు గురై మరణించారు. మరుసటి రోజు ఢిల్లీలోని లోధి శ్మశానవాటికలో పూర్తి ప్రభుత్వ గౌరవాలతో ఆమె అంత్యక్రియలు జరిగాయి.

ఆమెకు 2020లో మరణానంతరం ప్రజా వ్యవహారాల రంగంలో భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మవిభూషణ్ లభించింది.

# తెలుగు సినీ 'హాస్యనట చక్రవర్తి' రాజబాబు -నేడు ఆయన వర్ధంతి



రాజబాబు కు వారి తల్లిదండ్రులు పెట్టిన పేరు అప్పలరాజు. సినిమా రంగంలో 'రాజబాబు ' గా మారి అలాగే స్థిరపడిపోయారు. తన దైన హాస్యశైలి సినిమారంగానికి అందించారు. ఇంకా సుదీర్ఘ సినిమా యాత్ర చేయవలసి ఉండింది. అయితే, క్యాన్సర్ తో ఆయన 45ఏళ్ళ ప్రాయంలోనే మరణించారు.

రాజబాబు చివరి క్షణాలు సొంత సినిమా విషాద సన్నివేశమొకటి నడిచొచ్చినట్లుంటుంది. ఆసుపత్రిలో ఉదయమే తెల్లచొక్కా వేసుకున్నాడు. అన్నివేళ్లకి ఉంగరాలు ధరించాడు. పక్కనే ఉన్న అమ్మకి, 'నేను బాగున్నాను. మళ్లీ సినిమాల్లోకి వెళ్తాను. నువు ఇంటికి వెళ్లమ్మా,' అని పేపర్ మీద రాసి చూపించాడు. ఆమె ధైర్యంగా ఇంటికి వెళ్లింది. అర గంటలోనే రాజబాబు చనిపోయినట్లు సమాచారం వచ్చింది.

కష్టాలు సుఖాలు ఆయన్ని వెంటాడుతూ వచ్చాయి. మద్రాసు టి నగర్ లో ఒక చోట ఎపుడో ఒక రోజున ఐదు రుపాయల సాయం కోసం గంటల తరబడి నిలబడ్డాడు. సినిమాల్లో విజయవంతమయిన తర్వాత, ఖరీదైన కారులో ఆదారిన వెళ్లూ ఆచోటును చూపించి ఆవేదనం చెందేవాడని చెబుతారు.

రాజబాబును నటనలో అనుకరించడం చాలా కష్టం. ఆయన హావభావాలు అనితరం సాధ్యం. మాటతీరు, బాడీ లాంగ్వేజీ గొప్పగా ఉంటాయి. అవెవరికీ కాపీ కాదు. ఆయనకు ఇన్ స్పిరేషన్ రేలంగి అని చెబుతారు. రేలంగి,రమణారెడ్డి, రాజబాబులు తెలుగు హాస్య నటత్రయం. ద్వంద్వార్థాల డైలాగులతో, కించపరిచే విధంగా కాకుండా ఈ ముగ్గురు నటనలో హాస్యం పండించిన వారు. వాళ్ల కాలం తెలుగు చలన చిత్రహాస్యానికి స్వర్ణయుగం.

రాజమండ్రిలో పుణ్యమూర్తుల ఉమామహేశ్వర రావు , రమణమ్మ దంపతులకు రాజబాబు 1937 అక్టోబర్ 20వ తేదీన జన్మించారు. ఇంటర్ మీడియట్ తర్వాత టీచర్ ట్రైనింగ్ కూడా పూర్తిచేసి, తెలుగు టీచర్ గా ఉద్యోగంలో చేరారు. హైస్కూలు రోజుల్లోనే ఆయన నాటకాల్లో నటించే వారు. బుర్రకథ కూడా చెప్పేవారు.బుర్రకథని నిడదవోలు అచ్యుత రామయ్య దగ్గిర నేర్చుకున్నారు. తెలుగుటీచర్ గా పనిచేస్తున్నా నటుడిగా ఆయన జీవిస్తూ వచ్చారు.

కుక్కపిల్ల దాక్కుంది , నాలుగిళ్ళ చావడి , అల్లూరి సీతారామరాజు నాటకాల్లో రాజబాబు వేసిన పాత్రలు , నటనా ప్రతిభ చూసిన డాక్టర్ గరికపాటి రాజారావు ఆయనను 1960లో మద్రాస్ కు ఆహ్వానించారు.

దర్శకుడు అద్దాల నారాయణరావు తీసిన 'సమాజం ' చిత్రంలో హస్య నటుడి పాత్ర పోషించే అవకాశం దొరికింది. ఈచిత్రంలో హస్య బ్రహ్మ రేలంగి కూడా నటించారు.

తొలిప్రయత్నం విజయవంతంకాలేదు. అయినా సరే రాజబాబు నిరుత్సాహపడలేదు. తర్వాత ఆకాశరామన్న, కులగోత్రాలు చిత్రాలలో నటించాడు. వాటికి కూడా గుర్తింపు రాలేదు.

తర్వాత 'తోటలో పిల్ల , కోటలో రాణి' (1964 నవంబర్ 22) చిత్రంలో మంచి అవకాశం వచ్చింది. దర్శకుడు జివి విశ్వనాథం ఇందులో వాణిశ్రీ సరసన నటించే అవకాశం కల్పించారు. ఈ చిత్రం రాజబాబు జీవితాన్ని కొత్తమలుపు తప్పింది.

సుమారు 20 సంవత్సరాల పాటు చిత్ర రంగంలో ఉన్నారు. 589 చిత్రాల్లో నటించారు. అనేక మంది నటీమణులతో ఆయన నటించినా, రమా ప్రభతో ఆయన కాంబినేషన్ సూపర్ హిట్టయింది. చాలా సినిమాలను ఈ జంటకోసం తీసేవారు. సినిమా కొనేవాళ్లు, రాజబాబు రమా ప్రభ ఇందులో ఉన్నారాఅని అడిగే వారట. ఆరోజుల్లో అక్కినేని నాగేశ్వరరావు, ఎన్టీ రామరావులకు ఎంత డిమాండ్ ఉండిందో అంతే డిమాండ్ రాజబాబుకు ఉండింది. పెద్ద పెద్ద నిర్మాతలు కూడా ఆయన కాల్ షీట్స్ కోసం ఎదరుచేసే వారు. హస్యనటుల్లో ఎవరూ తీసుకోనంత ఎక్కువగారెమ్యూనరేషన్ తీసుకునే వారు. ముందు రాజబాబు బుక్ చేసుకున్న తర్వాతే హీరోలతో నిర్మాతలు డేట్స్ ఖరారుచేసుకునేవారు. ఆరోజులలో హీరోలకి కూడా రాజబాబు భోరసా.

బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్ పతాకం పై 'ఎవరికీ వారే యమునా తీరే ', మనిషి రోడ్డున పడ్డాడు ' వంటి చిత్రాలు నిర్మించి హీరోగా వేసారు. ఈ సినిమాలను ఎందుకు తీశాడో తెలుసా? తనకిష్టమయిన పాత్రలు సృష్టించుకుని నటించేందుకు ఈ చిత్రాలు తీశాడు. ఇవి ఫెయిలయినపుడు'ఫెయిలయింది నా చిత్రాలు గాని, నా టాలెంట్ కాదు,' అని ధీమా చెప్పిన వాడు రాజబాబు.అయితే పేర్లకు తగ్గట్టుగానే సొంత సినీమాలు దెబ్బతీసాయి. ఎవరు చిరంజీవులు అనే పేరుతో ఒక సినిమా తీయాలనుకున్నారు. అది కార్యరూపం దాల్చే లోపే మృత్యువు ఆయనను కభళించింది. ఆయన మద్యపానానికి బాగా బానిస అయ్యారు.దీ ని వల్లే క్యాన్సర్ వచ్చిందని చెబుతారు. తల్లితండ్రులను హైదరాబాద్ కు మార్చి, తాను హైదరాబాద్, మద్రాసుల మధ్య తిరుగుతూ వచ్చాడు.అందుకే ఆయన క్యాన్సర్ చికిత్స హైదరాబాద్ లో జరిగింది.

గొంతుక్యాన్సర్ తో గొంతు పోయింది, చెప్పాలనుకున్నది కాగితం మీద రాసి చెప్పేపరిస్థితి వచ్చింది.చివర హైదరాబాద్ లోని మధర్ థెరీసా ఆసుపత్రిలో చేర్చారు. అక్కడే 1983 ఫిబ్రవరి 14న ఆయన చనిపోయారు. తాతామనవడు చిత్రంలో నట దిగ్గజం ఎస్వీ రంగారావు , అంజలీ దేవి మనవడి పాత్రలో రాజబాబు నటన హైలెట్. ఇల్లు ? ఇల్లాలు చిత్రంలో రాజబాబు ? రమాప్రభ జంట పై చిత్రించిన ' వినరా సూరమ్మ కూతురు మొగుడా ' పాట తెలుగునాట ఓ ఊపు ఊపేసి, చిరస్మరణీయం గా నిలిచింది.

భీష్మ , చిట్టి తమ్ముడు , నవరాత్రి , పరమానందయ్య శిష్యుల కథ, గూడచారి 116, సాక్షి , బందిపోటు దొంగలు , బంగారు పిచ్చుక , రాజబాబు , ఏకలవ్య, కోడలు దిద్దిన కాపురం , ప్రేమనగర్ , జీవన జ్యోతి , ఇలా 589 సినిమాల్లో రాజబాబు నటించారు. బెస్ట్ కమెడియన్ గా 8 నంది అవార్డులు,16 ఫిలిం ఫేర్ అవార్డులు పొందారు. ఇందులో 13 వరసవచ్చాయి.

రాజబాబు, లక్ష్మీ అమ్ములు దంపతులకు నాగేంద్రబాబు , మహేష్ బాబు సంతానం. లక్ష్మీ అమ్ములు మహాకవి శ్రీశ్రీ మరదలు. రాజబాబు సోదరులు చిట్టిబాబు , అనంత్ సినీమాల్లో , టివి సీరియల్స్ లో రాణిస్తున్నారు.

రాజబాబు సినీమాల్లో సంపాదించడంతో పాటూ దానధర్మాలు కొదవలేకుండా చేసారు. పెద్ద పెద్ద హీరోలే చేయని దాతృత్వం ఆయనిది. రాజమండ్రిలో ఇప్పుడు వై జంక్షన్ గా పిలిచే ప్రాంతంలో తహసిల్దార్ క్వార్టర్ ని ఆనుకుని ఉన్న స్థలంలో పారిశుద్ధ్య కార్మికులకు ఇళ్ళు కట్టించి ఇచ్చారు. ఎంతో మంది సొంత ఖర్చుతో చదివించాడు.ఎందరికో పెళ్లిళ్లు చేశాడు.

కోరుకొండలో జూనియర్ కాలేజి నిర్మాణానికి భూరి విరాళమిచ్చి, ఎందరో పేద విద్యార్థులు చదువుకోడానికి బాట వేశారు. ఈ కాలేజీని డిగ్రీ కాలేజీగా మార్చాలని ఆయన గలగన్నారు. అయితే అది నెరవేరకుండానే చనిపోయారు. తన పుట్టిన రోజు అక్టోబర్ 20 న అనేక మంది ప్రముఖులను సన్మానించేవారు.

## కూటమి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై హత్యాయత్నం

## బుధవారం అర్ధరాత్రి క్షణ క్షణం ఉత్కంఠ

## - ఏలూరు త్రీ టౌన్ స్టేషన్లో చింతమనేని డ్రైవర్ ఫిర్యాదు

ఏలూరు బుధవారం రాత్రి వట్లురు లో ఒక వివాహానికి హాజరై తిరిగి వస్తున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కార్ కు ఉద్దేశ్య పూర్వకంగా వైకాపా నేత అబ్బయ్య చౌదరి, అతని అనుచరులు తమ కార్ ను అడ్డు పెట్టి గొడవను సృష్టించారని ఎమ్మెల్యే డ్రైవర్ పోలీసులకు పిర్యాదు చేసాడు. కారు అడ్డం తీయాలంటూ చింతమనేని డ్రైవర్ కోరాడు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, డ్రైవర్ సుధీర్, గన్ మెన్ రవీంద్ర పై ఐరెన్ రాడ్ తో కర్రలతో దాడి చేసారు. ఘటన విషయం తెలియడంతో అర్ధరాత్రి వేళలో సైతం దెందులూరు నియోజకవర్గంలోని దాదాపు 80 గ్రామాల నుంచి దుగ్గిరాల క్యాంపు కార్యాలయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు.

## మహాశివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకే పెద్దపీట

### ప్రతి భక్తునికి పూర్తి సంతృప్తికరమైన దర్శనమయ్యేవిధంగా చూసేలా చర్యలు తీసుకుంటున్నాము.

### కోటప్పకొండ లో ఘనంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం.

### కోటప్పకొండ లో జరిగే శివరాత్రి వేడుకలు ప్రభలతో ప్రభవిల్లెల ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నాం

### కోటప్పకొండ మహా శివరాత్రి మహోత్సవాలపై సమీక్షా సమావేశం



అమరావతి,రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కోటప్పకొండ మహా శివరాత్రి మహోత్సవాలపై సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, , చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నరు.

ఎన్నికల నియమావళి అమలులో ఉండటం వల్ల కోటప్పకొండలో భౌతికంగా సమావేశం నిర్వహించకుండా, సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. భక్తుల భద్రత, వసతులు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నదానం, వైద్య సదుపాయాలు, పండుగ ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సహచర మంత్రి తో పల్నాడు జిల్లా ఎమ్మెల్యే లకు సూచనలు ఇచ్చారు.

భక్తుల భద్రత ప్రాధాన్యం

శివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే కారణంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య సహాయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక అదనపు పోలీసు బలగాలను మోహరించి, భద్రతా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రముఖ విఐపిల రాకపోకలు పై ప్రత్యేక యాత్రికులకు అసౌకర్యం కలగకుండా, విఐపిల రాకపోకలు సజావుగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయం చేశారు.

## ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తో దేవాదాయ శాఖ మంత్రి కీలక సమీక్షా సమావేశం



అమరావతి వచ్చే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ కు సంబందించిన కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ భేటీలో దేవాదాయ సెక్రటరీ వినయ్ చంద్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ మరియు శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాధిపతులు పాల్గొన్నారు.

## మేడ్చల్ శ్రీ చైతన్య పాఠశాలలో పర్నిచర్ ధ్వంసం

**మేడ్చల్ ప్రజాబలం ప్రతినిధి**మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. మృతి చెందిన అఖిల కుటుంబానికి న్యాయం చేయాలంటూ బీజేవైఎం, ఎస్ఎఫ్ఐ నేతలు కార్యకర్తలు ధర్నాకు దిగారు. పాఠశాలలోకి చొరబడి ఫర్నిచర్ ధ్వంసం చేసారు. పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అఖిలవది ఆత్మహత్య కాదు..శ్రీ చైతన్య హత్య అని అన్నారు. విద్యార్థిని కుటుంబానికి 5 కోట్లు నష్టపరహారం చెల్లించాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. జిల్లా విద్యాధికారి దిగి రావాలని నినాదాలు చేసారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## స్వామిమలై శ్రీ స్వామినాథ స్వామి వారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

### షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రకు శ్రీకారం

### కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి అమరావతి



ఆది ప్రణవనాదం ఓం కార మంత్ర రహస్యాన్ని సృష్టికి అందించిన క్షేత్రం.. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో ఐదవ క్షేత్రం స్వామిమలై. అక్కడ కొలువైన శ్రీ స్వామినాథ స్వామి వారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక యాత్రలో భాగంగా గురువారం తంజావూరు సమీపంలోని స్వామిమలైని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కన్నన్ గురుకల్... సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. పంచ హారతులతో హారతి ఇచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ధ్వజస్థంభానికి మొక్కారు. స్వామినాథ స్వామికి అత్యంత ప్రీతిపాత్రమైన కంద షష్టి కవచ పారాయణంలో పాల్గొన్నారు.పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుమారుడు అకీరా నందన్, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ఆనంద్ సాయి ఈ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

శ్రీ స్వామినాథ స్వామి దర్శనానంతరం ఆలయంలో వెలసిన ఆదిదంపతులు శ్రీ సుందరేశ్వరన్ స్వామి, మీనాక్షి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పవన్ కళ్యాణ్ కి డిప్యూటీ కమిషనర్ ఉమా దేవి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

## సికింద్రాబాద్ అవినాష్ కళాశాల ఎదుట ఆందోళనకు దిగిన విద్యార్థి సంఘాలు

**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి**అవినాష్ కళాశాల ఎదుట విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. ఇటీవల కళాశాలలో ఇద్దరు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. అకారణంగా రాహుల్ ను కళాశాల నుండి తొలగించారని విద్యార్థి సంఘాలు అందోళనకు దిగాయి. వెంటనే కళాశాల యాజమాన్యం రాహుల్ ను తిరిగి చేర్చుకోవాలని డిమాండ్ చేసారు. కళాశాల వద్ద భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేపారు. .. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసారు.

## గంపలగూడెం మండలం అనుము లంక గ్రామాన్ని రెడ్ జోన్ గా ప్రకటించిన అధికారులు

తిరువూరు గంపలగూడెం మండలం అనుము లంక గ్రామాన్నిఅధికారులు రెడ్ జోన్ గా ప్రకటించారు. జిల్లా పశువర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు, వెటర్నరీ సిబ్బందికి కలిసి పౌల్ట్రీ ఫామ్ లో మృత్యువాత చెందిన కోళ్లను శాంపిల్ను సేకరించి మధ్యప్రదేశ్ లో ఉన్న భోపాల్ పరిశీలన కేంద్రానికి టెస్టులకు పంపించారు. అలాగే తిరువూరు ప్రాంతంలో ఉన్న ఊటుకురు,నెమలి,కొత్తపల్లి, రాజవరం ఉన్న చెక్ పోస్ట్ ల వద్ద అధికారులను నియమించి కోళ్ల ఫామ్ వెహికల్ ఆంధ్ర నుంచి తెలంగాణకు తెలంగాణ నుంచి ఆంధ్రకు రవాణ ను నివారించారు. గంపలగూడెం, ఏ కొందూరు, విస్సన్నపేట, తిరువూరు మండల్ లో ఉన్న చికెన్ షాపులకు కోళ్ళు ను సప్లై చేయడానికి వస్తున్న కోళ్ల వాహనాలను అనుమతించడంలేదని చెక్ పోస్ట వద్ద అధికారుల నియమించి తగు చర్యలు చేపట్టారు..

## ఏలూరులో మనిషికి బర్డ్ ఫ్లూ అంటూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం

### అవాస్తవలతో అలజడి సృష్టించవద్దు..జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరులో మనిషికి బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించాయంటు వచ్చిన వార్తలను కలెక్టర్ వెట్రి సెల్వీ ఖండించారు. అసత్య ప్రచారాలు చేస్తున్నారని , సరైన నిర్ధారణ లేకుండా ఎవరైనా అసత్య ప్రచారాలతో ప్రజల్లో అలజడి సృష్టించవద్దని హితవు పలికారు

## బాదంపూడి లో బర్డ్ ఫ్లూ నిర్ధారణ అధికారులు అప్రమత్తం

ఏలూరు ఉంగుటూరు మండలం బాదంపూడిలో ఒక పౌల్ట్రీల్లో ఇటీవల కోళ్లు మృతి చెందాయి. వాటి నమూనాలను ల్యాబ్ కు పంపితే బర్డ్ బ్లూ శాంపిల్స్పాజిటివ్ గా నిర్ధారణ అయింది. దాంతో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ సత్వర చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ తో కమాండ్ కంట్రోల్ రూమ్ 9966779943 నెంబర్ ఏర్పాటు చేసారు. ఎక్కడైనా పౌల్ట్రీ ఫారాల్లో కోళ్లు మృత్యువాత పడుతూ ఉంటే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు తెలియ చేయాలంటూ టోల్ ఫ్రీ నెంబర్ ని ఏర్పాటు చేయడంతో పాటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ని కూడా ఏర్పాటుచేశారు. బర్డ్స్ ఫ్లూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ప్రజలకు వివరించేలాగా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎమ్మెల్సీ పోటీకి బీఆర్ఎస్ నై..?

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణలో ఒక గ్రాడ్యు యేట్ రెండు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు పోటీ చేస్తున్నా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం ఎమ్మెల్సీ ఫైట్‌కు దూరంగా ఉంటోంది. దీంతో కారు పార్టీకి ఏమైంది? ఎందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదనే చర్చ మొదలైంది. రేవంత్ ప్రభుత్వం అన్నింట్లో విఫలమైందని, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఫెయిల్ అయ్యిందని విమర్శిస్తున్న బీఆర్ఎస్ పార్టీ. ఎందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నది మాత్రం అంతుచిక్కడం లేదట. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు చాలా కోపంగా ఉన్నారని చెబుతున్నారు గులాబీ బాస్. ఉపఎన్నికలు వస్తే బీఆర్ఎస్‌దే విజయమంటు న్నారు. తాను కొడితే మామూలుగా ఉండదని వార్నింగ్ కూడా ఇచ్చారు. గులాబీ దళపతి మాటలు విన్న బీఆర్ఎస్ క్యాడర్‌లో ఫుల్ జోష్ కనిపిస్తోంది.కానీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటాన్ని మాత్రం కారు పార్టీ నేతలు, క్యాడర్ జీర్ణించు కోలేకపోతున్నార బరిలోకి దిగకపోవడానికి రీజనేంటన్నది పెద్ద క్వశ్చన్? ఎవడు కొడితే దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో అన్న రేంజ్ డైలాగ్స్ చెప్పిన కేసీఆర్ ఎమ్మెల్సీ పోల్స్‌కు ముఖం చాటేయడం పై మాత్రం ఎవరికీ నచ్చడం లేదట. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ఉత్తర తెలంగాణ కారు పార్టీకి కంచుకోటగా ఉంటోంది. ఇప్పటికీ అంతో ఇంతో పట్టుంది.అయినా రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో పోటీ చేయక పోవడానికి రీజనేంటో ఎవరికీ అర్థం కావడం లేదట. ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను క్యాష్ చేసుకునే అవకాశం ఉన్నా బరిలోకి దిగక పోవడానికి రీజనేంటన్నది పెద్ద క్వశ్చన్‌గా మారింది.

# ఆదర్శనీయం.. ఈ ఆదర్శ దంపతులు

### మరణాంతరం నేత్రదానం చేయుటకు ముందుకు వచ్చిన దంపతులు

### - దివ్యాంష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా అంగీకారం

### - కొడుకు, కోడలును చూసి, నేత్ర దానానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులు ...

### - సత్కరించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు..



కమాన్ పూర్ రామగిరి మండలంసెంటినరీ కాలనీలో నివసించే నితిన్ లహరి తమ కొడుకు దివ్యాన్ష్ రెండో పుట్టినరోజు సందర్భంగా నేత్రదానానికి ముందుకు వచ్చారుకొడుకు, కోడలు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించిన తల్లిదండ్రులు రామినేని వెంకటేశ్వర్లు సుజాత కూడా తమ మరణానంతరం నేత్ర, దానం చేస్తామని ప్రకటించారు. ఈ రెండు జంటలు తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం అందరికీ స్ఫూర్తినిచ్చింది. అందర్నీ అబ్బురపరిచిన ఈ సంఘటన పెద్దపల్లి జిల్ల సెంటినరీ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సెంటినరీ కాలనీలో నివసించే నితిన్ లహరిలు తమ కొడుకు దివ్యాంష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా నేత్రదానానికి ముందుకు రాగా వారి తల్లిదండ్రులు కూడా మేము కూడా ఇస్తాం మన కుటుంబం మొత్తం ఆదర్శంగా నిలుద్దామని వారు కూడా ముందుకు వచ్చారు సందర్భంగా దంపతులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ చైర్మన్ ములుమూరు శ్రీనివాస్ డైరెక్టర్ గంట వెంకట్ రమణారెడ్డి గౌరవాధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, సమ్మయ్య అభినందించి, దంపతులకు అభినందన పత్రం అందజేసి సత్కరించారు. అనంతరం నేత్ర, అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా నేత్ర దానం చేయడానికి ముందుకు వచ్చిన తీరు... నేటి దంపతులకు, సమాజానికి చక్కటి స్ఫూర్తి సందేశం ఇచ్చారని, చిన్నారి పుట్టినరోజు సందర్భంగా దంపతులు కూడా తీసుకున్న నిర్ణయం అభినంద నియమని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి సానా రామకృష్ణారెడ్డి తదితరులు కొనియాడారు. సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. . పలువురికి ఆదర్శంగా నిలిచిన ఆదర్శ దంపతులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ ప్రచార కార్యదర్శి వాసు కార్యదర్శి భీష్మాచారి అభినందించారు.

# లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ దుబ్బాక రెవెన్యూ ఇన్స్పెక్టర్

**దుబ్బాక ప్రజాబలం ప్రతినిధి:**అప్పనపల్లి గ్రామంలోని పట్టా భూమి సక్సేషన్ రిజిస్ట్రేషన్ కోసం లక్ష రూపాయల డిమాండ్ చేసిన రెవెన్యూ అధికారి మణ్యం నరసింహారెడ్డిఅవినీతి నిరోధక శాఖను ఆశ్రయించిన బాధితులు. లక్ష రూపాయలు తీసుకుంటుండగా పట్టుకున్న అనిశా అధికారులు. టీ కొట్టులో డబ్బు తీసుకుని పట్టుబడి అరెస్టు అయిన నరసింహా రెడ్డిని కోర్టులో ప్రవేశ పెడతామన్న అనిశా అధికారులు అన్నారు.

## తెలంగాణ లో స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణలో ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.96.9శాతం 3.50 కోట్ల మంది, మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు 3.1శాతం 16లక్షల మంది కారణాల వల్ల

# 19మంది మావోయిస్టులు లొంగుబాటు

**భద్రాచలం ప్రజాబలం ప్రతినిధి:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. తాజాగా 19 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయారు. గత కొన్ని ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తున్న వారుగా గుర్తించారు. దొంగలను పట్టుకున్న గ్రామస్థులు సంగారెడ్డి జిల్లాకర్ణాటక కు చెందిన దోఎడి ముఠాను గ్రామస్థులు పట్టుకుని చితకబాదారు. పుల్కల్ (మం) పెద్దారెడ్డిపేటలో తెల్లవారు జామున దోపిడీ దొంగల ముఠాను పట్టుకున్నారు. పెద్దారెడ్డిపేట, మంతూర్, రాయిపాడ్ గ్రామాల్లో దోపిడి దొంగల హల్చల్ చేసిన విషయం తెలిసిందే. గత నెల రోజులుగా గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పెద్దారెడ్డిపేట గ్రామ చౌరస్తా వద్ద ముఠాను కట్టేసి పోలీసులకు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. బుధవారం అర్ధరాత్రి అందోల్ మండలం నేరేడు గుంట చౌరస్తాలోని ఓ దుకాణంలో గ్యాస్ సిలిండర్ల చోరీ జరిగింది. ఈ ముఠా వట్ పల్లిలో రెండు బైక్లను అపహరించినట్లు సమాచారం
భద్రాచలం ఏ ఎస్ పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో లొంగిపోయిన 19 మంది మావోయిస్టులను చేపించారు. లొంగిపోయిన వారంతా చత్తీస్-ఘడ్ లోని బస్తర్ ఏరియాకు చెందిన వారుగా పోలీసులు వెల్లడించారు.

# బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన పనిలేదు

అమరావతి,: - బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రభుత్వం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బర్డ్ ఫ్లూ నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరుగుచున్నదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో బర్డ్ ఫ్లూ సమస్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీతో పాటు బోపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైసెక్యురిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్ శాస్త్రవేత్తలతో కూడా చర్చించారన్నారు. కేంద్ర నుండి ఇప్పటికే పలు బృందాలు రాష్ట్రానికి వచ్చాయని, కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ జాయింట్ సెక్రటరీ కూడా శుక్రవారం రాష్ట్రానికి రానున్నారని తెలిపారు.

బర్డ్ ఫ్లూ విషయంలో ప్రజలు ఏమాత్రం ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఎటు వంటి భయం లేకుండా బాగా ఉడికించిన గ్రడ్లను, మాంసాన్ని నిరభ్యంతరంగా తినవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో పలు మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు, సమాచారం వల్ల ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రజలు బయాందోళనలకు గురయ్యేలా బర్డ్ ఫ్లూ పై తప్పుడు వార్తలు, సమాచారాన్ని వ్యాప్తి చేసేవారి పై కఠిన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

బర్డ్ ఫ్లూ నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా బాదంపూడి, పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు, కానూరు మరియు కృష్ణా జిల్లా గంపలగూడెం ప్రాంతాల్లోని ఐదు ఫ్రౌల్ట్రీల్లో ఈ వ్యాది సోకినట్లుగా గుర్తించి ఆయా ప్రాంతాలను బయో సెక్యూరిటీ జోన్లుగా ప్రకటించి, అధికారులను, సిబ్బందిని ఆయా ప్రాంతాలకు పంపించి వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం వ్యాధి సోకిన ప్రాంతానికి ఒక కిలోమీటరు పరిధిలో రాకపోకలను, దాణా రవాణాను నియంత్రిస్తున్నామని, ఒక ఫౌల్ట్రీ కూడా లేకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది కిలోమీటర్ల పరిధిలో ముందస్తు జాగ్రత్తలను కూడా తీసుకుంటున్నామని మరియు ఈ పరిధికి బయటనున్న ప్రాంతాల్లో ఎటు వంటి ప్రభావం ఉండదని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో ఈ వ్యాధి సోకిన దాఖలాలు ఇప్పటి వరకూ ఏమీ కనిపించలేదని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, పశు సంవర్ధక శాఖ, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు.

రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గ్రడ్లను నాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీలో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

# మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం : కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 13** మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిసి జాబితాలో ముస్లింలను చేరిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టాలనుకోవడం మూర్ఖత్వమని విమర్శించారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేదనేది తేట తెల్లమైందన్నారు. బిసిల్లో ముస్లింలను చేర్చడం వల్ల బిసిలకు రిజర్వేషన్లు తగ్గుతాయని చెప్పారు. బిసిలకు కాంగ్రెస్ మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే బిసి జాబితా నుంచి ముస్లింలను తొలగించాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం కాంగ్రెస్ కు లేదని దుయ్యబట్టారు. ఎన్నికలు నిర్వహించకపోతే ఆర్థిక సంఘం నిధులు రావని, నిధులు రావని తెలిసినా? స్థానిక సంస్థల ఎన్నికలను ఎందుకు జాప్యం చేస్తున్నారని బండి సంజయ్ ప్రశ్నించారు.

## బిసి వర్గాల ప్రజలను మానసిక వేదనకు గురిచేసినందుకు సిఎం బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 13** కాంగ్రెస్ సర్కారు చేసిన కులగణన సర్వే తప్పుల తడక అని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఒప్పుకోవడాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా స్వాగతించారు. అయితే బిసిల జనాభాను తగ్గించి వెనకబడిన వర్గాల ప్రజలను తీవ్ర మానసిక వేదనకు గురిచేసినందుకు సిఎం రాష్ట్రంలోని బిసిలందరికీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసమగ్రంగా చేసిన సర్వేపై బిఆర్ఎస్‌తోపాటు..బిసి సంఘాలు ముక్తకంఠంతో అభ్యంతరం వ్యక్తం చేసినా వినకుండా.. కాంగ్రెస్ అసంపూర్తి లెక్కల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం ముమ్మాటికీ తప్పేనని అంగీకరించాలన్నారు.రెండోసారి సర్వేనైనా సమగ్రంగా చేయడంతోపా టు.. బిసిలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన త రువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశా రు. కేవలం తూతూమంత్రంగా తీర్మానం చేసి.. బిసి రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుందామంటే మాత్రం బిఆర్ఎస్ తోపాటు..బిసి సంఘాలు ఎట్టిపరిస్థితుల్లో అం గీకరించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నిలబెట్టుకునే వరకూ కాంగ్రె స్‌ని రాష్ట్రంలోని బిసిలెవరూ నమ్మే పరిస్థితిలో లేరనే విషయాన్ని ముఖ్యమంత్రి

# మరో 4 పోలింగ్ స్టేషన్ లు పెంచాలని వినతి



కమాన్ పూర్ మండలంలో మరో నాలుగు పోలింగ్ స్టేషన్లో పెంచాలని బిజెపి నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ మూస్యా లా వాసంతికి ఎంపీడీవో గంగుల లలిత కు వినతిపత్రం సమర్పించారు. గుండారం, కమాన్ పూర్ గ్రామాలలో ఓటర్లు అధికంగా ఉన్నందున కమాన్ పూర్ లో మరో 2 మరియు గుండారం లో మరో 2 పోలింగ్ స్టేషన్ ను పెంచాలని కమాన్ పూర్ బీజేపీ మండల ప్రధానకార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. పోలింగ్ స్టేషన్ పరిధిలో 700 కి పైగా ఓటర్లు ఉంటే ఓట్లు వేసే క్రమంలో సమయం ఎక్కువగా పడుతుంది. కావున మరో 4 పోలింగ్ స్టేషన్ లు పెంచితే ఓటర్లకు త్వరగా ఓటు వేసేందుకు అవకాశం కల్పించవచ్చు అని మల్లారపు అరుణ్ పేర్కొన్నారు.

# ఆస్థి కోసం ఆగిన అంత్యక్రియలు

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:** నాలుగు రోజులుగా తండ్రి మృతదేహం ఇంటి వద్ద పెట్టి, భూమి రిజిస్ట్రేషన్ కోసం మొదటి భార్య కొడుకు తహసిల్దార్ కార్యాలయంకు చేరుకున్నారు. మృతుడు యాదగిరి రెండవ భార్య పద్మ ను చంపుతామని, బెదిరించి బలవంతంగా తాసిల్దార్ కార్యాలయంకు తీసుకొచ్చినట్లు బాధితురాలు చెబుతుంది.

కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన వెలికట్ట యాదగిరి సోమవారం హైదరాబాదులో నిమ్స్ హాస్పత్రిలో అనారోగ్యంతో మృతిచెందగా..ఆస్తి రిజిస్ట్రేషన్ చేసే వరకు అంత్యక్రియలు చేయకుండా కొడుకు అడ్డుకున్నాడు. దీంతో మృతుడు యాదగిరి అంత్యక్రియలు నాలుగు రోజులుగా ఆగిపోయాయి. ఆయన మృతదేహం ఇంటి వద్ద ఉండిపోయింది. మృతుడు రెండవ భార్య పద్మ రిజిస్ట్రేషన్ చేసేందుకు బలవంతంగా కొడకండ్లలోని తహసిల్దార్ కార్యాలయంకు తీసుకువచ్చారని చెబుతుండగా, గ్రామస్థుల సమక్షంలోనే చేసిన తీర్మానం ఆమెను తీసుకువచ్చినట్లు మొదటి భార్య కొడుకు రమేష్ చెబుతున్నాడు. పెద్దల సమక్షంలో 1.30 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసేలా ఒప్పందం చేసుకున్న తీరా తాసిల్దార్ కార్యాలయం వచ్చాక 1ఎకరం రిజిస్ట్రేషన్ చేస్తానని రెండో భార్య పద్మ కరాకండిగా చెప్పడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. తండ్రి అంత్యక్రియలు చేయకుండా మొదటి భార్య కొడుకు, రెండవ భార్య కూతురు శోభారాణి

# మఠంపల్లి అగ్రికల్చర్ ఆఫీసు ముందు రైతు బంధు

## బాధితుల నిరసన

**ప్రజాబలం ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో అగ్రికల్చర్ ఆఫీస్ ముందు చేస్తున్న రైతుబంధు బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారు. రైతుబంధు డబ్బులు అకౌంట్లో జమ కాకపోవడంతో అగ్రికల్చర్ ఆఫీసుకు వస్తే సంబంధిత అధికారి అందుబాటులో ఉండకుండా, కింద స్థాయి అధికారులు రైతులపై నిర్లక్ష్యం సమాధానం చెప్తూ నెట్వర్క్ పనిచేయడం లేదు. సర్వర్ రావడం లేదు అని కుంటి సాకులు చెబుతున్నారని ఆరోపించారు. కంప్యూటర్లు వదిలేసి, సెల్ ఫోన్లో విధులు చేస్తున్నారని. అడిగితే మేము ఇలానే చేస్తాము అని నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పలుమార్లు ఆఫీస్ చుట్టూ తిరిగినా కూడా లెక్కచేయడం లేదని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అధికారులు అందుబాటులో లేకుండా రైతుల బాధను అర్థం చేసుకోవడం లేదని గత ప్రభుత్వంలో రైతుబంధు డబ్బులు ఒకేసారి అకౌంట్లో జమ అయ్యాయి అని. ఈ ప్రభుత్వంలో సక్రమంగా డబ్బులు పడటం లేదని. అడిగి తెలుసుకోవడానికి ఆఫీస్ కు వస్తే. పట్టించుకోనే నాధుడేలేదని. ఉన్న ఆఫీసర్లు సరైన సమాధానం చెప్పడం లేదని. ఇలా రైతులను ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం సమాధానం చెబుతున్న అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు..

# ఘనంగా ముజ్గి మల్లన్న జాతర

**ప్రజాబలం ప్రతినిధి:** నిర్మల్ రూరల్ మండలంలోని ముజ్గి గ్రామంలో ముజ్గి మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఐదు రోజులపాటు కొనసాగే ఈ జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సల్లకుండల జాతర ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటిల్లిపాది ప్రజలు సల్లకుండలను తలపై ఎత్తుకొని నడుచుకుంటూ ఆలయానికి చేరుకున్నారు. ఆలయం చుట్టు సల్లకుండలు, దీపాలతో ప్రదక్షిణలు చేసి బోనాలను స్వామివారికి సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు నిర్మల్ జిల్లా కేంద్రం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# చికెన్ సెంటర్లపై అధికారుల దాడులు

## కుళ్లిన చికెన్ గుర్తింపు



**సికింద్రాబాద్.. ప్రజాబలం ప్రతినిధి:** బేగంపేట్ అన్నా నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన చికెన్ సెంటర్ లపై కంటోన్మెంట్ ఆహార భద్రత అధికారులు, టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. దాదాపు 600 కిలోల కుళ్లిన చికెన్ ను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పూర్తిగా కుళ్ళి పాడైపోయిన స్థితిలో ఉన్న చికెన్ న్ విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఎస్ఎస్ఎస్, రవి చికెన్ దుకాణాలలో 600 కిలోల చికెన్ ను స్వాధీనం చేసుకున్నారు. రెండు మూడు నెలల పాటు నిల్వ ఉంచిన తక్కువ ధరకు మద్యం దుకాణాలు బార్లకు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు దాడులు నిర్వహించిన కంటోన్మెంట్, టాస్క్ ఫోర్స్ అధికారులు పాడైపోయిన చికెన్ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల బర్డ్ ఫ్లూ విస్తరిస్తున్న నేపథ్యంలో కుళ్ళిన చికెన్ విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి

# కళ్ళు మండుతున్నాయి...!

**ఊపిరి ఆడడం లేదు...!**

**వాయు కాలుష్య తో విషం చిమ్ముతున్న సింగరేణి, బి టి పి ఎస్...**

**సింగరేణి అధికారులు ఏసీ కార్లలో తిరుగుతారు కొంచెం ప్రజల బాధలు పట్టించుకోర...?**



భద్రాద్రి కొత్తగూడెంసింగరేణి ఉపరితల గనుల బొగ్గుచూర, బి టి పి ఎస్ బూడిద వలన మణుగూరు మండలంలో గాలి విపరీతంగా కాలుష్యమైంది వాతావరణంలో కాలుష్యం విస్తృతంగా ఆవరించింది విపరీతమైన కాలుష్యం వలన వృద్ధులకు పిల్లలకు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగింది తీవ్ర కాలుష్యం కారణంగా కళ్ళు మండుతున్నాయి విపరీతంగా పొగ కారణంగా ప్రజలకు ఊపిరావడం లేదు. మణుగూరు ఉపరితల గనుల నుండి భద్రాద్రి పవర్ ప్లాంట్ రోజుకు 16,000 టన్నుల బొగ్గును సరఫరా చేస్తున్నారు. మల్లె పెల్లి ఓసి నుండి బిటి పి ఎస్ రహదారులు వెంబడి నిత్యం 261 బొగ్గు లారీలు విపరీతమైన వేగంతో బిటి పి ఎస్ వారికి లారీలు నడుపుతూ దుమ్ము ధూళితో వెనక వచ్చే వాహనదారులకు కనపడక యాక్సిడెంట్లు అవుతున్నాయి. బొగ్గుచూర దుమ్ము గాలి లో కలుస్తుంది ప్రధాన రహదారి ఇరువైపు ల ఉన్న పచ్చని చెట్లు నల్లగా మారిపోయాయి పచ్చదనం లేక పకృతి విలవిల ఆడుతుంది సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 10:00 వరకు విపరీతమైన దుమ్ము బోగ్గుచూర గాలిలో కలుస్తుంది వాతావరణం లో కలవడం వలన సాయంత్రం వేళలో ఆ రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులకు ఆయా ప్రాంతాల ప్రజలకు ఊపిరాడకుండా అవుతుంది దట్టంగా గాలిలో ఉన్న కాలుష్యం కారణంగా ఎదుటి గా వచ్చే వాహనం కూడా కనిపించడం లేదు దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రధానంగా గాంధీనగర్ కాళీమాత ఏరియా భగత్ సింగ్ నగర్ శేషగిరి నగర్ రాజుపేట బాపన కుంట తదితర ప్రాంతాలలో ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాలైన చినరావిగూడెం సీతారాంపురం దమ్మక్కపేట సాంబాయిగూడెం గ్రామాలలో విపరీతమైన బూడిద గ్రామాలలో ఆవరిస్తుంది పెరట్లో పెంచుకునే మొక్కల నుండి వాకిళ్ళలో విపరీతమైన బూడిద వర్షం కురుస్తుంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు సింగరేణి ఉపరితల గనులు భద్రాద్రి పవర్ ప్లాంట్ కారణంగా మణుగూరు మున్సిపాలిటీ,మండలంలోని ప్రజలు తీవ్ర కాలుష్య ప్రభావానికి గురవుతున్నారు ఓబి బొగ్గు బ్లాస్టింగ్ సందర్భంగా సరేనా నిబంధనలు పాటించకపోవడంతో విపరీతమైన దుమ్ము బొగ్గు చూర వాతావరణలో కలుస్తుంది ఓసి టు లో కోల్ క్రషర్ మిషన్ లో వాటర్ ఉపయోగించినీ కారణంగా విపరీతమైన బొగ్గుచూర గాలలో కలుస్తుంది దీని కారణంగా పగిడేరు పంచాయతీలోని శాంతినగర్ గొల్ల కొత్తూరు గ్రామాలు లో గాలి కాలుష్యమై అనారోగ్య పాలవుతున్నారు ఆక్సిజన్ తగ్గి కార్బన్డయాక్సైడ్ అధికం అవుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఇలానే కొనసాగితే మణుగూరు ఏరియాలో తీవ్ర గాలి కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని వెంటనే భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యం సింగరేణి యాజమాన్యం కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు లేనిచో ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజలు ప్రజా సంఘాలు పేర్కొన్నారు.

# వంశీ లాంటి మృగాలు ఉండాల్సింది జైలులోనే

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వల్లభనేని వంశీ లాంటి పశువు బయట ఉండకూడదని, జైల్లో ఉండాలని ప్రజలందరూ కోరుకున్నారు. భారతదేశం నుంచి పారిపోయే ప్రయత్నం చేసి చివరకు జైలులో ఊచలు లెక్కబెడుతున్నాడు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వ్యక్తి...వంశీ వాడిన భాషకు ఫ్యాక్షన్ ఏరియాలో అయితే ప్రాణాలతో ఉండే వాడు కాదు. ఈ రోజు కూడా అరెస్టు తర్వాత రకరకాల నాటకాలకు తెరలేపాడు. మా పార్టీ కార్యాలయంపై దాడి కేసులో ఒక పేద వ్యక్తిని ప్రాణాలు తీస్తానని భయపెట్టి కేసు విత్ డ్రా డ్రామాలాడాడు. వల్లభనేని వంశీ చేసిన పాపాలు ఒకటి కాదు..రెండు కాదు...భాషకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. అధికారంలో లేనప్పుడు చంద్రబాబు నాయుడు ఏం పీకుతాడని వాగాడు. ఉడకబెట్టిన నాగడదుంప, ఉత్త గొట్టం ఊరేగింపు అంటూ ఏదేదో ఎదవ కూతలు కూశాడని అన్నారు.

లోకేష్ బాబు గురించి కూడా అనుచిత వ్యాఖ్యలతో రెచ్చిపోయాడు. వంటి నిండా ఫ్యాట్ పెంచుకుని పెద్ద పుడింగిలా నోటికొచ్చినట్టు ఏదేదో కూతలతో చెలరేగాడు. వంశీది అసలు మనిషి జన్మేనా..అతనిలో మానవత్వం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడడు. క్రూరమృగం లాంటి వంశీని మొదట ఆయన కుటుంబసభ్యులే శిక్షించాలి..అతడు క్షమించాల్సిన వ్యక్తి కాదు. మా నాయకులను ఏం పీకుతారంటూ కూసిన వంశీ ఎన్నికల ఫలితాల సమయంలో మొదటి రౌండ్ లోనే అమెరికాకు పారిపోయాడు . ఇండియాను వదిలేసే ప్రయత్నం చేసిన పిరికిపంద వల్లభనేని వంశీ. వైసీపీ ప్రభుత్వంలో మాదిరిగా క్రూరమైన పాలన ఇప్పుడు లేదని గ్రహించి తిరిగి ఇక్కడే ఉంటున్నాడు. వల్లభనేని వంశీ పేరు చెబితేనే చార్లెస్ శోభారాజ్ గుర్తుకొస్తాడు . చంద్రబాబు నాయుడు చీటర్ అంటూ సాక్షిలో ఈ రోజు జగన్మోహన్ రెడ్డి స్టేట్మెంట్లు చూశాం. మద్యపాన నిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి ప్రతి నెలా రూ.350 కోట్లు చొప్పున 20 వేల కోట్లు దోచుకోవడంతో పాటు నాసిరకం మందుతో ప్రజల ప్రాణాలు తీసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి..ఇక్కడ చీటర్ జగన్మోహన్ రెడ్డా...చంద్రబాబు నాయుడా అని ప్రశ్నించారు.

వారంలో సీపీఎస్ రద్దు అన్నాడు...ఏటా జాబ్ క్యాలెండర్ తో పోస్టుల భర్తీ అన్నాడు..ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ అని ప్రగల్భాలు పలికాడు..పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని ప్రజలను మోసం చేసింది ఎవరు..జగన్మోహన్ రెడ్డి కాదా.. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి అసలు రాజధానే లేకుండా చేసిన చీటర్ ఎవరు. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసి ఈ రోజు మా నాయకుడిని చీటర్ అంటావా...నువ్వెంత...మీ బతుకెంత. తల్లిని, చెల్లిని దూరం చేసుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. వైసీపీలో ఒక్క జగన్ రెడ్డే కాదు..టాప్ టూ బాటమ్ అందరూ అలాగే ఉన్నారు. ప్రధానంగా వంశీ లాంటి నలుగురైదుగురు చట్టానికి అతీతులు కాదు. మా కార్యకర్తల్ని కొట్టడం, చంపడం, దోచుకోవడం లాంటివి చేసిన ఆ జంతువులు కూడా కచ్చితంగా ఊచలు లెక్కపెట్టాల్సిందే. రాష్ట్రంలో ప్రజలతో పాటు టీడీపీ కార్యకర్తలు కొంచెమైనా తృప్తిగా ఉండాలంటే ఐదేళ్లు అరాచకాలకు పాల్పడిన వారికి శిక్ష పడాలి. మేము చేయని తప్పులకు అక్రమ కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం.,అర్ధరాత్రుల వరకూ పోలీసు స్టేషన్లలో కూర్చోబెట్టారు...మా నాయకుడి చంద్రబాబు నాయుడుతో పాటు సామాన్య కార్తకర్తలెందరినో జైలులో పెట్టారు...

మా ప్రభుత్వం చట్టానికి లోబడి ముందుకు సాగుతూ అరాచకాలకు పాల్పడిన వారిని శిక్షించడం ద్వారా ప్రజల్లో భరోసా నింపుతుందని అన్నారు.

బొత్స, భూమనలు బ్లడ్ టెస్ట్ చేయించుకోవాల్సిన అవసరం ఉంది..వారిలో మనుషులకు ఉండాల్సిన రక్తం ఉందా...అని పరిశీలించాలి. ఈ రోజు మీడియా ముందు చిలక పలుకులు పలకడం కాదు..తప్పు చేసిన రోజే చెక్కతో కొట్టుండాలి. మనుషులు వాడకూడని భాష వాడిన వంశీని సమర్ధించడం సిగ్గుచేటు...ఆయనను అరెస్ట్ చేయకుండా ఏం చేయాలో చెప్పండి. ఏ తప్పు చేయకపోతే మొదటి రౌండ్ ఫలితం తర్వాతే ఎందుకు పారిపోయాడు. ఇలాంటి వారిని సమర్ధించి, ప్రోత్సహించే జగన్మోహన్ రెడ్డికి ఒక రాజకీయ పార్టీని నడిపే అర్హతే లేదు. జగన్మోహన్ రెడ్డిని చూసి అందరూ అలాగే తయారవుతున్నారు..జైలుకు పోతే ముఖ్యమంత్రి కావొచ్చని నాయకులను ప్రోత్సహించే నాయకుడిని గతంలో ఎప్పుడూ చూడలేదు. వల్లభనేని వంశీ అరాచకాలు, దోపిడీలు, దుర్మార్గాలపై సీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు..

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖని, కొత్తగూడెం లోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు ,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు.

జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగూడెం డివిజన్, భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు గురువారం ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు.

ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షించాల్సిన వారే

## చీడ పురుగుల్లా తయారయ్యారు

మంగళగిరి ధన, మాన, ప్రాణాలను రక్షించాల్సినవారే చీడ పురుగుల్లా తయారయ్యారని . నాయకుడు మంచోడైతే సమాజానికి మంచి జరుగుతుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు అన్నారు

గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్ద పెద్ద మహానుభావులు పుట్టిన నేలపై ఈ వల్లభనేని వంశీ పుట్టి ఈ నేలను అపవిత్రం చేశారన్నారు. గత10 సంవత్సరాల నుండి గన్నవరంలో మట్టిని అక్రమంగా తరలించారని, తెలుగుదేశం ప్రభుత్వం గన్నవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే వంశీ దాన్ని దుర్వినియోగం చేశారన్నారు. సభ్య సమాజం తల దించుకునేలా వంశీ ప్రవర్తన ఉంటుందని వంశీలో ఏం చూసి జగన్ పార్టీలోకి తీసుకున్నాడో తెలియదన్నారు. నేడు జగన్ ప్రతిపక్ష హోదాకు తగడని తిరస్కరించబడ్డాడని వంశీ దుర్మార్గాలకు అంతం పలకాలని కోరారు. చంద్రబాబు హోదా పోగొట్టడానికి రాజీ పడమంటే నేను రాజీ పడలేదు. నాకు క్యారెక్టర్ ముఖ్యమని చెప్పానని జగన్ ఇలాంటి విష సంస్కృతిని ప్రోత్సహిస్తారన్నారు. 2014లో 2019లో పోటీ చేసిన డాక్టర్ రామచంద్ర గానీ, నేను గానీ ఎప్పుడూ బూతులు మాట్లాడలేదు. బుట్టా రామచంద్ర గానీ నేను గానీ పోటీ చేసినప్పుడు ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు.

తనపై అనేక నిరాధార నిందలు మోపారని గన్నవరంలో 400 మంది వైసీపీ నాయకుల మీద కేసులు పెట్టించినా అన్నీ గాలికొదిలి వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడన్నారు. వైసీపీ లో అవమానాలు మోయలేక తాను పార్టీ మారానన్నారు. చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా తీసేయాలనే వంశీని జగన్ పార్టీలోకి తీసుకున్నాడని జగన్ కు రౌడీలంటే ఇష్టమని వల్లభనేని వంశీ కూడా ఒక రౌడీ కాబట్టి వంశీని జగన్ తన పార్టీలోకి చేర్చుకున్నాడన్నారు. వంశీ అక్రమ లే అవుట్లతో కామన్ సైట్లన్నీ అన్యాక్రాంతం చేశాడని విజయవాడ రూరల్ మండలం లో రోడ్లకు ఆనుకొని ఉన్న భూములను కార్పొరేషన్ లో లేకుండా చేశారని రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్ లో కూడా కామన్ సైట్ వాడుకోలేని పరిస్థితి తీసుకొచ్చి అన్ని కబ్జాలు చేశారన్నారు. బ్రహ్మానంద చెరువు, పోలవరం మట్టిని అమ్ముకున్న పాపం ఊరికే పోదని అది శాపంలా వెంటాడుతుందని వంశీకి నేను పలుమార్లు చెప్పానని పోలవరం మట్టిని తవ్వడం వల్లనే అంబాపురం వద్ద ఇటీవల బుడమేరు పొంగి విజయవాడను ముంచాయన్నారు. ఎయిర్ పోర్టు భూముల్లో కూడా వంశీ అవినీతికి పాల్పడ్డారన్నారు. వైసీపీ నాయకుడైన తోట వెంకయ్య అనే డాక్యుమెంట్ రైటర్ ను అడ్డం పెట్టుకొని అనేక అవినీతి కార్యకలాపాలకు పాల్పడాడని ఇలా పుంఖాను పుంఖాలుగా అవినీతికి పాల్పడ్డాడన్నారు. పదేళ్లుగా ఎమ్మార్వోలుగా పనిచేసిన వారిమీద ప్రభుత్వం విచారణ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నానన్నారు. మాధురి, పాత ఎమ్మార్వో నరసింహులు వీరిద్దరు ట్యాంపరింగ్ చేయని రికార్డులు లేవన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నపుడు వంశీ కోసం పనిచేసిన వారి మీద వంశీ అక్రమ కేసులు బనాయించారని నరసయ్య ఇంటిపై దాడి చేసిన మాట వాస్తవం కాదా? రంగబాబు కాళ్లు విరగ్గొట్టిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు ?

# వంగ మహేందర్ రెడ్డిని నమ్మొద్దు

**ఉపాధ్యాయ వ్యవస్థలోకి రియల్టర్? వచ్చిండు?**
**టీచర్ల సంఘాలు టికెట్లు అమ్ముకుంటున్నాయి**
**వంగమహేందర్? రెడ్డి డబ్బులిచ్చి టికెట్? తెచ్చుకున్నడు**
**10 వేల ఓట్లు కొని చట్టసభకు పోవాలనుకుంటున్నడు**
**పీఆర్టీయూ అధ్యక్షుడు పదేండ్ల సర్వీస్ ఎందుకు వదులుకున్నడు?**
**కరీంనగర్ స్థానం నుంచి కాకుండా నల్గొండ నుంచి ఎందుకు బరిలో ఉన్నడు?**
**ఎందుకంటే ఇక్కడ టికెట్? అమ్ముకుంటే డబ్బులొచ్చినయ్?.. వాటితో అక్కడ నిలబడ్డడు**
**సంఘం స్థలం అమ్మినట్లు మీడియాలో వార్తలొస్తున్నాయి**
**పీఆర్టీయూపై రఘోత్తం రెడ్డి సంచలన కామెంట్స్?**
**కేసీఆర్ నే లైన్ లోకి తెచ్చుకొని టీచర్ల సమస్యలు పరిష్కరించినట్లు వెల్లడి**




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఉపాధ్యాయ వ్యవస్థలోకి రియల్టర్లు, కార్పొరేట్లు వస్తున్నారని అలాంటి వారిని నమ్మొద్దని ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డి అన్నారు. పీఆర్టీయూ సంఘం టికెట్? అమ్ముకున్నదని, వంగ మహేందర్? రెడ్డి అనే అభ్యర్థి కోట్లు పెట్టి టికెట్? కొనుకున్నాడని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన సోమాజిగూడ ప్రెస్? క్లబ్? లో మీడియాతో మాట్లాడారు. "రాజ్యాంగం ఉపాధ్యాయుల ప్రాధాన్యతను గుర్తించి చట్టసభలో స్థానం కల్పించింది. ప్రలోభాలతో ఈ స్థానం ద్వారా చట్టసభకు వెళ్లేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. ఉపాధ్యాయ వ్యవస్థలోకి రియల్టర్? వచ్చిండు. టీచర్ల సంఘాలు టికెట్లు అమ్ముకుంటున్నాయి. ప్రస్తుతం కరీంనగర్? నిజామాబాద్? మెదక్? ఆదిలాబాద్? ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్టీయూ నుంచి బరిలో ఉన్న వంగ మహేందర్? రెడ్డి డబ్బులు ఇచ్చి టికెట్? కొనుక్కున్నాడు. పూల రవీందర్? తన పదేండ్ల సర్వీసును, పీఆర్టీయూ అధ్యక్ష పదవిని వదిలి కరీంనగర్? నుంచి కాకుండా నల్గొండ నుంచి పోటీ చేయడానికి ఎందుకు వెళ్తున్నడు? ఎందుకంటే ఆయన పీఆర్టీయూ టికెట్? ను వంగ మహేందర్? రెడ్డికి అమ్ముకున్నాడు. ఆ డబ్బులతో నల్గొండ నుంచి పోటీ చేస్తున్నాడు. పోటీలో ఒకవేళ ఓడినా.. తన పీర్టీయూ అధ్యక్ష పదవిలో ఎవరూ ఉండకూడదనే ఉద్దేశంతో గత కొన్ని రోజులుగా పీఆర్టీయూ అధ్యక్ష పదవిని ఖాళీగా పెట్టారు. తప్పుడు రిజిస్ట్రేషన్? పత్రాల ద్వార సంఘం భూమిని అమ్మినట్లు వార్తలొస్తున్నాయి. ఈ సమాజం ఎటుపోతున్నది? ఉపాధ్యాయ వ్యవస్థ ఏమవుతున్నది? "అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్టీయూ పెద్ద సంఘమంటే తాను ఒప్పుకోనని, సంఘానికి అధ్యక్షుడు దిక్కులేకుండా పెద్ద సంఘం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. పీర్టీయూ పెద్ద సంఘమైతే గత ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో చెప్పాలని నిలదీశారు.

కేసీఆర్? నే లైన్? లోకి తెచ్చుకున్న

గత ప్రభుత్వ హయాంలో టీచర్ల సమస్యలపై ఎంతో పోరాడానని రఘోత్తం రెడ్డి తెలిపారు. "గత సర్కారు ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఎలా వ్యవహరించిందో మీకు తెలుసు. ఎమ్మెల్సీగా నేను ప్రగతి భవన్? కు వెళ్తే అపాయింట్? మెంట్? దొరకక, వెనక్కి తిరిగి వచ్చాను. రెండుసార్లు ఇలా జరిగిన తర్వాత బయటకొచ్చి మీడియా సమావేశం పెట్టి నిరంకుశ ప్రభుత్వ పాలన అని మాట్లాడిన. వెంటనే కేసీఆర్? దగ్గరి నుంచి నాకు పిలుపు వచ్చింది. ఏం రఘోత్తం పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నవ్?.. అవన్ని మట్లాడొద్దు జర అని అన్నడు. కేసీఆర్? మా ఫ్యామిలీకి బాగా దగ్గర. మా అన్న క్లాస్? మేట్?. అట్లాంటి కేసీఆర్? నే లైన్? లోకి తెచ్చుకొని టీచర్ల సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేశా. 30 శాతంతో ఫిట్మెంట్? వచ్చేలా చేశా"నని ఆయన గుర్తు చేశారు.

సామాజిక న్యాయం నేను ఆచరించి చూపా..

బీసీలు, ఎస్సీలు సామాజిక న్యాయం గురించి తాను మాట్లాడటం కాదు ఆచరించి చూపినట్లు రఘోత్తం రెడ్డి తెలిపారు. "నా కంటే ఎవరైనా సామాజిక న్యాయం చేశారని నిరూపిస్తే అంబేద్కర్? విగ్రహం వద్ద ముక్కు నేలకు రాస్తా. నాకు ఉన్నది ఒక్కడే కొడుకు. వాడు నా ఆలోచనల ప్రకారం కాకుండా ఒక ఎస్సీ అమ్మాయి పేరు చెప్పాడు. నేను వెంటనే అంగీకరించి రూ.2 కోట్లు ఖర్చు పెట్టి 6 వేల మందిని టీచర్లను పిలిచి పెండ్లి గ్రాండ్? గా చేశాను. నేను రెడ్డి మా ఇంటి దేవత ఇప్పుడు ఒక ఎస్సీ. ఇంతకంటే సామాజిక న్యాయం ఇంకేముంటుంది?"అని ఆయన తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్? ప్రభుత్వం వద్ద కూడా టీచర్ల సమస్యలు ప్రస్తావించినట్లు రఘోత్తం రెడ్డి గుర్తు చేశారు. "సీఎం రేవంత్? రెడ్డి దగ్గరికి వెళ్లి టీచర్ల శాలరీల గురించి మాట్లాడిన. ఆయన ఒక్కటే చెప్పారు. ఫ్రీబస్? ద్వారా మహిళా టీచర్లు లబ్ధి పొందుతున్నారు కదా అని అన్నారు. నేను అవును అన్నాను. టీచర్లకు ఒకటో తేదీన వేతనాలు అందుతున్నాయి కదా? ఒక్కటొక్కటిగా సమస్యలు పరిష్కరిద్దాం"అని సీఎం తనతో చెప్పినట్లు రఘోత్తం రెడ్డి వెల్లడించారు.

## మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దాం మంచిర్యాల సి.ఐ.ప్రమోద్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13 :** యువత,విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని,మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేద్దామని మంచిర్యాల సి.ఐ. ప్రమోద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా మహిళ,శిశు,వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్,భారత్ అభియాన్, మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నిర్వహించి యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమానికి ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ మనీషా రాథోడ్,కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి.సులేమాన్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంచిర్యాల సి.ఐ.మాట్లాడుతూ...బాలబాలికలు,యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు.ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా,యువత తాము ఉన్న పరిసరాలలో ఇతరలు ఎవరైనా మాదక,ద్రవ్యాలు తీసుకున్నట్లయితే వెంటనే డ్రగ్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14446 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని, సామాజిక,బాధ్యత తీసుకోవాలని తెలిపారు.అనంతరం విద్యార్థినీ,విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ప్రతిజ్ఞ,చేయించి,యాంటీ డ్రగ్స్ సంబంధిత వివరణాత్మక వీడియోలను స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ రేఖ,కమ్యూనిటీఎడ్యుకేటర్,సందీప్,సంబంధిత అధికారులు,అధ్యాపక వర్గం,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లాలో ఉద్రిక్తత.. సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు

మహబూబాబాద్ పట్టణ శివారు సాలార్ తండాలో వలిగొండ నుండి భద్రాచలం (ఖ-930) జాతీయ రహదారి నిర్మాణం కోసం సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులను గ్రామస్థులు అడ్డుకున్నారు. భారీ పోలీస్ పహారా నడుమ సర్వే అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలసిన మణికొండ బీ.ఆర్.ఎస్ నాయకులు.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 13 ఫిబ్రవరి 2025** మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని కలిసి స్తానిక సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది, అందులో పుప్పాలగూడ గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ పక్కన 2019 లో రూపాయలు 45 లక్షల బడ్జెట్ తో బాబాసాహెబ్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని శంకుస్థాపన చేయడం జరిగింది,కానీ ఇంతవరకు ఆ భవన నిర్మాణ విషయం గూర్చి ప్రస్తావించక పోవడం గమనించ తగ్గ విషయమని, ప్రస్తుతం 75 వ రాజ్యాంగ నిర్మాణ సంవత్సరం కావడం సందర్భంగా అంబేద్కర్ భవన నిర్మాణ గురించి ఏ రకమైన చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. ఈ సందర్భంగా పుప్పాలగూడ గ్రామ ప్రజల సంతకాల సేకరణ గావించి కలెక్టర్ కి సమర్పించడం జరిగింది. అంతే కాకుండా గతంలో పుప్పాలగూడ గ్రామం నుంచి ఊరికి సంబంధించిన స్మశాన వాటికకు రహదారిని పునర్నిర్మించాలని ఇప్పుడున్న బిల్డర్ల ఆర్.ఎం.సి ప్లాంట్ ను తొలగించాలని కోరడమైనది. ముస్లింల స్మశాన వాటికకు నెక్నాంపూర్ గ్రామంలో స్థలం కేటాయించాలని కోరిన సందర్భంగా దాదాపు సంవత్సరం క్రితం సర్వే చేసి రిపోర్టు దాఖలు చేయమని ఎమ్మార్వో గండిపేటకి సూచించినప్పటికీ ఈరోజు వరకు సర్వేయర్ లేదు అన్న నెపంతో కాలయాపన జరుగుతున్నది. కొన్ని వేలమంది ముస్లిం సోదరులకు ఉపయోగపడే స్మశాన వాటికకు వెంటనే స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగినది. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75 వ సంవత్సరం పురస్కరించుకొని పుప్పాలగూడ గ్రామంలో మరియు తానాషా నగర్ హుడా కాలనీ పార్క్ వద్ద అంబేద్కర్ విగ్రహాలను ప్రతిష్టించుట కొరకు అనుమతి కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేంద్ర, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాధ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, రామ సుబ్బారెడ్డి, సుమన్, భాను చందర్, ఆరీఫ్ మొహమ్మద్, సుమ నళిని, ఉసేన్, అశ్వక్ అలీ, మణి, బొడ్డు శ్రీధర్, తిరుపతి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.





## భీమారంలో గుడుంబా స్థావరంపై పోలీసుల దాడి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 13** చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం గ్రామ శివారులో ఆర్కేపల్లి దారిలో గుడుంబా కాస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు గురువారం ఎక్సైజ్ అధికారులతో కలిసి దాడి చేసినట్లు భీమారం ఎస్సై శ్వేత తెలిపారు. ఆ ప్రాంతంలో రెండు లీటర్ల గుడుంబా, సుమారు 70 లీటర్ల బెల్లం పానకం, గుడుంబా తయారీకి సంబంధించిన ముడి సరుకు లభించినట్లు ఆమే తెలిపారు. ఈ దాడిలో కానిస్టేబుల్ సత్తిరెడ్డి, అశోక్, నిహల్, రాజకుమార్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ రాజేంద్రప్రసాద్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి.పోలింగ్లో అర్హత గల ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 13 :** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ నియోజకవర్గాల ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో భాగంగా ఈ నెల 27వ తేదీన జిల్లాలో జరుగనున్న పోలింగ్లో రాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,ప్రైవేట్ సంస్థలు, వ్యాపారం,పరిశ్రమలు,ట్రేడ్ ఇతర సంస్థలలో పని చేస్తున్న అర్హత గల ఓటర్లు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజు సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని,ప్రైవేట్ సంస్థలలో పని చేసే ఉద్యోగులు, అధికారులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా విధులలో వెసలుబాటు కల్పించడం జరుగుతుందని / సెలవు దినం ఇవ్వడం జరుగుతుందని, ఆయా సంస్థల యాజమాన్యాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సహకరించాలని తెలిపారు.

## అమృత కలశం అందజేత అరుణ్ కుర్సెంగాలి



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 13 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రానికి చెందిన బోర్లకుంట జాని సుజాత దంపతుల ముద్దుల కూతురు అన్వేష పుట్టినరోజు సందర్భంగా దండేపల్లి మండలంలోని రాజంపేట గ్రామంలో కొక్కీస రమ నిరుపేద మహిళా కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో కూడిన అమృత కలశం మరియు 25 కేజీల బియ్యం. సత్య సాయి భజన మండలి దండేపల్లి వారి ఆధ్వర్యంలో అందజేశారు ఈ కార్యక్రమంలో భజన మండలి కన్వీనర్ రాపర్తి రాజన్న. సేవాదళ్ కోఆర్డినేటర్ పసుపు నూటి సాయిరాం.జాయింట్ కోఆర్డినేటర్ తాళ్ల కుమార స్వామి గౌడ్.దుర్గం గురవయ్య.మాడిశెట్టి అఖిల్. గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటా

# లక్షెట్టిపేట ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 13 :** ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటానని లక్షెట్టిపేట సర్కిల్ మీడియా అధ్యక్షుడు చింత అభినయ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఎన్నికయిన చింత అభినయ్ కు పూల బొకే బహుకరించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజుతో కలిసి అయన మాట్లాడుతూ...నిస్వార్థంగా సేవ చేస్తానని,ప్రజా,విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. సమాజంలోని అన్ని వర్గాల కోసం పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న,సీనియర్ నాయకులు గోల్కొండ సత్తయ్య,చాతరాజు రాజేష్,వేముల ప్రేమ్ సాగర్, జక్కుల రాజలింగు,గుత్తికొండ శ్రీధర్,అలుగునూరి నరేష్, దుంపల భాస్కర్,బొల్లెద్ల విజయ్ కుమార్,పానగంటి శేఖర్,మాజీ కౌన్సిలర్ సురేష్ నాయక్,చిన్న రమేష్,గడ్డం వినీత్,కుమార్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అల్లంపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి చీకటి తిరుపతి,ప్రచార కార్యదర్శి భైరం లింగన్న,పెండెం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ హెల్త్ డైరెక్టర్



హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 13 జమ్మికుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని జమ్మికుంట-2 ఆరోగ్య ఉప కేంద్రాన్ని రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్.రవీంద్ర నాయక్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ లు ఆకస్మిక తనిఖీ చేసినారు. గర్భిణీలకు, చిన్న పిల్లలకు మహిళలకు అందుతున్నటువంటి సేవలు,వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు పరిశీలించి వైద్య సిబ్బంది పని తీరును ప్రశంసించారు.ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య సేవల కోసం వచ్చే వారికి ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి పలు సలహా సూచనలు వైద్య సిబ్బందికి తెలిపారు.అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేసిప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం వైద్య సిబ్బంది ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్, కరీంనగర్ జిల్లా డి ఎం హెచ్ వెంకటరమణ తో హుజూరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందునాయక్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ స్వామి, వావిలాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, మహేశ్వర్ పటేల్, సిహెచ్ఓ శ్యామ్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ అరుణ,ఏఎన్ఎం మంజుల, రజిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మార్చ్ 2న డెసిబుల్ డాష్ హియరింగ్ 2025 రన్

హైదరాబాద్ వరల్డ్ డెసిబుల్ డే ను పురస్కరించుకొని వినికిడి సమస్యల పై అవగాహన కల్పించేందుకు వచ్చే నెల 2న గచ్చిబౌలిలో రన్ ఫర్ హియరింగ్ ను నిర్వహిస్తున్నట్లు మౌర్య ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ ప్రకాష్ తెలిపారు. పంజాగుట్ట లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రన్ కు సంబంధించిన పోస్టర్ ను డాక్టర్ అశ్విన్ అమరేశ్వర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌర్య ఫౌండేషన్, మైక్రో ఈఎన్ టీ ఆస్పత్రుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన రన్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రన్ తో పాటు మైక్రో ఈ ఎన్ టి ఆసుపత్రిలో వారం రోజులపాటు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## ప్రీ పబ్లిక్ పరీక్షలకు ఓఎంఆర్ షీట్లు


**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 13** తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి వార్షిక పరీక్షల్లో కీలక మార్పు తీసుకురానున్నారు. అదేంటంటే.. పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రంలో వివరాలను నింపడం నుంచి తదితర అంశాలను కొత్తగా చేర్చనున్నారు. దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లోనే నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రీ ఫైనల్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షల్లో టెన్త్ విద్యార్థులందరికీ ఓఎంఆర్ పత్రాలను అందించనున్నారు.విద్యార్థులకు అందించే ఈ ఓఎమ్ఆర్ పత్రాల్లో ప్రతి విద్యార్థి తనకు ఇచ్చిన ఆన్సర్ బుక్‌లెట్ సంఖ్యను రాయాల్సి ఉంటుంది. అలాగే దానిపై సంతకం కూడా చేయాలి. విద్యార్థికి సంబంధించిన ఇతర వివరాలు కూడా అందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. వాటిని విద్యార్థులు సరిచూసుకోవాలి. వివరాల్లో తప్పులున్నా.. ఆ ఓఎంఆర్ తనది కాకపోయినా.. విద్యార్థులు వెంటనే ఇన్విజిలేటర్‌కు చెప్పాల్సి ఉంటుంది. అలాగే వారిచ్చే ఇతర నామినల్ రోల్ పత్రంలో సరైన వివరాలను రాయాల్సి ఉంటుంది.ఇక ఈ పరీక్షలు ముగిసిన తర్వాత మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల్లో ప్రతిరోజూ ఓఎంఆర్ పత్రాలను విద్యార్థులకు అందిస్తారు. నేరుగా పబ్లిక్ పరీక్షల్లో ఓఎంఆర్ పత్రాలను ఇవ్వడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యే అవకాశం ఉంది. అందువల్ల కొందరు విద్యార్థులు తప్పులు చేసే అవకాశం ఉంది. మరికొందరికి సమయం వృథా అయ్యే ఛాన్స్ ఉంది. దీన్ని నివారించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోంది. దీనివల్ల విద్యార్థులకు కొంత సాధన అవుతుందని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు ఈవీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. అలాగే గత ఏడాది వరకు 4 పేజీల మెయిన్ బుక్‌లెట్ తొలుత జారీ చేసి.. అది సరిపోకపోతే అదనపు షీట్లను ఇచ్చేవారు. దీంతో అదనపు షీట్ల సంఖ్యను కూడా ఓఎంఆర్ పత్రంపై రాసేవారు. అయితే ఈసారి మాత్రం ఇంటర్మీడియట్ తరహాలో 24 పేజీల బుక్‌లెట్‌ను పదో తరగతి విద్యార్థులకు కూడా ఇస్తున్నారు. దీనివల్ల బుక్‌లెట్‌పై అదనపు పత్రాల సంఖ్య రాయవల్సిన అవసరం ఉండదు. ఇలాంటి మార్పులన్నింటి దృష్ట్యా ప్రీ ఫైనల్ పరీక్షల్లో నమూనా ఓఎంఆర్ పత్రాలను అందించాలని విద్యాశాఖ భావిస్తుంది

## చిరు పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** పరిశ్రమలు స్థాపించి పలువురికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో తపిస్తున్న వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తున్నట్లు జాతీయ సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ స్వరూప అన్నారు. యూసఫ్ గూడా లోని ఎం ఎస్ ఎం ఈ లో పి ఎల్ బి అవుట్ రిచ్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వరూప హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పద్ధతిలో మానవాళికి అవసరమైన ఉత్పత్తులను తయారు చేసేందుకు ముందుకు వచ్చి శిక్షణ పూర్తి చేసుకున్న యువ పారిశ్రామి వ్యక్తులకు రుణాలు ఇప్పించేందుకు ముందుకు రావడం అభినందనమని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులను గెలిపించాలి

## అదిలాబాద్ ఎమ్మెల్యే




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 13 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవుతారని ఎమ్మెల్యేలు పాయల్ శంకర్,పాల్వాయి హరీష్ అన్నారు.గురువారం మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని విమర్శించారు.సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్,ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ భువైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర TB సెల్ సహకారంతో ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంప్ ని నిర్వహించారు.



భారతీయ భువైజ్ఞానిక సర్వే శిక్షణ సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర TB సెల్ సహకారంతో ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంప్ ని నిర్వహించారు. ఈ కార్యక్రమం 2025 నాటికి %టీబీ%ని నిర్మూలించడానికి 100 రోజుల తీవ్ర ప్రచారంలో భాగంగా నిర్వహించారు. ఈ శిబిరం ఉచిత %టీబీ% స్క్రీనింగ్లు/కౌన్సెలింగ్‌ను అందించింది, ఇది ముందస్తు రోగ నిర్ధారణ కోసం నిర్వహించబడింది. ఈ స్క్రీనింగ్ శిబిరాన్ని డాక్టర్ ఎస్. రవి, డి.డి.జి. %డి% హెడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం ని తెలంగాణ %టీబీ% సెల్ డాక్టర్లు మరియు సహాయక సిబ్బంది బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శిక్షణ సంస్థ అధికారులు, ట్రైనీ అధికారులు మరియు ఉద్యోగులందరు పాల్గొన్నారు.





డాక్టర్ ఎస్.రవి ప్రసంగంలో, 2025 నాటికి టిబిని నిర్మూలించాలనే ఈ ప్రతిష్ఠాత్మక లక్ష్యాన్ని సాధించడంలో జిఎస్ఐ శిక్షణ సంస్థ వంటి వివిధ ప్రభుత్వ సంస్థలు మరియు సంస్థల పాత్రను హైలైట్ చేశారు. ఈ రకమైన క్యాంపెయిన్ మరియు స్క్రీనింగ్ నిర్వహిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర టిబి సెల్ మరియు రంగారెడ్డి జిల్లా టిబి సెల్ వైద్యులు మరియు సహాయక బృందాన్ని డాక్టర్ రవి అభినందించారు. TB సెల్‌లోని మెడికల్ ఆఫీసర్‌లకు TB స్టిగ్మాపై అవగాహన కల్పించారు మరియు ని-క్షయ్ శివిర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగులను కోరారు. ఈ ఉచిత TB స్క్రీనింగ్, రోగనిర్ధారణ మరియు సంప్రదింపులను అందించడమే కాకుండ ముందస్తుగా గుర్తించడం మరియు నివారణ ని ప్రోత్సహిస్తుంది అని తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర టిబి సెల్ మరియు రంగారెడ్డిజిల్లా టిబి సెల్ కి చెందిన డాక్టర్. ఆయేషా, డాక్టర్. ఆదిత్య, డాక్టర్. వాసు ప్రసాద్, డాక్టర్. విల్సన్ అనిల్ కుమార్ మరియు 15 మంది సభ్యుల సహాయక బృందం ఈ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు మరియు జి.యస్.ఐ.టి.ఐ. కి చెందిన మొత్తం 120 మంది సిబ్బంది ఈ క్యాంపులో పాల్గొన్నారు అని డాక్టర్ మల్లేష్ గంజి, జి.యస్.ఐ.టి.ఐ. TB నోడల్ ఆఫీసర్ %డి% ప్రజా సంబంధాల అధికారి తెలియజేసారు.

# సృజనాత్మకత ను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్

## నలంద సైన్స్ ఫెయిర్ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ను బయటకు తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు.గురువారం పట్టణంలోని నలంద హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను నివేదికలను ప్రదర్శన బోర్డులను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చాలా చక్కగా వారి ప్రతిభను కనబరచడం జరిగిందని ఇలాంటి సైన్స్ ఫెయిర్ ల వల్ల విద్యార్థులను సృజనాత్మకతను బయటకు తీయవచ్చునని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన విషయం పరిశోధన సమయంలో విద్యార్థులు కృషి చేసిన అంశాలను కలిగి ఉంటుంది ఇది పరిశోధనల పనుల పరిధిని ఒక ప్రయోగంలో జరిగిన సంఘటన వివరాలను చూపుతోందన్నారు.ఇంత చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన నలంద పాఠశాల యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. కోరుట్ల పట్టణ శివారు ప్రాంతాలు, జగిత్యాల రోడ్డులో పాలిటెక్నిక్ కళాశాల, మెట్పల్లి రోడ్డులో వెటర్నరీ కళాశాల ఉండడం కోరుట్ల పట్టణానికి తలమానికమన్నారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల అభివృద్ధిని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మహిళా పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడేపు మధు, శీలం వేణుగోపాల్ ,ఎంబెరి నాగభూషణం, కరుణాకర్ రావు, సైదు గంగాధర్, సోగ్రాభి, ఎడ్ల రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు రిజ్వాన్ పాషా,నలంద పాఠశాల నిర్వాహకులు నాగేంద్ర కుమార్, పద్మ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు..

## బావిలో పడి వ్యక్తి మృతి

దాగలమర్రి లోని కూలూరు రస్తాలో ఉన్న వ్యవసాయ బావిలో పడి బాలు అలియాస్ అబ్దుల్లా (34) అనే వ్యక్తి మరణించాడు. అబ్దుల్లా స్థానిక విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గత కొద్ది రోజులుగా భార్య తనతో గొడవ పడి పుట్టింటికి వెళ్లి కాపురానికి తిరిగి రాలేదని మనస్తాపానికి గురైనాడు. బుధవారం మధ్యాహ్నం మోటార్ సైకిల్ లో కూలూరు రస్తా లోని వ్యవసాయ బావి వద్దకు వెళ్లి మద్యాన్ని సేవించి జీవితంపై విరక్తి చెంది బావిలో దూకి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న దాగలమర్రి ఏ ఎస్ ఐ నబీరసూల్ తన సిబ్బందితో బావి వద్దకు చేరుకొని బావిలో పడ్డ అబ్దుల్లాను బయటకు తీయడం జరిగింది.

# రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయండి

## వైమానిక రంగానికి ప్రోత్సాహం

ఆక్రమణకు గురవుతున్న ఆర్ అండ్ బి ఆస్తుల సంరక్షణకు చర్యలు చేపట్టండి

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రహదారుల నిర్మాణం చేపట్టండి

నిధుల కొరత లేదు.. పనులు పూర్తవుతున్న కొద్ది కేటాయింపులు చేస్తాం

ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆర్ అండ్ బి శాఖ ప్రీ బడ్జెట్ సంవత్సరం పలు అంశాలు చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు డి పి ఆర్, 3ట డిజైన్లు వంటి పనులు వేగవంతం చేయండి, నిధుల కొరత లేదని వారు తెలిపారు. ఎంత వేగంగా పనులు చేపడితే అంత వేగంగా నిధులు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు భరోసా ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి శాఖకు ఉన్న ఆస్తులపై నివేదిక రూపొందించండి, పెద్ద సంఖ్యలో ఉన్న విలువైన ఈ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అధికారులు అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. ఊంఓ (హైబ్రిడ్ యాన్యూటీ హెడ్) రహదారుల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. వివిధ పనులపై ప్రతిరోజు వేలాదిమంది జిల్లా కేంద్రాల నుంచి హైదరాబాద్ కు వివిధ పనుల కోసం వస్తుంటారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు పనులు చేపట్టి నిధులు సద్వినియోగం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చాం, గత పది సంవత్సరాలు పాలించిన వారు ఈ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిస్థాయిలో అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చట్టం నిధుల మేరకు స్థానికంగా పనులు చేపడుతున్న విషయాన్ని ఆ ప్రాంత నేతలు, ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆర్ అండ్ బి శాఖ అధికారులపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి ఆర్ ఽ బీ శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్న క్రమంలో ఏవియేషన్ రంగానికి తగిన ప్రోత్సాహం అందిస్తామని మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్,డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,సెక్రటరీ దాసరి హరిచందన, ఆర్థిక శాఖ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

# పాసుపోర్టు పోయినది

నాపేరు వెంది లచ్చన్న తండ్రి రాజేశం గ్రామం కోనాపూర్ మండలం సారంగాపూర్ జిల్లా జగిత్యాల నివాసిని తేదీ: 11-02-2025 రోజున యూఏఈ ఎంబసీ హైదరాబాద్ లో పాస్పోర్ట్ వీసా స్టాంపింగ్ నిమిత్తం వెళ్లి జగిత్యాలకు వచ్చాను.కొత్త బస్టాండ్ సమీపంలో గల హోటల్ లో ఫుడ్ పార్సెల్ తీసుకుని వెళ్తున్న క్రమంలో నా యొక్క పాస్ పోర్ట్ ఎక్కడో పడిపోవడం జరిగింది. నా యొక్క పాస్ పోర్ట్ నెంబర్ %ఖ% 0439887 నా ఫోన్ నెంబర్ 9182679096

# భారత రాజ్యాంగాన్ని రక్షించడమే

## నిజమైన దేశభక్తి



కోరుట్ల, ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించడమే నిజమైన దేశభక్తి అని పలువురు వక్తలు అన్నారు.గురువారం సాయంత్రం పట్టణంలోని సీపీఐ ప్రాంగణంలో "భారత రాజ్యాంగం – నేటి సమస్యలు" అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా జమాతే ఇస్లామీ ఇండ్ జిల్లా ప్రెసిడెంట్ ఇలియాస్ అహ్మద్ ఖాన్, మహ్మద్ మసుద్ అలీ, గోపం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ కోరుట్ల నాయకులు కొండబత్తిని శ్రీహరి, పిట్టల నారాయణ ముదిరాజ్, "నేటి ఉదయం" ఎడిటర్ బలిజ రాజారెడ్డి, జర్నలిస్ట్ మామిడి రాజు, గన్నారపు శంకర్, సత్యనారాయణ, అడ్వకేట్ ప్రేమసాగర్, ముంజె నాయకులు సూలం బాబూరావు, నిమ్మ ముత్యాలరావు, మూలనివాసి మాలజీ,చెన్న విశ్వనాథం, పెద్ద దేవయ్య హాజరయ్యారు.. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వర్తమానంలో దేశ ప్రజల రాజ్యాంగ హక్కులు అధికారాలు అరించబడుతున్నాయని, ప్రశ్నించే గొంతుకలు అణచివేయ బడుతున్నాయి. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పౌరుల రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణీయ మతోన్మాదం దేశ పౌరుల్ని విడదీసి హత్యకాండలు సాగుతున్నాయి. అయితే నేడు ప్రజల పక్షాన నిటారుగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడడమే నిజమైన దేశభక్తి యని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆరంభంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సమసమాజం పోరాట యోధులు భగత్ సింగ్ లకు జైజైలు తెలుపుతూ సమావేశం ప్రారంభించారు. చివర్లో భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, రాజ్యాంగం అజేయం అంటూ నినాదాలు చేశారు....

# స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటన సనాతన


## ధర్మ చరిత్రలో మైలురాయి:

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ....

వివేకానంద దివస్ యువ సమ్మేళనంలో గవర్నర్ ....

వివేకానంద బోధనలతో ఆత్మవిశ్వాసం:

స్వామి బోధమయానంద ....



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి 13: స్వామి వివేకానంద హైదరాబాద్ పర్యటన సనాతన ధర్మ చరిత్రలో, రామకృష్ణ మిషన్ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చెప్పారు. స్వామి వివేకానంద 1893 ఫిబ్రవరి 13న తన జీవితంలోనే తొలిసారిగా ఓ బహిరంగ సభను ఉద్దేశించి సికింద్రాబాద్ మహబూబ్ కాలేజ్ ప్రాంగణంలో ప్రసంగించారని ఆయన గుర్తు చేశారు. మహబూబ్ కాలేజ్ లో వివేకానంద దివస్ సందర్భంగా మెహబూబ్ కాలేజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ, రామకృష్ణ మఠం సంయుక్తంగా నిర్వహించిన యూత్ కన్వెన్షన్ లో గవర్నర్ ప్రసంగించారు. అమెరికా చికాగోలో జరిగిన విశ్వ మత సభలో స్వామి వివేకానంద ప్రసంగానికి నాంది మహబూబ్ కాలేజీలో చేసిన ప్రసంగమని గవర్నర్ చెప్పారు. చికాగో ప్రసంగంలో వేదాలు, పురాణాలు, అనుష్ఠాన వేదాంతం గురించి స్వామి వివేకానంద చెప్పారని వర్మ తెలిపారు. ఇనుప కండలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత భారత్ ను విశ్వ గురువుగా చేయగలరని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. యువత.. స్వామి వివేకానంద సైనికులుగా మరి దేశాన్ని ప్రేమిస్తూ ఆయన కలలను సాకారం చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు.హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామిబోధమయానంద ఈ సందర్భంగా మాట్లాడుతూ... స్వామి వివేకానంద బోధనలు చదివితే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తి వస్తుందని తెలిపారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత నిర్భయత్వం, త్యాగగుణం అలవర్చుకోవాలని ఆయన సూచించారు. భారత్ ను విశ్వగురువు చేయాలన్న స్వామి వివేకానంద కలలను యువత సాకారం చేయాలని స్వామి బోధమయానంద పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బోల్టన్ స్కూల్ చైర్మన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పాట్నీ సెంటర్ కు వివేకానంద పేరు పెట్టాలని, చౌరస్తాలో వివేకానంద విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సైనిక్ పురి భవన్స్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో మెహబూబ్ కాలేజ్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పి.ఎల్ శ్రీనివాస్, సొసైటీ సభ్యులు, రామకృష్ణ మఠం స్వాములు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై

## కొనసాగుతున్న దాడులు

స్పెషల్ డ్రైవ్ తో 71 కు చేరిన కేసుల నమోదు

ఇకముందు కూడా దాడులు ఇలాగే కొనసాగుతాయి

హైదరాబాద్ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ, అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై రాచకొండ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత కొన్ని రోజులుగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా మీద పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ క్రమంలో రెండో రోజు కొనసాగిన స్పెషల్ డ్రైవ్ తో నమోదయిన కేసుల సంఖ్య 71 కి చేరుకుంది.

ఎల్బీనగర్ జోన్ ? 26 కేసులు, మల్కాజిగిరి జోన్ ? 23 కేసులు, యాదాద్రి- భువనగిరి జోన్ ? 10 కేసులు, మహేశ్వరం జోన్ – 12 కేసులు నమోదయ్యాయి. ఇలా నాలుగు జోన్లలో మొత్తం 107 మంది నిందితుల మీద 71 కేసులు నమోదు చేయడంతో పాటు 44 ఇసుక డంపులలోని 58 లక్షల 72 వేల రూపాయల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసి 9 లారీలు, 5 టిప్పర్లు, ఒక మినీ వ్యాన్ మరియు 8 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టడంలో రాచకొండ పోలీసులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై మరింత కఠినంగా వ్యవహరించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇక ముందు కూడా తమ దాడులు ఇలాగే కొనసాగుతాయని, నేరస్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# రెండు పార్టీల మధ్య కులగణన చిచ్చు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13 తెలంగాణలో అధికార-విపక్షాల మధ్య కులగణన సర్వేపై మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ కీలక నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. విపక్ష నేతలు ఆరోపిస్తున్నట్లుగా కులగణనపై తాము చేస్తున్నది రీసర్వే కాదని కుండబద్దలు కొట్టేశారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు రోల్ మాడల్గా,మార్గదర్శకంగా సమగ్ర కుటుంబ సర్వే నిలిచిందన్నారు.కొంతమంది తమ సమాచారాన్ని ఇవ్వలేక పోవడంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరోసారి గడువు ఇచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో 3 శాతానికి పైగా ప్రజలు తమ సమాచారాన్ని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భంలో వారికి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దాని తర్వాత మార్చి మొదటివారంలో కేబినెట్ సమావేశం తర్వాత ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.దీనిపై బీఆర్ఎస్ నేతలు మాట్లాడినట్లుగా ఇదేమీ రీసర్వే కాదన్నారు. కరీంనగర్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 42 శాతం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకై ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేస్తామని మనసులోని మాట బయటపెట్టారు.బీఆర్ఎస్ అగ్ర నాయకత్వం సర్వే పాల్గొనకుండా ఆపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు సదరు మంత్రి. కులగణనపై రీసర్వే చేస్తే తాము పాల్గొంటామని కేటీఆర్ చెప్పిన మాటలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేని బీఆర్ఎస్ ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు మంత్రి పొన్నం.కారు పార్టీలో మూడు పదవులు బీసీకి కేటాయించే విధంగా ఎమ్మెల్సీ కవిత చర్యలు తీసుకోవాలన్నారు. కవితక్కు మూడు పదవులను బీసీలకు కేటాయించేలా కరీంనగర్ నుండే ఉద్యమం చేస్తే బాగుంటుందని వెల్లడించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన మీద దుష్ప్రచారం చేయాలని విపక్షాలు చూస్తున్నాయని మండిపడ్డారుబీజేపీ వ్యాపారస్తుల పార్టీ, కులగణన, బీసీ, ఎస్సీ రిజర్వేషన్లు జరగడం వారికి ఇష్టం లేదని చురక వేశారు మంత్రి పొన్నం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సర్వే తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్నారు. బలహీన వర్గాల మీద చిత్తశుద్ధి ఉంటే శాసనసభ ఈ బిల్లును అడ్డుకోవద్దని సూచన చేశారుకేంద్రమంత్రి బండి సంజయ్.. దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ అమలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. సింపుల్ గా చెప్పాలంటే చరిత్రలో సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇదేనని అన్నారు మంత్రి. ప్రజాస్వామ్యం మీద మీకు విశ్వాసం ఉంటే కచ్చితంగా సర్వేలో పాల్గొనాలని అన్నారు.రాజకీయ విమర్శల కోసమే బీసీ, ముస్లింల మీద విమర్శలు చేస్తున్న బీజేపీ నేతలు, ముస్లింలో పేద ప్రజలు చాన్నాళ్ల నుంచి బీసీల్లో ఉన్న విషయం మీకు తెలీదుగా అంటూ ప్రశ్నించారు మంత్రి పొన్నం. రేవంత్ సర్కార్ గడువు ఇచ్చిన నేపథ్యంలో విపక్షాలకు చెందిన కీలక నేతలు ఈ సర్వేలో పాల్గొంటారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# బీఆర్ఎస్ పింక్ బుక్ రెడీ

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 13 బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల గురించి తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత .. కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. జనగాంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పింక్ బుక్ లో అన్ని రాసుకుంటున్నామని.. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చెల్లిస్తామన్నారు. లెక్కలు ఎలా రాయాలో మాకూ తెలుసు... మీ లెక్కలు తీస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్ పై నిలదీస్తారని రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యమాల్లో చిన్న విమర్శ చేసినా సీఎం రేవంత్ భయపడుతున్నారు..పోస్టు చేసిన మరుసటి నాడే ఇంటికి పోలీసులు వచ్చి వేధిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతారు... కానీ తెలంగాణ రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తారని .. కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసం అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో గ్రామాల్లో నీళ్లు పారాయి.. నిధులు పారాయని గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి భయపడి 2001 లో అఘమేఘాలపై దేవాదుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారని.. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ దేవాదుల ప్రాజెక్టు పనులను చేయించారన్నారు. 95 పూర్తయిన సమ్మక్క సారక్క బ్యారేజ్ పనులను పూర్తి చేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత విమర్శించారు. కేవలం 5 శాతం పనులను పూర్తి చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని.. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలన్నారు. అవకాశవాదం కోసం కడియం శ్రీ హరి పార్టీ మారారని.. కడియం శ్రీహరిని ప్రజలు క్షమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది. న్యాయ వ్యవస్థపై మాకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ కు అనుకూలమైన తీర్పు వస్తుందన్న నమ్మకముందని.. ఉప ఎన్నిక వస్తే అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగిరేస్తుందని ప్రకటించారు. రూ 2500 ఇవ్వకుండా, స్కూటీలు ఇవ్వకుండా ప్రభుత్వం మహిళలను వేధిస్తోందని.. కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ లు మాయమయ్యాయన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మానవత్వం లేదని.. కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలను మోసం చేసిన మహమ్మారి కాంగ్రెస్ ప్రభుత్వం.. విదేశీ విద్యా స్కాలర్ షిప్ నిధులు కూడా విడుదల చేయని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అబద్దాలను ప్రజల్లో ఎండగడుతామని.. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రంగారెడ్డి జిల్లా కోర్టులో జడ్జిపై

## చెప్పు విసిరిన ముద్దాయి

పోక్సో కేసులో ఒక వ్యక్తికి జీవితఖైదు

తనను దోషిగా ప్రకటించడాన్ని జీర్ణించుకోలేక

చెప్పు విసిరిన వైనం

నేరస్తుడిని చితకబాదిన న్యాయవాదులు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కోర్టులో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. జీవిత ఖైదు పడిన ఓ నేరస్తుడు కోపం ఆపుకోలేక జడ్జి పట్ల దురుసుగా ప్రవర్తించాడు. పోక్సో కోర్టు న్యాయమూర్తిపై చెప్పు విసిరాడు. పోక్సో కేసులో తనను జడ్జి దోషిగా ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోయాడు. జడ్జిపై చెప్పు విసిరాడు. జరిగిన ఘటనతో అక్కడున్న వారంతా షాక్ కు గురయ్యారు. కోర్టులో ఉన్న న్యాయవాదులు నేరస్తుడిని పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com